**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నివాసముం టున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు కేసు వ్యవహారంలో స్టే ఇవ్వడానికి రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టవద్ద ఉన్న ఇళ్లు జప్తు విషయంలో వ్యాపార వేత్త లిరగమనేని రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది.ఇల్లు జప్తుకు సంబంధించి ఏసీబీ కోర్టు తమ వాదనలు వినలేదని లింగమనేని దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ వాదనలు విన్పించడానికి అవ కాశం లేదని తీర్పు ఇచ్చిన కింద కోర్టు తదుపరి చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని లింగమనేని రమేష్ న్యాయవాది హైకోర్టును కోరారు.అయితే అందుకు హైకోర్టు నిరాకరించింది.ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. చంద్రబాబు నివాసముంటున్న ఇళ్లు లింగమనేనిది.పరస్పర ప్రయోజనాల్లో భాగంగా చంద్రబాబుకు లింగమనేని ఈ ఇంటిని ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది.ఈ ఇంటికి అద్దెను చెల్లించిస్తున్నట్లు విపక్షనేత హోదాలో చంద్రబాబు ప్రభుత్వం దగ్గర క్లయిం చేస్తున్నారనే అభియోగం ఉంది.ఈ నడుమ ఇంటిని జప్తుచేయడానికి అనుమ తిని కోరుతూ సిఐడి విజయవాడ ఎసిబి కోర్టు ఆశ్రయించింది.ఈ ఇటీవలే ఈ కేసులో ఇరువర్గాల వాద ప్రతివాదనలు విన్న ఎసిబి కోర్టు తీర్పును ఈనెల 28కి రిజర్వు చేసింది.ఇదే సంద ర్భంలో ఈకేసులో లింగమనేని రమేష్‌కి వాదనలు విన్పించే అవకాశంలేదని ఎసిబికోర్టు స్పష్టంచేసింది. ఎసిబి కోర్టు ఆదేశాలను లింగమనేని హైకోర్టులో సవాల్ చేసారు. ఎసిబి హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఆయనకోరారు. అయితే హైకోర్టు నిరాకరించింది.

# 'జై తెలుగు' పేరిట కొత్త పార్టీ: జొన్నవిత్తుల



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష పరిరక్షణ కోసం 'జై తెలుగు' పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటవుతుంది. ప్రముఖ భాషావేత్త, చలనచిత్ర, సామాజిక గేయాల రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ఈ పార్టీని వ్యవ స్థాపిస్తున్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జొన్నవిత్తుల ఈ విష యాన్ని స్వయంగా ప్రకటించారు.ఆగస్టు 15వ తేదిన పార్టీ విధి.విధానాలను వెల్లడిస్తామన్నారు. తెలుగు భాషా ఉనికి ప్రమాదం తీసుకుని వచ్చే దిశలో వర్తమాన, సామాజిక రాజకీయ పరిస్థితులు న్నాయన్నారు. తెలుగు బాషాభ్యున్నతికి శక్తివంచన లేకుండా తాము కృషి చేస్తున్నామన్నారు. మాతృ భాషలో పట్టు ఉంటేనే ఎవ్వరైనా ఏ భాషనైనా అవగాహన చేసుకోగలరన్నారు. ఎక్కడైనా రాణిం చగలరన్నారు. అయితే మాతృభాషకు ముప్పును తీసుకుని వచ్చే దిశలో ప్రస్తుత సామాజిక,రాజకీయ వ్యవస్థల వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకుని రావాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశ్ర మించాలన్నారు. భాషకు పునర్ వైభవం తీసుకు రావాలన్నదే తమ సంకల్పమ న్నారు. తెలుగు భాష, పరిరక్షణ అజెండాతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. తెలుగు వెలుగు పార్టీకి అనేక మంది భాషాభి మానుల మద్ధతు ఉందన్నారు. వారందరిని కలుపుకుని ముందుకు సాగుతామన్నారు. ఈ పార్టీ కోసం అయిదు రంగులతో జెండాను జొన్నవిత్తుల రూపొందించారు. భాషాభ్యున్నతో పాటు వ్యవ సాయం, శ్రామిక రంగం, విద్యా రంగం, స్వచ్ఛ ప్రగతి వంటి భావాలను ప్రతి దీప్తించే దిశలో జెండాను రూపొందించామన్నారు. పార్టీ గుర్తుగా రథాన్ని ఏర్పాటు చేసామన్నారు.ఇది తెలుగు సాంస్కృతిక ప్రగతి రథం అన్నారు.

# భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

## గుంతకల్లులో నిర్వహించిన రైల్వే భద్రతా సదస్సులో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 20 ప్రభాతవార్త:** .రైళ్ల రాకపోకల కార్యకలాపాలు, నిర్వహణ అంశాలపై ఆయా విభాగాలలో పనిచేసే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఏకాగ్రతతో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ మంగళవారం స్థానిక రైల్వే క్లబ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వేలో భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్, విద్యుత్ ట్రాక్షన్, మెకానికల్, సిగ్నల్, టెలికాం, కమర్షియల్ విభా గాలకు సంబంధించిన అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బందితో కలిసి మాట్లాడుతూ.. వారి అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. ప్రస్తుత స్పీడ్ యుగంలో రైళ్ల వేగం పెరిగిందని అందు కనుగుణంగా రైళ్లను నడిపేందుకు రైలు మార్గాలు, వంతెనలు పటిష్ట పర్చడంతోపాటు నిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో ఎనిమోమీటర్లను ఏర్పాటు చేసి ప్రతి గంటకు ఒకసారి గాలివేగాన్ని పరిశీలించి, 50 కిలోమీటర్ల కంటే అధికంగా ఉంటుందనే విషయాన్ని గుర్తించామని పేర్కొంటూ ఈ సమయంలో రైళ్లను నియంత్రించడంలేదా ఈ సమయంలో రైళ్లను ఆపివేయడం జరుగుతుందన్నారు.

21-6Pg4 :Layout 1 6/21/23 12:16 AM Page 1



ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడేబాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్నివ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించు కున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నా రు.లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుంచి మానవజాతి ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఈ వ్యాధిసోకినవారు బయటపడినా ఇంకా దాని ప్రభావం వదిలిపెట్టడం లేదు. గుండెజబ్బులు, లివర్, కిడ్నీ లాంటి అవయవాలపై దాని ప్రభావం చూపడంతో ఇప్పటికీ బయటపడలేకపోతున్నారు. అయితే రోగనిరోధక శక్తి ఉన్నవారు కొంతమేరకు తట్టుకోగలుగుతున్నారని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, వ్యాధులున్నవారు తట్టుకోలేకపోయారు. ఇప్పుడిక వర్షాకాలం ఆరంభం కాబోతున్నది. దీంతో దోమలద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు విజృంభించబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్‌లో కొవిడ్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో డెంగ్యూ ఒకటని చెప్పొచ్చు. ప్రధానంగా నైరుతి ఈశాన్య రుతుపవనాలతోపాటు ఈ డెంగ్యూ వ్యాధి కూడా విస్తరించడం సర్వసాధారణమైపోయింది. పగటిపూట మాత్రమే కుట్టే ఎయిడిస్ ఈజిప్ట్లయి అనే దోమకారణంగా డెంగ్యూ వ్యాపిస్తుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత కోలుకోవడం కొంత క్లిష్టతరంగానే మారుతున్నది. ప్రపంచవ్యాప్తంగా యేటా పది, ఇరవై కోట్ల మంది వరకు ఈవ్యాధిబారిన పడుతున్నట్లు ప్రభుత్వ అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం గుర్తించిన ప్రమాదకర వ్యాధుల్లో ఒకటిగా డెంగ్యూని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2019లోనే గుర్తించింది. 2022 లో దేశం మొత్తం మీద నమోదైన డెంగ్యూ కేసుల్లో 60 శాతం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. డెంగ్యూను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలం కావడం లేదు. ఈ వ్యాధి విస్తరించకుండా నిరోధించేందుకు టీకా కనుగొనే ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు.ఇకస్వైన్‌ఫ్లూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే శరీరంలో ఇమ్యూనిటీని పెంచు కోవడంతోపాటు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు. రోగనిరోధకశక్తి ఒక్క రోజులోనో, ఒక వారంలోనో నెలరోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందివ్వాలి. ఏ మేరకు అందిస్తున్నామో చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్న వారే కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరొకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగే శక్తి దానికి ఉంది. సిగరెట్‌పొగలో 4,800 ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ధూమపానాన్ని నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకో లేకపోతున్నాయి. ప్రధానంగా ధూమపానం నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపకుండా చట్టాలు చేయడంతో అవి నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఇక మద్యపానం కూడా ప్రజా రోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకులే ఆలోచించాలి.

> చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలి

> గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



లింకన్

## ప్రజావాక్కు



### వ్యవస్థల వైఫల్యం!

రాష్ట్రంలో యువకుల్లో రోజురోజుకు హింసా ప్రవృత్తి పెరిగిపోవడం ప్రతిఒక్కరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. సమస్య మూలాల్లోకి వెళితేచట్టాలు, పోలీసువ్యవస్థ తమను ఏమీ చేయలేవన్న ధీమా పెరిగిపోయింది. ఆపైన రాజకీయ అండదండలతో మరింత బరితెగిస్తున్నారు.గతనాలుగు సంవత్సరాలుగా హత్యలు, అత్యాచారాలు, ఇంకా అనేక చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారికి శిక్షలు పడిన దాఖలాలు లేవు. పాలకులు చట్టసభల్లో ఊకదంపుడు, బడాయికబుర్లు చెప్పడం, అందుకు విరుద్ధంగా పోలీసు వ్యవస్థను దుర్వినియోగ పరిచి కేసులను నీరుగార్చే ప్రక్రియ యధేచ్ఛగా కొనసాగుతున్నది. విధి నిర్వహణలో భాగంగా హంతకులను పట్టుకోవడానికి వచ్చిన కేంద్ర సిబిఐ అధికారుల మీదే ఎదురు కేసులు పెట్టిస్తున్నారంటే రాజకీయ అధికార దుర్వినియోగం ఏ స్థితికి వెళ్లిందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతున్నది. ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు? ప్రజాక్షేత్రంలో పాలకులే ముద్దాయిలు?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

రాష్ట్రంలో పలు చోట్ల భారీగా దొంగ ఓట్లు నమోదు అయినట్లు పత్రికల్లో నిత్యం వార్తలు వస్తున్నాయి. అది కూడా ఒకే ఇంటి నంబరుతో, ఒకే తండ్రి పేరుతో వందల సంఖ్యలో నమోదు అయినాయంటే అది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దుశ్చర్య అని స్పష్టంగా తెలుస్తుంది. ఓటర్లజాబితా అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనది. ఇలాంటి తప్పుడు జాబితాలతో ఎన్నికైన ప్రతినిధులు మరిన్ని దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఈ విధంగా దొంగ ఓట్ల నమోదుచేయడంలో బాధ్యులెవరోగుర్తించి శిక్షించాల్సిన బాధ్యత ఎన్నికలసంఘంపై ఉంది.ఎప్పుడో పరిశీలించి తొలగిస్తామని చెప్పడం బాధ్యతారాహిత్యం అవుతుంది.తప్పుచేసిన వారికి తగిన శిక్షపడకపోతే అవే తప్పులు పునరావృతం అవుతాయి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అధిక ఫీజులపై ఉక్కుపాదం మోపాలి

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయోలేదో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ మొదలైంది. ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించి మూడురకాల ఫీజులను నిర్ణయించింది. అంతకుమించి అదనంగా వసూలు చేసినట్లు తెలిస్తే ఆ స్కూల్ అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించింది.అయినా ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు పెంచేశాయి.ముఖ్యమంత్రి ఆదేశించినా విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యోగాతో లాభమే

జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవం అన్ని దేశాల్లో జరుపుకోవడం యోగా పుట్టినభారత దేశానికి గర్వకారణం. ఈ యేడు భారత ప్రధాని మోడీ అమెరికాలో ఐక్యరాజ్యసమితి ఆవరణలో యోగాకార్యక్రమాలు నిర్వహించబోవడం మరింత హర్షణీయం. ఆరోగ్యానికి బాటలువేసే సహజమార్గమైన యోగాని జనబాహుళ్యంలోకిప్రాచుర్యంలోకితీసుకురావడం,అవగాహన కలిగించి ఆచరణ మార్గంపట్టించడం దేహానికి, దేశానికి లాభదాయకమే. ఈ మధ్యనే ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం దేశంలో చక్కెరవ్యాధి, రక్తపోటు, స్థూలకాయం జీవన శైలివ్యాధులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. రానున్న ఐదేళ్లలో 13 కోట్ల మంది కొత్తగా చక్కెర వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. ఇప్పటికే దేశం ఈ వ్యాధికి ప్రపంచ రాజధానిగా తయారైంది. కాబట్టి వెంటనే మేలుకుంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చు. స్కూల్ దశ నుండే మంచి జీవన శైలి అలవడితే దేహానికి, దేశానికి లాభం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగ రంగాల పట్ల దృష్టి సారించాలి

తెలంగాణ రాష్ట్రదశాబ్ది వేడుకలో భాగంగా జూన్ 20న విద్యాదినోత్సవాన్ని జరిపింది. గత 9 సంవత్సరాలుగా విద్యావ్యవస్థ గాడి తప్పింది. గురుకుల పేరుతో హంగామా చేస్తున్న ప్రభుత్వం ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదు.గత సంవత్సరం నుండి మన ఊరు, మన బడి పేరుతో కొంతమార్పు చేస్తున్నట్టు ప్రచారాలు చేస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, బట్టలు ఇవ్వలేదు. విద్యార్థులకు సరిపడా టీచర్లను నియమించలేదు. ఉన్న విద్య వలంటీర్లను తొలగించారు. క్రమంతప్పకుండా టెట్ డీఎస్సీ నోటిఫికేషన్లు జారీచేయాలని నిబంధనలు ఉన్నగత 9 సంవత్సరాలుగా ఈ నోటిఫికేషన్స్‌పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. ప్రభుత్వంఇప్పటికైనావిద్య,ఉద్యోగరంగాలపట్లదృష్టి సారించాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి,హైదరాబాద్

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి.తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణం వల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్‌ఫోన్ లోకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఏరువాక సాగేదెలా! సాగునీరు పారేదెలా?

**ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలం లో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు.**



డా.సంగని మల్లేశ్వర్

దేశవ్యాప్తంగా ఎండ తీవ్రత కొనసాగుతూనే ఉంది. వడగాల్పులు వీస్తున్నాయి. తెలంగాణలో చుక్కవర్షం లేక రైతులు అల్లాడిపోతున్నారు. రోహిణికార్తెలో పడుతాయనుకున్న వర్షాలు మృగశిరకార్తె ముగిసినా చినుకు జాడలేదు. వర్షం చుక్క కోసం జనం ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. జూన్‌లో జోరుగా పడాల్సిన వానలు నెలాఖరొచ్చినా కరుణించడం లేదు. రుతుపవనాలు వచ్చాయని ఆశపడుతున్న అన్నదాతలకు అన్నమో రామచంద్రా అనేంత పని చేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో అక్కడక్కడా కురిసిన వర్షాలు ఆ తరువాత జాడలేకుండా పోయాయి. వేడి గాలులతో ఎండలు తీవ్రంగా కొడుతున్నాయి. కొంత మెత్తబడే వరకు రైతులు కొన్ని చోట్ల బాయిలకాడా నార్లుపోసుకున్నారు.పత్తి విత్తనం నాటినారు. మొలకెత్తక, ముఖం చాటేస్తున్న మేఘం రైతులను నిలువునా కుంగదీస్తోంది. అనేక ప్రాంతాల్లో వేసవి వాతావరణం సాయంత్రం ఏడుగంటలు అయినా పొద్దుకుక్కడం లేదు. సాధారణంగా నైరుతి సీజన్‌లో ఖరీఫ్ పనుల ప్రారంభానికిజూన్‌లో కురిసే వర్షాలు ఎంతో కీలకం. అటువంటిది ఆరుద్రకార్తె వచ్చే వరకు కూడా దేశవ్యాప్తంగా 159 మి.మీ వర్షపాతానికి కేవలం 104.3 మి.మీ. (34మిమీ లోటు) మాత్రమే నమోదైంది. సాధారణం కంటే దక్షిణాదిన 30.మి.మీ మధ్యభారతంలో 36.మి.మీ వాయవ్య భారతంలో 34 మి.మీ తూర్పు ఈశాన్య భారతంలో 35.మి.మీ తక్కువ వర్షం కురిసింది. దేశంలో ఒక్క తూర్పు రాజస్థాన్, జమ్మూకాశ్మీర్‌లో మాత్రమే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. విదర్భలో 74 శాతం, తూర్పు మధ్య ప్రదేశ్‌లో 66, జార్ఖండ్‌లో 60, ఢిల్లీ,పశ్చిమ యూపీలో 62 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతన్నలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ముందస్తు పంటలకు సిద్ధం కావాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు సిద్ధం చేసినా ఫలితం లేకుండాపోయింది. ఖరీఫ్‌కు జూన్‌లో వర్షాలే కీలకం. తెలంగాణలో కొన్ని చోట్ల అసలు వర్షమే లేకపోవడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టక గందరగోళంలో పడ్డారు. దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావం కొనసాగింది. రుతుపవనాలొచ్చినా కనుకరించని మేఘాల వల్ల దిగులుగా చినుకు జాడకోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఈ యేడాది రుతుపవనాలు సాధారణం కంటే వారం ఆలస్యంగా జూన్‌లో కేరళను తాకాయి. ఆ తర్వాత అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫాను రుతుపవనాల విస్తరణకు అడ్డంకిగా మారడంతోపాటు అటు అరేబియా సముద్రం, ఇటు భూ ఉపరితలంపై తేమను దొంగిలించింది. ఆ తరువాత రుతుపవనాలు పుంజుకున్నా ఆశించిన వర్షాన్ని ఇవ్వలేదు. దక్షిణాది మొత్తానికి రుతుపవనాలు విస్తరించాయని చెప్పడమే తప్ప చినుకు కురిసిన దాఖలాలు మచ్చుకు కూడా కనిపించలేదు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని రుతుపవనాలు తాకాల్సి ఉండగా జాప్యం అవుతుంది. శాస్త్రవేత్తలకైతే అంతుపట్టడం లేదు. మరో నాలుగైదు రోజులు పడుతుందని జ్యోతిష్యం చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దుర్భిక్షంగామారింది. రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే తెలంగాణలో ఈ సీజన్‌లో నిన్నటి



వరకు ఎపిలో సాధారణం కంటే 31 శాతం, తెలంగాణలో 37 శాతం లోటు వర్షపాతం నమోదైంది.ఎండల కారణంగా వ్యవసాయంతోపాటు నడుస్తున్న ఎసిలకు, ఫ్యాన్‌లకు కరెంట్ బిల్లులు కట్టలేక జనం గగ్గోలు పెడుతున్నారు. బిపరిజోయ్ తుఫానులు ప్రతిబంధకాలుగా మారాయి. మండుతున్న ఎండలను చూసి కాలు బయట పెట్టలేని పరిస్థితి. జాడలేని రుతుపవనాలతో తెలంగాణలోని కోల్‌బెల్ట్ ఏరియా నిప్పుల కొలిమిలా మండుతోంది. జూన్ చివరివారంలో దడపుట్టిస్తున్న ఎండలు, వడగాల్పులు మరో మూడు రోజులు కొనసాగనున్నాయి. వర్షం ఎప్పుడు పడుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. కదలని నైరుతి, 'తొలకరి పలకరింపు' మరింత ఆలస్యం అవుతుందనే భావంతో రైతన్నలు డీలా పడిపోయారు. సాధారణంగా ప్రతి యేడాది తొలకరి చినుకులు కురిసినవెంటనే రైతన్నలు తమ పొలాల్లో విత్తనాలను వేసుకొని పంటల సాగులో నిమగ్నమయ్యేవారు. ఈ యేడాదికూడా తొలకరి వర్షాలు వస్తాయని వేసవిలో రైతులు పొలాలను దుక్కులు దున్ని, గతంలో వేసిన పంట వ్యర్థాలను తీసివేశారు. పొలాలను సేద్యాలు చేసుకొని సాగుకు సిద్ధం చేసి తొలకరి వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. పలు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగు కోసం వేసవిలోనే పొలాలను సిద్ధం చేసుకుని తొలకరి చినుకులు కురిసిన వెంటనే పలు రకాల విత్తనాలు వేసే విధంగా గత మే నెలలో కురిసిన వర్షాల కారణం గా రైతన్నలు తమ పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకులు పడిన వెంటనే విత్తనాలు వేయాలన్న సంకల్పంతో ఇప్పటికే విత్తనాలను కూడా అప్పులు చేసి తెచ్చి పెట్టుకున్నారు. అయితే ఆదిలోనే వర్షాలు లేక రైతన్నకు కష్టాలు మొదలయ్యాయి. గత సంవత్సరం ఈ సమయం కల్లా మండలంలో రైతులు విత్తనాలు వేయడంతోపాటు మొలకలు కూడా వచ్చి వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతూ ఉన్నారు. ఈ యేడాది మాత్రం ప్రతిరోజు సాయంత్రం సమయంలో మేఘాలు ఊరిస్తూ, వీస్తున్న గాలులకు రైతన్నలు వర్షాలు పడుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎంతకు వాతావరణంలో మార్పులు అగుపడకపోయే సరికి నిరాశ చెందుతున్నారు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలంలో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు. తొలకరి పలకరింపు లేక రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రీష్మతాపం తొలకరి కోసం రైతుల ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. గతనెలలో కురిసిన వర్షాలతో తొలకరి సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్ని చోట్ల విత్తనం, మరికొన్ని చోట్ల దుక్కులు దున్ని ఎదురు చూస్తున్నారు. ఈనెల చివరి వారంలో రుతుపవనాల గమనంపై స్పష్టత రానుంది. గతంలో ఈదురు గాలులు, అకాల వర్షాలు, వడగండ్ల జడివానలతో నష్టపోయిన రైతన్నలను ముందుగా ప్రిపేర్ చేస్తే రోహిణికార్తె, మృగశిర కార్తెలో ఫలితం లేకుండాపోయింది. 30 రోజులు గడిచినా తొలకరి జల్లుల జాడ కనిపించడం లేదు. మృగశిరకార్తెలో కూడా ఎండలు మండే పరిస్థితి ఈ సంవత్సరం కనిపిస్తుంది. పూర్వం కప్పలకి పెళ్లి చేసి ఊరంతా ఊరేగింపుగా ఊరేగిస్తే వర్షాలు కురిసేవనీ, ఎపి కొత్తపేట మండలంలో కప్పలకు పెళ్లి చేసినట్లు చెప్తున్నారు. భానుడు శాంతించాలి. నైరుతి రుతుపవనాలు త్వరగా రావాలని పూజలు నిర్వహిస్తున్నారు. ●

# చైనాకు రష్యా,ఉత్తరకొరియా తోడ్పాటు

**కనుమ ఎల్లారెడ్డి**

ఏనాడూ చైనాకు రష్యాసహకారం ఇవ్వలేదు. ఉత్తర కొరియా అడపాదడపా మద్దతు ఇచ్చినా రష్యా దూరంగా ఉండేది. అయితే మారుతున్న పరిణామాల దృష్ట్యా చైనాకు రష్యాదగ్గర అవుతున్నట్లు కనపడుతోంది. ఇటీవల చైనా అధ్యక్షుడికి డెబ్బై ఏళ్లు నిండిన సందర్భంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందించారు. అయితే ఇది గతంలో లేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం వచ్చినప్పటి నుంచి రష్యాను కొన్ని దేశాలు పక్కన పెట్టాయి. అది తెలిసే రష్యా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు దగ్గర కావాలని, చైనా, రష్యా నుంచి భాగస్వామ్యదేశాలుగా ఉండాలని ఒకరికొకరు తమ ప్రయత్నాలను ముమ్మరంచేశారు. ఈ దిశలో మాస్కో,బీజింగ్ మరింత దగ్గరగా వచ్చాయని మనస్నేహం పటిష్టంగా ఉంటుందని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఇందుకు చైనా అధ్యక్షుడు చేసే ప్రతి ప్రయత్నాన్ని పుతిన్ ప్రశంసించారు. జిన్‌పింగ్ చేసే కృషి వల్లనే మా మధ్యసయోధ్య పెరిగిందని ఒకరికొకరు నమ్మకంగా, విశ్వాసంగా ఉన్నామని వెల్లడించారు. సుదీర్ఘకాలం చైనాకు అధ్యక్షుడిగా వ్యవహరించడం రాజకీయ పరిణితి చెందిన నాయకునిగా అన్ని విషయాలలో ఆయనకు పట్టుఉందని ఓ బలమైన దేశం, మరో బలమైన దేశంతో సఖ్యతతో, సామరస్యంగా మెలగడం గొప్ప చర్యఅని జిన్‌పింగ్‌కు ఉన్నటువంటి ఆదరణ చైనాలో స్పష్టమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఆయన సారథ్యంలో చైనా అన్ని రంగాల్లో పుంజుకుందని, ముఖ్యంగా పౌరుల జీవన ప్రమాణాలు క్రమక్రమంగా పెరుగుతున్నాయని, విశ్వంలోబీజింగ్ స్థాయి, స్థానం బలపడుతోందని రష్యా అధ్యక్షుడు చెప్పడం గమనార్హం. రెండు దేశాల మధ్య సహకారం బలపడుతోందని ఇది ఆశించిన స్థాయిలో మరింత బలోపేతం కావాలని పుతిన్ వక్కాణించారు. పుతిన్ చైనా గురించి ఎన్నడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడడంతో ఆ దేశానికి దగ్గరకావాలని కాంక్షిస్తున్నారు. అదేవిధంగా జిన్‌పింగ్‌కు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఉన్ కూడా డెబ్బైవ జన్మదిన శుభాకాంక్షలు అందించారు.కిమ్‌జింగ్ ఉన్ అసాంతం చైనా అధ్యక్షుడిని ప్రశంసలతో ముంచెత్తాడు. విశ్వవ్యాప్తంగా చైనా స్థానం దృఢతరంగా ఉందని ఒకేమహోత్తర శక్తివంతమైన నాయకత్వాన్ని ఆయన కొనసాగిస్తున్నారని చైనా ప్రపంచ దేశాలకు ఒక మార్గదర్శిగా ఉండగలదని, రాబోయే రోజుల్లో చైనా ఒక బలమైన స్థానం పొందగలదని తన సందేశంలో పేర్కొన్నాడు. అంతేగాక ఆయన ఒకే నిరంతర శ్రామికుడు ఉత్సాహవంతమైన ఆయన హయాంలో చైనా కమ్యూనిస్టు పార్టీ బలం పుంజుకుందని కిమ్ అభినందనలతో ముంచెత్తాడు. చైనా తన పరిధిని విస్తరించుకుంటుందని ఆ దేశంతో మా స్నేహం బలపడాలని కోరుకుంటున్నట్లు కిమ్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనేకాక అంతర్జాతీయపరంగా చైనా శక్తివంతమైన దేశంగా ఉందని, ఆ దేశంతో మాకు తోడ్పాటు, సహకారం సహాయం అవసరమని మీ నాయకత్వంలో చైనా అగ్రదేశంగా దూసుకుపోవాలని కిమ్ తన సందేశంలో పేర్కొన్నారు. అందుకు సూచనగా కిమ్ చైనా అధ్యక్షునికి 'పూలు' పంపారు.పూలు పంపడంలో ఉద్దేశ్యం ఏమనగా చైనాకు ఇక ఎదురు ఉండదు. చైనాతో ఎల్లప్పుడూ మేము స్నేహితులుగానే ఉంటామని తెలుస్తోంది. ఈ మేరకు కొరియా వార్త సంస్థ కూడా చైనా అధ్యక్షుడి గురించి ఆయన నాయకత్వ పటిమను వెల్లడించింది. జిన్‌పింగ్ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్ కాని, భారతదేశం కానీ ఏమాత్రం స్పందించలేదు. రష్యా, చైనా స్నేహం భారత్ గమనిస్తోంది. భారత్‌తో స్నేహాన్ని రష్యా ఎప్పుడూ వదులుకోదు. అది రష్యాకు కూడా తెలుసు. అయితే చైనా దృక్పథం వేరు.ఆసియా ఖండంలో భారత్ ప్రాభవాన్ని తగ్గించాలని చైనా తలుస్తోంది.అందు నిమిత్తమే ఐక్య రాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు రావాల్సిన శాశ్వత స్థానానికి ప్రధాన అడ్డంకి చైనాయే. ఒకదశలో అమెరికా ఒప్పుకున్నా వీటోఅధికారంతో చైనా తన పవర్ చూపిస్తుంది. భారత్ అంటేనే చైనాకు గిట్టదు. అదే విధంగా ఉత్తరకొరియాకు కూడా భారత్‌తో సరైన సంబంధాలు లేవు. ఆసియా ఖండంలో ఈ మూడు దేశాలు ఉన్నా చైనా, ఉత్తరకొరియా ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకమే. ఇప్పుడు చైనాకు అండగా రష్యా చేరడంతో చైనాకు కొత్త ఊపు వచ్చినట్లు అయింది. రష్యాను దగ్గరకు తీసుకుంటే అమెరికాను ఏకాకి చేయవచ్చని చైనా ఆలోచనగా ఉంది.కాని అది అంత సులభంకాదు. ప్రపంచంలోనే అత్యంత బలవంతమైన దేశం అమెరికా.విశ్వంలో అన్నిదేశాలు ఏకమైనా, అమెరికా చెక్కు చెదరదు. అందుకే చైనా, రష్యా, ఉత్తరకొరియా, దేశాల తోడ్పాటు కోరుకుంటోంది. చైనా, రష్యా బంధం ఎన్నాళ్లు ఉంటుందో తెలియదు. పుతిన్‌కు జిన్‌పింగ్ వైఖరి తెలుసు. గతంలో భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచిన సంగతి కూడా పుతిన్‌కు అవగతమే. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ రష్యా భారత్‌ను విడువదు. భారత్‌తో స్నేహభగ్నం కావాలని జిన్‌పింగ్ ఆలోచన ఉండొచ్చు. అయితే అదంతా అనుకున్నట్లుగా జరగదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?

**డి.జె.మోహనరావు**

ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించాలంటే తన కాళ్లనే నమ్ముకున్న మనిషి చక్రం ఆవిష్కరణతో సులువుగా, వేగంగా, సుఖవంతంగా తన గమ్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వ్యక్తిగత ప్రయాణం కోసం బస్సులు, కార్లు, ఆటోలు, మోటారు సైకిళ్లు, సరుకు రవాణా కోసం లారీలు, లగేజీ వ్యాన్లు, మొదలైన వాటిని ఉపయోగించే స్థితికి చేరుకోవడానికి ఎన్నో యేళ్లు పట్టింది. దీనికిగాను ఇరుకు రహదారుల నుండి విశాలమైన రహదారులను నిర్మాణం చేసుకొన్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు అందరూ వివిధ అవసరాల కోసం ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో ఎక్కువ ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయి. మనదేశంలో ప్రతి రోజూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇందులో స్వల్పమైన గాయాలతో గట్టెక్కిన వారు కొందరు తీవ్ర గాయాలతో శరీరంలోని కొన్ని భాగాలను కోల్పోయిన వారు మరికొందరు కాగా చాలా మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీవారి 2022-23 సంవత్సరం విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు, కార్లు,జీపులు,టాక్సీలు, బస్సులు, సరుకు రవాణా చేసేలారీలు, టిప్పర్లు మొదలైనవి ఇతర వాహనాలతో మొత్తంకలిపి 2003వ సంవత్సరంలో 67,007 ఉండగా 2020వ సంవత్సరానికి 3,26,299 వాహనాలు రిజిస్టర్ కాబడి ఉన్నాయి. జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారులతో కలిపి సుమారు 63.32లక్షల కిలో మీటర్ల పొడవు కలిగి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్లు కలిగి ఉన్నది మన భారతదేశం. 2005 సంవత్సరంలో జరిగిన 4,39,255రోడ్డు ప్రమాదాలలో 4,65,282 మందిగాయపడగా, 94,968 మంది మరణించారు. అదే 2021 సంవత్సరం వచ్చేసరికి మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలలో 3,84,448 మంది గాయపడగా,1,53,972 మంది చనిపోయారని ఈ నివేదిక పేర్కొంది. ఇందులో 1,28,825 (31.2శాతం) ప్రమాదాలు జాతీయ రహదారులలో 96,382 (23.4శాతం) ప్రమాదాలు రాష్ట్ర రహదారుల్లో 1,87,225 (45.4) ప్రమాదాలు మిగిలిన రహదారుల్లో జరుగుతున్నాయి. ఇక మరణాల విషయం చూస్తే 35.8 శాతం జాతీయరహదారులపై 24.6శాతం రాష్ట్ర రహదారులపై 39.6 శాతం ఇతర రోడ్లపై జరుగుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని కేంద్ర మంత్రిత్వశాఖ నివేదిక బట్టి తెలుస్తుంది. దురదృష్టకరం ఏమిటంటే మొత్తం మరణాల్లో 67 శాతం మంది 15సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య



వయస్సు కలిగినవారే ఉన్నారు. 2020 సంవత్సరంలో 36 శాతంగా ఉన్న మరణాలు 2021 సంవత్సరంలో 37.3 శాతంగా పెరగడం ఆందోళన కలుగచేస్తుంది. 2022 డిసెంబరులో విడుదల చేసిన నివేదిక ముందుమాటలో తెలిపిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మరణించిన ప్రతి మందిలో ఒక్కరు భారతీయుడే ఉంటున్నారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, అవయవాలను కోల్పోయిన, మరణించిన వారి కుటుంబాలకు నష్టం వాటిల్లడమే కాకుండా,దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడం వలన అభివృద్ధి కొంత మేర క్షీణించే ప్రమాదం ఉంది. ప్రధానమైన కారణం వాహనాలు అతివేగంగా నడపడం. కార్లలో సీటుబెల్టు పెట్టుకోకపోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, మద్యంతాగి వాహనాలు నడపడం, లారీలను క్లీనర్లు డ్రైవ్‌చేయడం, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ఇయర్‌ఫోన్లు లేదా బ్లూటూత్‌లు ధరించి వాహనాలు డ్రైవ్ చేయడం, కాలం చెల్లిన, భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, కండిషన్ లేని వాహనాల్లో ప్రయాణం, అర్ధరాత్రి దాటిన తరువాత కూడా నడపడం,డ్రైవర్లు పూర్తిస్థాయిలో నిద్రపోకపోవడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, రోడ్లపై నోపార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలపడం, జంక్షన్లలో సిగ్నల్స్ పాటించకపోవడం, డ్రగ్స్‌తీసుకొని వాహనాలు నడపడం, కార్, బైక్‌లతో రేసింగ్‌లలో పాల్గొనడం, వయసు మళ్లిన వారు డ్రైవ్ చేయడం మొదలైన కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా మోటార్ వెహికల్ చట్టం (సవరణ) 2019 చట్టాన్ని తీసుకువచ్చింది. అలాగే జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా ఏ ప్రదేశాలలో జరుగుతున్నాయో గుర్తించి ఐఆర్‌ఎడి ఇడిఎఆర్‌ల సహాయంతో అంతర్జాతీయస్థాయి పద్ధతులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదు. మద్యంతాగి డ్రైవింగ్ చేయరాదు. ఎప్పటికప్పుడు వాహనాల ఇంజన్లను తనిఖీలు చేయించుకోవాలి. కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. అర్ధరాత్రి తరువాత వాహనాలు నడుపరాదు. ట్రాఫిక్ రూల్స్‌ని పాటించాలి. రాంగ్‌రూట్‌లో వెళ్లరాదు.మలుపుల దగ్గర నిదానంగా వెళ్లాలి.ఎప్పటికప్పుడు కళ్లను పరీక్షించుకోవాలి. రాత్రిపూటపార్కింగ్ దగ్గర మాత్రమే వాహనాలు ఆపాలి. వాహనాలను ఓవర్టేక్ చేయవలసి వస్తే జాగ్రత్తగా నడపాలి. జీబ్రా క్రాసింగ్‌ల దగ్గర, పాఠశాల దగ్గర, జనసమూహం ఎక్కువగా ఉన్న దగ్గర నెమ్మదిగా వెళ్లవలెను. మైనర్లు డ్రైవింగ్ చేయకూడదు. యువకులు రేస్ల జోలికి పోకూడదు. ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలి. లారీలను లైసెన్స్‌లేని వారు నడుపరాదు. ద్విచక్రవాహదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. పెద్దపెద్ద ప్రమాదాలు జరగడానికి కారణమయ్యేవారిపై కేసులుపెట్టి వారి లైసెన్సులు రద్దు చేయాలి. పాదచారులుకూడా రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ●

# బంతి అనుకుని బాంబ్‌తో ఆట.. చిన్నారులకు గాయాలు!



**కోల్‌కతా, జూన్20:** పిల్లలు బంతితో ఆటాడుకుంటుండగా బాంబు పేలి ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. అయితే బంతి అనుకుని బాంబుతో ఆటలాడుతుండగా పేలుడు సంభవించింది. ఈ షాకింగ్ ఘటన పశ్చిమబెంగాల్‌లోని ముర్షీదాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇమామ్‌నగర్‌లోని ఓ మామిడి తోటలో ఆడుకోవడానికి పిల్లలు వెళ్లారు. వారికి అక్కడ బంతి ఆకారంలో ఉన్న ఓ వస్తువు దొరికిందని,దానితో ఆటలాడుతుండగా బాంబుపేలిందని చెప్పారు. దీంతో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయని తెలిపారు. తక్షణమే చిన్నారులను చికిత్స కోసం బెనియాగ్రామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఘటన గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరక్కా పోలీస్ స్టేషన్ అధికారి దేబ్రబత చక్రవర్తి ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఘటనా స్థలిలో క్షుణ్ణంగా పరిశీలించింది. ఇదిలాఉండగా, బాంబు పేలుడు ఘటనతో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఆటస్థలంలో బాంబు పేలుడు ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతల్లో డొల్లతనం మరోసారి రుజువైందని విపక్షాలు మండిపడుతున్నాయి. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ వేళ పలు ప్రాంతాల్లో బాంబులు, రాళ్ల దాడుల వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల అల్లర్లు జరిగిన దక్షిణ 24 పరగణాల్లో పర్యటించిన బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల విషయమై టిఎంసి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# జెఇ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేసిన సిబిఐ

## ఇంట్లో సోదాలు, రహస్యంగా విచారణ

## దుర్ఘటన వెనుక కుట్ర ఉందని ఆధారాలు సేకరించిన సిబిఐ?

## ఒడిశా బహనాగా రైలు దుర్ఘటన



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైలు దుర్ఘటనలో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసును విచారిస్తున్న సిబిఐ అధికారులు బహనాగా వద్ద గల బాలేశ్వర్ సిగ్నల్ జేఈ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో సో దాలు చేబట్టి రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం వుందని మొదటి నుంచి రైల్వే శాఖ అనుమానిస్తున్నట్లుగానే దీనికి సంబంధించి సిబిఐకి కీలక ఆధారాలు లభించాయని సమాచారం.

ఈ నెల రెండవ తేదీన జరిగిన బహనాగా రైలు దుర్ఘటన 292మంది ప్రయాణీకులను బలిగొనడం తెలిసిందే. హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో వున్నట్లుండి లూప్ లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం విదితమే. ఈ ఘటనలో 1200 మంది వరకు గాయపడ్డారు.

ఈ ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలట్ గుణనిధి మహంతి తీవ్రంగా గాయపడి కోలుకోగా అతన్ని కలిసేందుకు కుటుంబ సభ్యులకు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వక పోవడం ట్విస్ట్‌గా చెప్పాలి. ఈ ఘటనపై మొదట రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారించి సిగ్నల్ టాంపరింగ్ వల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు అనూహ్యంగా లూప్‌లైన్‌లో దూసుకుపోయి గూడ్స్ రైలును ఢీకొందని తేల్చింది. ఇందులో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు లోకో పైలట్ తప్పిదం లేదని కూడా అధికారులు తేల్చారు. అనంతరం ఈ ఘటనపై రైల్వేశాఖ సిబిఐ విచా రణకు కోరగా కేంద్రం ఆ మేరకు ఆదేశాలు ఇచ్చింది. దీనిపై సిబిఐ జూన్ ఆరవ తేదీన సిబిఐ విచారణ మొదలవగా రెండువారాలుగా సాగుతున్న ఈ దర్యాప్తులో సోమవారం నాడు అనూహ్యఘటన చోటుచేసుకుంది. బహనాగా స్టేషన్ సమీపంలోని బాలేశ్వర్‌లో జూనియర్ సిగ్నల్ ఇంజినీర్ (జేఈ) అమీర్ ఖాన్ ఇంటికి సిబిఐ అధికారులు సీల్ వేశారు. రైల్వేలో జేఈ స్థాయిలో పనిచేసే ఇంజినీర్లు పాయింట్ మిషిన్లు, ఇంటర్ లాకిం సిస్టమ్స్‌లు, సిగ్నల్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన విధులు నిర్వహిస్తారు.

రైళ్లు ఒకచోటు నుంచి మరోచోటుకు సాఫీగా వెళ్లేందుకు ఇవే కీలకపాత్ర వహి స్తాయి. ఇంతటి కీలక పాత్రలో వుండే జేఈ అమీర్ ఖాన్ ఇంటిని సిబిఐ అధికారులు సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో అతని సమక్షంలోనే సోదాలు నిర్వహించడం కల కలం రేపింది. బహనాగా దుర్ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం తారుమారు చేయడం ప్రధాన కారణంగా తేలడంతో ఇందులో అమీర్‌ఖాన్ పాత్ర వుందని సిబిఐకి ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే జేఈ అమీర్‌ఖాన్ ఇంట్లో సోదాలు నిర్వహించి, అతని ఇంటికి సీల్ వేసిన అధికారులు అతడిని రహస్య ప్రాంతంలో సుదీ ర్ఘంగా విచారించారు. అమీర్ ఖాన్‌ను విచారించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో సోరోలోని తెంటెయ్ ఛక్ అనే ప్రాంతంలో వున్న బాలేశ్వర్ బహనాగా స్టేషన్ మాస్టర్ ఇం టిని సైతం సిబిఐ అధికారులు తనిఖీ చేశారు.

# గుజరాత్, రాజస్థాన్‌లో బిపర్జాయ్ తుఫానువల్ల భారీ నష్టం



**గాంధీనగర్, జూన్20:** బిపర్‌జాయ్ తుఫాను వాయుగుండంగా మారడంతో గుజరాత్, రాజస్థాన్‌ల్లోని పలు ప్రాంతాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసాయి. గుజరాత్ బనస్కాంత జిల్లా ధనేరా తాలూకాలో వరదలు సంభవించాయని అధికారులు తెలిపారు. 20 వరకు పశువులు కొట్టుకుపోయాయన్నారు. వచ్చే రెండు రోజుల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది. అదేవిధంగా, రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో గత రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. సంబంధిత ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాలి, సిరోహి, బర్మేర్, జలోర్ జిల్లాల్లో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరదల్లో చిక్కుకున్న 265 మందిని యంత్రాంగం కాపాడింది. అజ్మేర్‌లో కురిసిన వానకు స్థానిక జెఎల్‌ఎన్ ఆసుపత్రిలోకి వరద ప్రవేశించింది. 18 మంది రోగులను ఇతర వార్డులకు అధికారులు తరలించారు. రాజస్థాన్ మీదుగా ఏర్పడిన అల్పపీడనం బుధవారం కల్లా బలహీనపడుతుందని ఐఎండి తెలిపింది. అస్సాంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో పంటపొలాలు, గ్రామాలు,పట్టణాలు నీటి ముంపునకుగురయ్యాయి. లఃంపూర్‌లోని 25,200 మంది సహా మొత్తం 33,400 మంది వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలో భారీ వర్షాలు కురుస్తుండటంతో యంత్రాంగం పాఠశాలకు సెలవు ప్రకటించింది. రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో పాటు చెట్లు విరిగి పడగటంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది.

# వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

## 10 లక్షలకు పైగా భక్తులతో కిటకిట

## ఢిల్లీలో జగన్నాథ ఆలయంలో రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు

## ప్రజలకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా సిఎం శుభాకాంక్షలు



**భువనేశ్వర్, జూన్ 20:** ప్రఖ్యాత జగన్నాథుని రథయాత్ర సందర్భంగా పూరీ నగరం భక్తులతో కిటకిటలాడుతోంది. ఒడిశాతోపాటు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీక్షేత్రం పరిసరాలతోపాటు అక్కడి వీధులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. 'జై జగన్నాథ' నినాదాలతో పూరీ నగరంలో మార్మోగుతోంది. మంగళవారం ఉదయం జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల విగ్రహాలను రథాలపై ప్రతిష్ఠించి తర్వాత మంగళ హారతి చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహార (బంగారు చీపురుతో ఊడ్చడం) చేశారు. మూడు గంటల నుంచి భక్తులు లాగుతున్నారు. సాయంత్రం రథాలు గుండిచా మందిరానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్లు శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యపరిపాలనా అధికారి రంజన్ కుమార్‌దాస్ తెలిపారు. బలభద్ర, సుభద్ర, శ్రీ జగన్నాథుడి విగ్రహాలను శ్రీ గుండిచ ఆలయం వరకు రథయాత్రతో తోడ్కొని వెళతారు. 12వ శతాబ్దం నాటి మందిరం ముందు ఉంచుతారు. భక్తుల ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో 80 ప్లాటూన్ల బలగాలను మోహరించారు. సాగరతీరం కావడంతో తీరంలో కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ సైతం గస్తీ నిర్వహిస్తోంది. పూరీ రథయాత్ర నేపథ్యంలో 125 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. ఇదిలా ఉండగా పూరీ రథయాత్ర ప్రారంభానికి ముందు ఢిల్లీలోని హౌజ్‌కాస్‌లో ఉన్న జగన్నాథ్ మందిరం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు నిర్వహించారు. పూరీ రథయాత్ర సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ పవిత్రఉత్సవాన్ని జరుపుకున్నంటున్న వేళ జగన్నాథస్వామి మన జీవితాలను ఆరోగ్యం, సంతోషం, ఆధ్యాత్మిక భావనలతో నిండుగా ఉంచాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. అంతేగాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ సైతం ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ పూరీ చేరుకున్నారు. పూరీ శంకరాచార్యస్వామి అయిన నిశ్చలానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. **ఇంటి బాల్కనీ కూలిపోయి ఒకరు మృతి , ఐదుగురికి గాయాలు:** అహ్మదాబాద్‌లో జగన్నాథ రథయాత్ర ఊరేగింపును వీక్షించడానికి ఓఇంటి బాల్కనీలో చాలామంది గుమిగూడటంలో అది కూలిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. అలాగేఝార్ఖండ్‌లోని హజారిబాగ్‌లో రథయాత్ర సందర్భంగా పిడుగు పడడంతో 9 మంది గాయపడ్డారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 36, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్20:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,579 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖవెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,44,59, 838 మంది కోలుకోగా 1844మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,897 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69, 679కిచేరగా,80,20,986మంది వరకు కోలుకున్నారు. 1,48, 553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య69,06,878కి చేరింది.అందులో 68,33,834 మంది కోలుకున్నారు. 71,938 మంది మరణించారు.

# అభ్యర్థుల నేరచరిత్ర వెల్లడిలో రాజకీయ పార్టీలు విఫలం

## ఆ పార్టీలపై చర్యలు తీసుకోవాలని ఇసికి ఎఎఫ్‌డిఆర్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నేరచరిత్రకు సంబంధించిన విషయాలను వెల్లడించడంలో ఆయా రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఎన్నికల సంస్కరణల వేదిక అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పేర్కొంది. ఇలా విఫలమైన పార్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఇప్పటికే రాజకీయ పార్టీలను మందలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2023 త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, పంజాబ్ ఎన్నికలు జరిగాయి. అంతకుముందు 2021లో పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీలకు పోలింగ్ జరిగింది. వాటిలో పోటీచేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించడంలో విఫలమైన ఆయా పార్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎడిఆర్ కోరింది. అటువంటివారి జాబితాను ఎన్నికల సంఘం తక్షణమే సుప్రీంకోర్టుకు తెలియజేయాలని కోరింది. వాటిపై చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, తదనంతరం ఎన్నికల సంఘం విడుదల చేసిన నిబంధనల ప్రకారం, తమ అభ్యర్థులపై పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు నేర స్వభావం గురించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్లో పొందుపరచాలి. అంతేకాకుండా అటువంటి వారిని ఎందుకు ఎంపిక చేసుకున్నారు? అనే విషయాన్ని తెలియజేయడంతోపాటు నేరస్వభావం లేనివారిని ఎందుకు ఎంపిక చేసుకోలేదనే విషయాన్ని రాజకీయ పార్టీలు వెల్లడించాలి. ఈ క్రమంలోనే 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.అందుకుగాను కోర్టు ధిక్కరణ కింద పది రాజకీయ పార్టీలకు భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే.



# బెంగాల్ పంచాయతీ ఎన్నికలకు కేంద్ర దళాలు

**న్యూఢిల్లీ, జూన్20:** పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల వేళ మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బెంగాల్‌లోని సున్నితమైన జిల్లాల్లో కేంద్రబలగాలను మోహరించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తూ, హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో మమతాబెనర్జీ సవాల్ చేయగా, సుప్రీం కోర్టు ఆ పిటిషన్లను తోసిపుచ్చింది. బెంగాల్‌లో ఒకే రోజులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరగాలన్నదే హైకోర్టు ఆదేశాల వాస్తవ ఉద్దేశమని జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టంచేసింది

# మోడీ యుఎస్ పర్యటనపై చైనా అక్కసు



**బీజింగ్, జూన్ 20:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ అమెరికాపై విమర్శలు గుప్పించింది. భారత్‌ను ఎగదోస్తోందని, బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా వాడుకోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం వాడింది. 'చైనా పురోగతిని అడ్డుకునేలా భారత్‌ను ఉసిగొల్పేందుకు అమెరికా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. చైనాపై వేధింపులకు దిగుస్తోంది. చైనా దూకుడుకు అడ్డుగోడలా భారత్‌ను ఉపయోగించుకోవాలని అమెరికా చేస్తోన్న ప్రయత్నాలపై భారత్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అమెరికా వేస్తోన్న భౌగోళిక రాజకీయ లెక్కలు విఫలమవు తున్నాయి. ఎందుకంటే ప్రపంచ సరఫరా గొలుసులో చైనా స్థానాన్ని భారత్‌తో పాటు మరే ఆర్థికవ్యవస్థ భర్తీ చేయలేదు. అమెరికా వేసే భౌగోళిక రాజకీయ లెక్కల్ని తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. చాలా మంది భారతీయ ప్రముఖులు భయపడుతున్నట్లుగా, ఢిల్లీతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి వాషింగ్టన్ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలు ప్రధానంగా చైనా ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీయడం కోసమే. ఆ రెండు దేశాలు ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటే, చైనాను లక్ష్యంగా చేసుకోవడానికి బదులు ముందుగా రెండింటి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరిం చుకోవాలి' అని చైనా దౌత్యవేత్త వాంగ్ ఈ వాసుకొచ్చారు. అలాగే అమెరికా మాటలు మాత్రమే చెబు తుందని, వాటిలో దేనిని పాటించదని భారత్‌ను చైనా హెచ్చరించింది. చైనాను నియంత్రించేందుకు ఆ దేశం ఆడుతున్న ఆటలకు దూరంగా ఉండాలని కోరింది. చైనాతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని ప్రోత్సహించడం భారత వృద్ధికి ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించింది.

ప్రభాత వార్త

జిల్లా ఇన్‌చార్జిలు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు దిగువ తెలిపిన జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

జిల్లా ఇన్‌చార్జిలు కావలెను

విజయనగరం, పార్వతీపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 28-06-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 9848997281, 8500297996

# టైటానిక్ శకలాలను చూసేందుకు వెళ్లి..బిలియనీర్ గల్లంతు!



**లండన్, జూన్ 20:** ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలోని జలగర్భంలో నిక్షిప్తమైన టైటానిక్ మహానౌక శకలాలను చూసేందుకు వెళ్లిన ఓ మినీ జలాంతర్గామి ఆచూకీ గల్లంతైంది. దీనిలో యుఎఇలో నివసించే బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్వెంచర్ టూరిజం చేయడం ఆయన హాబీ. ఈ ప్రమాదంతో అమెరికా, కెనడా రక్షణ బృందాలు అప్రమత్త మయ్యాయి. 22 అడుగుల పొడవున్న ఆ మినీ జలాంతర్గామి ఆచూకీ కనుగొ నేందుకు ఇరు దేశాల కోస్ట్‌గార్డ్ బృందాలు కొన్ని వందల చదరపు కిలోమీటర్లలో గాలింపు చర్యలు చేపట్టాయి. దాదాపు 13వేల అడుగుల లోతున్న చోట ఆ మినీ జలాంతర్గామి చప్పుళ్లు వినేందుకు సోనార్లను జారవిడిచారు. ఈ మునిగిపోయిన జలాంతర్గామిలో మొత్తం ఐదుగురు ఉన్నట్లు రియర్ అడ్మిరల్ జాన్ ముగెర్ పేర్కొన్నారు. వారెవరనేది ఇంకా కచ్చితంగా గుర్తించలేదని పేర్కొన్నారు. అందులో ఉన్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొ న్నారు. వారు యాత్రను మొదలుపెట్టిన 1.45 గంటల్లో కమ్యూనికేషన్‌ను కోల్పోయారని అమెరికా కోస్ట్‌గార్డ్ బృందం పేర్కొంది. పి-8నిఘా, సి-130 రవాణా విమానాలను కూడా రంగలోకి దించారు. వాణిజ్య నౌకలను కూడా గాలింపులో భాగస్వాములను చేశారు. మునిగిన ఆ జలాంతర్గామిలో ఇంకా 72గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉన్నట్లు సమాచారం. 10,432 కిలోల బరువున్న జలాంతర్గామి 4వేల మీటర్ల లోతు వరకు వెళ్లగలదు. ఈ మునిగిపోయిన మినీ జలాంతర్గామిలో బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ హమీష్ హార్డింగ్ (58) కూడా ఉన్నట్లు ఆయన కంపెనీ యాక్షన్ ఏవియేషన్స్ ఇన్‌స్టా గ్రామ్ పోస్టు ఆధారంగా తెలుస్తోంది. 'జలాంతర్గామి ఇప్పుడే బయల్దేరింది. హమీష్ విజయవంతంగా డైవింగ్ చేస్తున్నారు' అని దానిలో వెల్లడించింది.

గతంలో హమీష్ ఈ భూమిపై ఉన్న సముద్ర గర్భాల్లో అత్యంత లోతైన ప్రదేశమైన పసిఫిక్‌లోని 'ది ఛాలెంజర్ డీప్'ను సందర్శించిన తొలి బృందంలో సభ్యుడిగా కూడా ఉన్నాడు. 2022లో బ్లూఆరిజిన్ స్పేస్ ఫ్లైట్‌లో కూడా ఇతడు సభ్యుడు. ఈయన ఆస్తి సుమారు ఒక బిలియన్ డాలర్ల వరకు ఉం టుంది. టైటానిక్ శకలాలు చూపించేలా ఓషన్ గేట్ అనే సంస్థ నిర్వహిస్తున్న ఈ యాత్ర టిక్కెట్ ధర 2.50 లక్షల డాలర్లు. ఈ యాత్రలో భాగంగా 400 మైళ్ల దూరం ప్రయాణిస్తారు. ఈ మినీ జలాంతర్గామిలో అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లున్నాయని ఓషన్ గేట్ కంపెనీ చెబుతోంది.

# ట్రక్కులో టిఎన్‌టి నింపి..శుత్రువుపైకి వదిలి..

## రష్యా కొత్త వ్యూహం..



**మాస్కో, జూన్ 20:** ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొత్త మలుపులు తిరుగుతోంది. తాజాగా రష్యా కొన్ని టన్నుల టిఎన్‌టి నింపిన ఓ ట్రక్కును ఉక్రెయిన్ సైనికులపైకి వదిలి రిమోట్ సాయంతో పేల్చేసింది. ఈ విషయాన్ని రష్యా రక్షణ శాఖకు చెందిన ఓటెలిగ్రామ్ ఛానల్‌లో వెల్లడించారు.ఈ ట్రక్కులో 3.5 టన్నులకుపైగా టిఎన్‌టిని నింపి ఐదు ఎఫ్ఎబి-100బాంబులను అమర్చారు. సాధారణంగా ఒక ఎఫ్ఎబి- 100బాంబులో 100 కిలోల పేలుడు పదార్థం ఉంటుంది. దీని గురించి ఈ రష్యా కమాండర్ వివరిస్తూ, శత్రువుకు 300 మీటర్ల దూరంలో ట్యాం కును వారిపైకి మళ్లించి, మా సైనికుడు దూకేసి వెనక్కి వచ్చేశాడు. ఆ వాహనం వారి వద్దకు వెళ్లాక రేడియో కంట్రోల్ సాయంతో నేను దానిని పేల్చివేశాను అని పేర్కొన్నాడు. ఆ ట్యాంకులో టన్నుల కొద్దీ పేలుడు పదార్థాలు ఉండడంతో భారీగా విస్ఫోటం సంభవించి షాక్‌వేవ్ పుట్టుకొచ్చింది. ఈ ఘటనలో ఉక్రెయిన్ సేనలు భారీ నష్టాన్ని చవిచూసినట్లు రష్యా వెల్లడించింది. ఈ దాడి మొత్తాన్ని డ్రోన్ సాయంతో రష్యన్లు చిత్రీకరించారు.

CSB Bank

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 29th June 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 19-06-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VISAKHAPATNAM | JONNAPALLI KALI | 4194031 | 1 | 71248.71 | 17 |
| 2 | VISAKHAPATNAM | MAILAPALLI YELLAYAMMA | 7107432 | 1 | 58563.01 | 17.3 |
| 3 | VISAKHAPATNAM | MUNISETTI PUNYAVATHI | 4214641 | 1 | 37966.57 | 10 |
| 4 | VISAKHAPATNAM | PRAVEEN KANDREGULA | 4115650 | 3 | 1012500 | 225.7 |
| 5 | VISAKHAPATNAM | SRIDHARALA SEETHA MAHALAXMI | 4176019 | 1 | 98916 | 27 |
| 6 | VISAKHAPATNAM | SURUPALLI ANAND ABHILASH | 7427002 | 1 | 17569.17 | 5 |
| 7 | NARSIPATNAM | BARLA SURYANARAYANAMMA | 7547391 | 1 | 180334.62 | 45.2 |
| 8 | NARSIPATNAM | BYPUREDDI POORNAVASU | 4357474 | 1 | 187665.09 | 52.6 |
| 9 | NARSIPATNAM | CHALLAPALLI SATYA | 7345073 | 1 | 68039.25 | 15.6 |
| 10 | NARSIPATNAM | DANTULURI RANGARAJU | 7445978 | 1 | 87562.83 | 20.5 |
| 11 | NARSIPATNAM | KASAVARAJU KANAKA VENKATA MAHALAXMI | 7446432 | 1 | 408553.18 | 94.4 |
| 12 | NARSIPATNAM | KAVALA SRIRAMULU | 7421309 | 1 | 263669 | 59.9 |
| 13 | NARSIPATNAM | KESAVARAJU VENKATA RAO | 7422087 | 1 | 268720.5 | 61.1 |
| 14 | NARSIPATNAM | POLAVARAPU SRINIVASA RAO | 7433218 | 1 | 43733.34 | 10.1 |
| 15 | NARSIPATNAM | REMULA TATHAJI | 7365760 | 1 | 44237.07 | 10 |
| 16 | VIZIANAGARAM | DACHEPALLI RAVIKANTH | 7352190 | 1 | 234866.63 | 57.1 |
| 17 | VIZIANAGARAM | DOLA VENKATARAMANA | 4388217 | 3 | 226707.75 | 54.7 |
| 18 | VIZIANAGARAM | HAMSA SARASWATHI | 4412259 | 1 | 69085.32 | 17 |
| 19 | VIZIANAGARAM | PATHIVADA NAVEEN KUMAR | 4393318 | 1 | 106365.4 | 26.3 |
| 20 | VIZIANAGARAM | PISSE NAGAMOHANARAO | 7361395 | 2 | 349197.5 | 88.7 |
| 21 | VIZIANAGARAM | PISSEY RAMESH | 4404068 | 1 | 47572.51 | 11.8 |
| 22 | VIZIANAGARAM | POLIMERA KALYAN | 4432759 | 1 | 40193.9 | 10.4 |
| 23 | SALUR | ALAJANGI ESWARARAO | 4399207 | 1 | 11937.31 | 2.7 |
| 24 | SALUR | BALI TULASI DEVI | 4411968 | 1 | 226667.23 | 52.1 |
| 25 | SALUR | BALIJIREDDY PAVANI | 4410056 | 1 | 197950.2 | 45.3 |
| 26 | SALUR | KEDARI SANYASI RAJU | 4408302 | 1 | 93736.87 | 22.1 |
| 27 | SALUR | MULAGAPAKA VIJAYA | 7367102 | 1 | 38201.73 | 11.2 |
| 28 | SALUR | PENTREDDY JHANSI | 4549251 | 1 | 119077.57 | 33.4 |
| 29 | SALUR | PILLA HARIKRISHNA | 7597609 | 1 | 86519.07 | 23.6 |
| 30 | SALUR | PULAPAKA LAXMANARAO | 4408451 | 1 | 38854.64 | 8.9 |
| 31 | SALUR | RAVVA NARASINGARAO | 4410995 | 1 | 77327.56 | 17.8 |
| 32 | SALUR | SARAKANA ARJUN RAO | 4398045 | 1 | 60864.5 | 13.6 |
| 33 | SALUR | SHEIK NOUSHAD | 4410166 | 1 | 36458.4 | 8.4 |
| 34 | GAJUWAKA | ISHAK MADEENA VALLI | 4360452 | 1 | 10469.78 | 2.4 |
| 35 | PEDAGUMMALURU - ADDAROAD | KARRI NANIBABU | 4532278 | 1 | 14448.72 | 4.6 |
| 36 | PEDAGUMMALURU - ADDAROAD | KARRI APPALARAJU | 7440238 | 1 | 97984.23 | 22.4 |
| 37 | PEDAGUMMALURU - ADDAROAD | MOSE CHELLURI | 7437887 | 1 | 148279.79 | 34 |
| 38 | PEDAGUMMALURU - ADDAROAD | RUDRARAJU LAKSHMI SUJATHA | 7437457 | 1 | 80795.73 | 22.4 |
| 39 | S KOTA | Bandaru Appalanaidu | 4560273 | 1 | 105990.66 | 30.22 |
| 40 | S KOTA | DEVALLA LINGARAJU | 4505938 | 1 | 90142.78 | 23 |
| 41 | S KOTA | GOGADA GIRI | 7441729 | 1 | 63021.4 | 18 |
| 42 | S KOTA | Manchina Sivakoti | 4524116 | 1 | 62190.85 | 15.82 |
| 43 | S KOTA | MUMMANA MUTYALU NAIDU | 4532362 | 1 | 111912.68 | 28.3 |
| 44 | S KOTA | MUNAGAPAKA KISHORE | 7481723 | 1 | 136385.77 | 34 |
| 45 | S KOTA | NEBARTHI PARIDESI NAIDU | 4531545 | 1 | 90859.5 | 23.4 |
| 46 | S KOTA | Pedagada Ratnaji | 4463255 | 1 | 43506.24 | 11 |
| 47 | KOTHAVALASA | AMANAPU YERNIBABU | 4365539 | 1 | 15142.91 | 5 |
| 48 | KOTHAVALASA | BHUPATHI ANASURYA | 4389662 | 1 | 162520.36 | 78.2 |
| 49 | KOTHAVALASA | GUDE THIRUMALA PRABHU | 4414890 | 1 | 76004.36 | 17.5 |
| 50 | KOTHAVALASA | GUDISI LAKSHMI | 7441526 | 1 | 143552.9 | 33.2 |
| 51 | KOTHAVALASA | GUJJANGI CHINA BABU | 7382346 | 1 | 47726.66 | 12.4 |
| 52 | SABBAVARAM | BOORA GANGADHAR | 4526920 | 1 | 66077.4 | 16.5 |
| 53 | VADLAPUDI | RUTTALA SAI TEJA | 4531339 | 1 | 28593.85 | 7.4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VISHAKHAPATTANAM | 21 June 2023

## పోలవరం మహాపోరు పాదయాత్రకు కదిలిన ఎర్రదండు

### జెండా ఊపి ప్రారంభించిన ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం, జూన్ 20, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను, పాలక ప్రభుత్వాలు నిర్ల క్ష్యం చేయటాన్ని నిరసిస్తు, ఎటపాకలో ప్రారంభ మైన పాదయాత్రలో పాల్గోవటానికి వి.ఆర్.పురం మండలం నుండి ఎర్రదండు కదిలింది. మంగళవారం ఎంపిపి కారం లక్ష్మి, మాజీ ఎంపిపి సున్నం నాగమ్మ, భద్రాచలం మాజీ ఎం ఎల్ ఎ సున్నం రాజయ్య సతీమణి చుక్కమ్మలు రేఖపల్లి జంక్షన్ రోడ్డు వద్ద పాద యాత్రలో పాల్గోటానికి వెళ్ళే బృందానికి జండా ఊపి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. ఎటపాకలో ప్రారభమవుతున్న పాదయాత్ర జూలై 4న విజయవాడలో ముగుస్తుందన్నారు. 15రోజులపాటు 400 కిమీ మేర ముంపు ప్రాంతాల గుండా సాగే పోరుయాత్ర, పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పాలక ప్రభుత్వాలకు మన నిరసన తెలియజేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు పూనెం ప్రతీఫ్ కుమార్, పూనెం సరోజిని, సవలం మారయ్య, వెట్టి లక్ష్మి, రవ్వా బుచ్చమ్మ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు వద్దాది రమేష్, పంకు సత్తిబాబు, కుంజా నాగిరెడ్డి, నాళ్ళారపు ప్రకాష్ రావు, చల్లా హజ్రత్, కమ్మచిచ్చు సత్తిబాబు, గూటాల శ్రీనివాస్ రావు, వీర్ల నాగేశ్వరావు, సోడి మల్లయ్య, కారం సుందర రామయ్య, కుంజా సుదీర్ తదితర నాయకులు, కార్యాకర్తలు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఎల్ఆర్ మంజూరుకు స్లాట్



చింతపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

సేతు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు అన్ని రకాల వాహనాలు నడిపేందుకు లైసెన్సులు మంజూరు చేయడానికి స్లాట్ ప్రారంభించి 6నెలల కాలపరిమితి కలిగిన ఎల్ఎల్ఆర్ మంజూరు చేస్తున్నారు. ఎల్ఎల్ఆర్ మంజూరు చేసిన నాటినుంచి 1 నెల నుంచి 6 నెలల లోపు లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకోవాలి. లైసెన్సులు మంజూరు చేయడానికి పోలీస్ వారు సహకారమందిస్తున్నప్పటికీ బిఎస్ఎన్ఎల్ నెట్ సహకరించడం లేదని నెట్ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడతానని అదనపు ఎస్పి తెలిపారు. రవాణా శాఖాధికారుల తోనూ, లైసెన్సు కొరకు వచ్చిన వారితో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా వాహన రవాణా తనిఖీ అధికారి ఎస్.లీలా ప్రసాద్, రంపచోడవరం వాహన రవాణా తనిఖీ అధికారి ఆర్.రాజేష్ కుమార్, నర్సీపట్నం అసిస్టెంట్ రవాణా తనిఖీ రవాణాధికారి ఎస్వీఆర్ మూర్తి, స్థానిక సిఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్‌కు బదిలీ



చింతపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ డి.సింహాచలంను పాడేరు బదిలీ చేశారు. పాడేరు డివిజన్ మేనేజర్‌గా పని చేస్తున్న కె.పార్వతమ్మ గత నెల్లో ఉద్యోగ విరమణ చేయగా, సింహాచలంకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. తాజాగా జరిగిన బదిలీల్లో సింహాచలంను పాడేరు బదిలీ చేస్తూ పూర్తి స్థాయి విధులు నిర్వహించేందుకు ఎండి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చింతపల్లి డిఎంగా ఇంకా ఎవరినీ నియమించలేదు. పూర్తి స్థాయి డిఎంను నియమించే వరకూ సింహాచలంకు చింతపల్లి డివిజన్ ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

## బోడం నాయుడు మండల విద్యాశాఖ అధికారి-2గా బాధ్యతలు స్వీకరణ



చింతపల్లి,జూన్ 20,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలానికి మండల విద్యాశాఖ అధికారి-2 ప్రతిష్టాత్మకంగా చేపట్టడంతో ఇందులో భాగంగానే బోడం నాయుడు మండల విద్యాశాఖ అధికారి-2గా బాధ్యతలు స్వీకరించారు. 2018 విద్యా సంవత్సరం నుంచి 2022 విద్యా సంవత్సరం వరకు కొయ్యూరు మండల విద్యాశాఖ అధికారి గా పనిచేస్తూనే 2022 విద్యా సంవత్సరంలో చింతపల్లి మండలానికి అదనపు బాధ్యతలు చేపట్టి ఆరు నెలల పాటు చింతపల్లి విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టి విద్యార్థిని విద్యార్థులకు అదేవిధంగా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండేవారు. బోడం నాయుడు సేవలను గుర్తించిన ప్రభుత్వం చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి-2గా నియమించింది. దీంతో బాధ్యతలు స్వీకరించిన ఆయన ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూనే విద్యార్థులకు ప్రభుత్వ నుంచి అందవలసిన అన్ని సౌకర్యాలు అందించేందుకు తన సేవలు ఉంటాయని ఆయన తెలిపారు.

## పాత్రికేయులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూన్ 20, ప్రభాతవార్త

విధి నిర్వహణలో పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఐతే కొన్ని సందర్భాలలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్త పరిచారు. ముఖ్యంగా డెడ్ బాడీలు, మైనర్లు లైంగిక హింస, థర్డ్ జనరేషన్ తదితర ఫోటోలు ప్రచురణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా మీడియా ఎక్రిడిటేషన్ కమిటీ సమావేశం జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలక్టర్ కమిటీ సభ్యులతో చర్చించి ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి అర్హత కలిగిన 125 మందికి కమిటీ ఎక్రిడిటేషన్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలు పరిశీలించి తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకోవటానికి ప్రతిపాదించాలని డిపిఆర్ఓ గోవింద రాజులును ఆదేశించారు. కమిటీలోని పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు ఎక్రిడిటేషన్ లేని జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జిల్లాలో ఒక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని, అందుకు డాల్ఫిన్ దయాగ్నోస్టిక్స్, గాయత్రి మెడికల్ కాలేజ్ వారికి లేఖలు రాయాలని ఆదేశించారు. జర్నలిస్టుల పిల్లల విద్య నిమిత్తం ప్రవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కోసం విద్యా సంస్థల యాజమాన్యాలకు లేఖ వ్రాస్తామని కలక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాడేరు, అరకు, రంప చోడవరం మండలాలలో ప్రెస్ అకాడమి వారితో సంప్రదించి ఒకటి రెండు రోజుల శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ సమావేశంలో కన్వీనర్ డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, సభ్యులు హౌసింగ్ ఇఇ పి.బాబు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.రాజేష్, ప్రజా రవాణా శాఖ డిపో మేనేజర్ వి.శ్రీనివాస్, కార్మిక శాఖ ఉప కమిషనర్ టి. అరకు రైల్వే స్టేషన్ మేనేజర్ రాహుల్, సాక్షి, ఆంధ్ర ప్రభ, టివి 9, రిపోర్టర్ శ్రీ నువాసరావు 10 టివి రిపోర్టర్ కె.దుర్గా రావు, డి.రామచంద్ర రావు, జె.శ్రీనివాసరావు, వి.మత్యలింగం, సమాచార శాఖ డివిజినల్ పౌర సంబంధాల అధికారి పండు రాములు, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంపై అవగాహన



హుకుంపేట, జూన్ 20, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ సుమన తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్స్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లలకు కుష్టు వ్యాధి నివారణకు వాటి చర్యలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల 16వ తేదీ వరకు గ్రామాల్లో ప్రతి ఇంటికి మహిళలకు ఆశ కార్యకర్త, పురుషులకు వాలంటీర్లు తల నుండి కాళ్లు వరకు తెల్ల మచ్చలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనేది నిర్ధారించి వాటి జాబితా తయారుచేసి వైద్యాధికారులకు అందజేస్తారని వారిని వ్యాధి నిర్ధారణ పరీక్ష నిమిత్తం విజయవాడకు పంపించి జబ్బు నిర్ధారణ అయితే వ్యాధి తగుముఖంపై చర్యలపై చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమం ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు రోజుకు ఐదు కుటుంబాలకు తగ్గకుండా ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్క రిని చూడవలసి ఉంటుందన్నారు. కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన పరచడంతో పాటు వ్యాధి నిర్ధా రణ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వ్యాధిపై ప్రజలు ఎటువంటి భయపడవలసిన అవ సరం లేదని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ జమ్మి, పిహెచ్ఓ పేర్సి, హెల్త్ సూపర్‌వైజర్స్, ఏఎన్ఎం, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



మాధవధార, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయాలు 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖ పట్నంలోని మర్రిపాలెంలోని తమ కార్యాలయ ఆవరణలో హాఫ్-డే యోగా వర్క్‌షాప్‌తో జరుపుకున్నాయి. ఈవెంట్ పై ఆమె చేసిన వ్యాఖ్యలలో, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి విశ్వాంజలి ఎం.గైక్వాడ్ నేటి జీవితంలో యోగా ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రస్తుత ఒత్తిడితో కూడిన గాడ్జెట్-ఇంటెన్సివ్ జీవితంలో ఎదురయ్యే జీవన శైలి సంబంధిత ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి క్రమం తప్పకుండా యోగా వంటి కొన్ని శారీరక శ్రమలతో చురుకైన జీవితాన్ని అలవర్చుకోవాలని, ఆరోగ్యకరమైన, ఒత్తిడి లేని జీవితాన్ని గడపడానికి కొన్ని అభిరుచులను పెంపొందించుకోవాలని ఆమె అధికారులందరినీ ప్రోత్సహించారు. యోగా దినోత్సవంలో అధికారులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రఖ్యాత యోగా గురువు, కె.వి.ఎస్.ఎస్.ఎన్. మూర్తి, ఐడివై యోగా ప్రోటోకాల్‌ను నిర్వహించారు. రోజువారీ జీవితంలో యోగా ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, మనస్సుకు శిక్షణ ఇవ్వండి.. శరీరానికి శిక్షణ ఇవ్వండి అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నృత్యాంజలి స్పిరిట్ ఆఫ్ ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమం కూడా నిర్వహించబడింది.

## జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతానికి సిద్ధం కావాలి : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి



హుకుంపేట, జూన్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతానికి ముందస్తు ప్రణాళికలతో అధికారుల సిద్ధం కావాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జగనన్న పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. పథకాన్ని అమలు చేసే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ పథకం అమలుకు మండల స్థాయి అధికారులు భాగస్వాములై విజయవంతం చేయడానికి తమవంతు పాత్ర పోషించాలని కోరారు. ఈనెల 24 నుండి ఈ పథకం ప్రారంభమవుతుందని ప్రజలకు ఏదైనా పత్రాలు సంబంధించి సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కొత్త పథకం శ్రీకారం చుడుతుందన్నారు. ప్రజల సమస్యల కోసం ప్రతి ఇంటికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి సత్వర మార్గం చూపించాలని కోరారు. ఈ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలకు సంబంధించి మండల అధికారులు ఆయా సచివాలయాల్లోకి క్యాంపులు నిర్వహించి ప్రభుత్వ పథకాలు లేదా సర్టిఫికెట్ సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని చెప్పారు. మైదాన ప్రాంతాల కంటే గిరిజన ప్రాంతాల్లో సమస్యలు ఎక్కువగా ఉంటాయని ఎందుకంటే వారి నిరక్షరాస్యత ప్రధమ కారణమని అందువలన సుదూర ప్రాంతాల నుంచి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలంటే ఎక్కువ సమయం పడుతుందని కాబట్టి సత్వర పరిష్కారం కోసం జగనన్న సురక్ష పథకం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం అమలుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యను నమోదు చేసుకుని పరిష్కరించడంలో ప్రధమ పాత్ర పోషించాలన్నారు. జగనన్న సురక్ష పథకం తర్వాత మనకు జరిగే స్పందన కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందలేదని ఎటువంటి ఫిర్యాదులు అందిన వాటిని బాధ్యులుగా చేస్తూ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రవేశపెడుతున్న జగనన్న సురక్ష పథకం అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజు బాబు, ఎంపీడీవో వెంకట్రావు, తహశీల్దారు రాజ్యలక్ష్మి, వివో పిఆర్‌డి, విఆర్వో కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

1995- 96 జడ్పీ హైస్కూల్ తగరపువలస టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థి గుడివాడ చెందిన సరగడ అప్పల రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్నాడని తెలుసుకుని స్పందించి సుమారు రూ.41వేలను, నిత్యావసర వస్తువులను అతని ఇంటికి వెళ్లి 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందించారు.

## రూ.3 కోటను వృధా చేస్తున్న జీవీఎంసీ అధికారులు

### సంగివలన చెరువు పక్కన కాలువ తవ్వడంపై రైతులు ఆందోళన



భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

భీమిలి జీవీఎంసీ అధికారులు మూడు కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని నీరు పోయేందుకు చెరువు పక్కన నుంచి సంగివలస గ్రామం వైపు తవ్వే కాలువతో ప్రయోజనం ఉండదని స్థానిక రైతులు, నివాస ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. జీవీఎంసీ చేపడుతున్న పనులు రైతులు స్థానికులు నిలుపుదల చేశారు. కాలువ అల్లూరి సీతారామరాజు కాలనీ పక్కనుండి తవ్వేతే అక్కడినుండి చెరువు గోస్తనిలోకి వెళ్తుందని రైతు చోడుపల్లి సాయి జయశంకర్, మాదాభత్తుల గురునాధరావు, తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. రూ.3 కోట్లతో తవ్విన కాలువతో నీరు నివాస ప్రాంతాలపై పడి పెద్ద సమస్య ఏర్పడుతుందన్నారు. దివిస్ యాజమాన్యం నాలుగు కోట్లతో సంగివలస కొండప్ప చేరువు చుట్టూ ట్రాక్ నిర్మించడంతో జరిగిన పొరపాట్లుతో చెరువులోకి వెళ్లే నీరు జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డుపై నిలిచిపోతుందని చెప్పారు. సంగివలస చెరువుకు సప్త నిర్మించి పైప్ లైన్ ఏర్పాటు చేసి అల్లూరి సీతారామరాజు కాలనీ వైపు కాలువ తవ్వించి అక్కడ చెరువుకు పంపిస్తే అక్కడ రైతులకు నీటి వసతి కలిగి, ఎక్కువ వచ్చే నీరు గోస్తనిలో కలుస్తుందని ఉన్నారు. రైతులుగా మాకు అవగాహన ఉందని పత్రికా ముఖంగా జిల్లా అధికారులకు విషయం తెలియజేస్తున్నామని అన్నారు. సంగివలస కాలువ తవ్వకములో అధికారులు పునరాలోచన చేపట్టాలని, రైతులకు స్థానికులకు మేలు జరిగేటట్లు అధికారులు పనులు చేపట్టాలని అన్నారు.

## పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలి : సీపీఎం



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో కరెంటు చార్జీలపై చిట్టివలస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ నాయకులు రవ్వ నర్సింగ్ రావు, అప్పలనాయుడు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడుసార్లు కరెంట్ చార్జీలు పెంచారని అదనపు భారాలు వేస్తూ గత సంవత్సరం ప్రజలపై భారాలు రూ.1400 కోట్లు వేశారని స్లాబులు మార్చి వేశారని ఇప్పుడు మళ్లీ సర్దుబాటు చార్జీలు పేరట రూ.6వేల కోట్ల భారం వేశారని ఏప్రిల్ మే నెలలో వాడిన కరెంటుకు 80 పైసలు అదనంగా యూనిటీ వేశారని సంవత్సరాలు తరబడి బకాయిలు ఉన్న విద్యుత్ ప్రజలు చెల్లించారని వాటిపై అదనపు చార్జీలు ఇప్పుడు వసూలు చేయడం దుర్మార్గమని గృహ వినియోగదారులకు వ్యవసాయ పంపు సెట్లుకు స్మార్ట్ మీటర్ల పెట్టడానికి సిద్ధపడుతున్నారని ఇది ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలపై అదనపు భారాలని ఇప్పటికే ప్రజలు రైతులు సరైన ఆదాయం లేక కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడితే మరింత అగాధంలోకి వెళతారని, తమరు వెంటనే జోక్యం చేసుకొని పెంచిన విద్యుత్ చార్జీలు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని వారు కోరారు.

## డిగ్రీలో వచ్చిన నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరం నుండి డిగ్రీలో వచ్చిన నూతన విద్యా విధానం (సింగిల్ మేజర్ డిగ్రీ ప్రోగ్రాం)పై అవగాహన సదస్సును స్థానిక ఎస్‌విఎల్ ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 22న ఉదయం 11గం.కు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. మంజుల పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటారని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కోరారు.

## యోగ డే సందర్భంగా బైక్ ర్యాలీ



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం భారత స్వాభీమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని జండాలు కొట్టుకొని, యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు చేస్తూ నిర్వహించడం జరిగినదని విశాఖపట్నం భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు టి.ఎస్.వి.ప్రసాదరావు తెలిపారు. ఈ ర్యాలీ విశాఖపట్నం స్థానిక వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించామన్నారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, కార్యాలయాల్లో, ప్రైవేట్ సెక్టార్లో, పాఠశాలల్లో, కళా శాలల్లో, వార్డులలో, పార్కుల్లో, తమ దగ్గర ట్రైనింగ్ పొందిన ట్రైనీ టీచర్స్‌తో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రోటోకాల్‌ను నిర్వహిస్తామని తెలిపారు. మాజీ అధ్యక్షులు సాయి నాగేశ్వరరావు మాట్లాడుతూ యోగాను ఈ ఒక్క రోజే కాకుండా ప్రతిరోజు యోగా చేసి అనారోగ్యాల బారిన పడకుండా బీపీ షుగర్ లేకుండా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. పతంజలి యోగ సమితి జిల్లా కార్య వర్గం, పతంజలి డివిజన్ యోగా కార్యకర్తలు నాగేశ్వరరావు, సోమేశ్వరరావు, ప్రభాకర్, సత్యనారాయణ, ప్రభాకర్ మూర్తి, బాలరాజ్, రవికుమార్, శైలజ, పశువులత తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## నేడు అతిపెద్ద పగటి రోజు

### 13 గంటల 7 నిమిషాల పాటు పగలు

మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

బుధవారం ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద పగటిపూటను మనం అనుభవించనున్నాం. వినడానికి విడ్డూరంగా ఉన్న జీవ పరిణామ క్రమంలో ఇది నిజమే సాధారణంగా మనం ప్రతిరోజూ పగటి పూట 8 నుంచి 12 గంటలు అనుభవిస్తాం అలాంటిది.. జూన్ 21వ తేదీ బుధవారం 13 గంటల 7 నిమిషాలు సుదీర్ఘమైన పగటి సమయం ఉంటుంది చరిత్రలో అతిపెద్ద పొడవైన రోజులుగా వేసవి కాలాన్ని పేర్కొంటారు.భూమి చిన్నగా ఉండి.. దీర్ఘకాలం భూ భ్రమణంలో వేగం తగ్గుతుందని, ఈ పరిణామ క్రమంలో కొన్నిసార్లు పగటి సమయం ఎక్కువగా ఉంటుందని శాస్త్రజ్ఞులు తేల్చారు.ఈనెల 21వ తేదీ తెల్లవారుజామున 5.34 గంటలకు సూర్యోదయం మొదలవుతుంది. సాయంత్రం 6.41 గంటలకు సూర్యాస్తమయం జరుగుతుంది.ఏటా జూన్ 20 లేదా 21వ తేదీన లేదా డిసెంబర్‌లో ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయని పరిశీలకులు చెపుతున్నారు. దక్షణాది అర్ధగోళంలో ఉండే యూకే, యూఎస్, రష్యా, కెనడా, భారత్, చైనాలో వేసవి కాలం ముగిస్తే.. అదే సమయంలో ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీ, న్యూజిలాండ్‌లో శీతాకాలం ప్రారంభమవుతుండటం ఖగోళ పరిణామ క్రమంలో మరో విశేషం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుడివాడ, ఈ నెల 21వ తేదీ మనదేశంలోని మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉజ్జయినిలో తొలి సూర్యోదయం జరుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో తొలి సూర్యోదయం కృష్ణాజిల్లాలోని గుడివాడలో సంభవిస్తుందని శాస్త్రవేత్తలు తేల్చారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో సెకన్ల తేడాతో సూర్యాస్తమయం జరుగుతుంది. ఇలాంటి పరిణామం 1975లో వచ్చిందని, తిరిగి మళ్లీ 2203వ సంవత్సరంలో వచ్చే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు ముందే చెప్పారు.

## టీచర్స్ హెల్ప్ జనతా భోజనం కార్యక్రమం



భీమునిపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే కాన్సెప్ట్‌తో 69వ రోజు కూడా నిరంతరాయంగా టీచర్స్ హెల్ప్ జనతా భోజనం కార్యక్రమం కొనసాగింది. మంగళవారం ఈ కార్యక్రమంలో 30మంది నిరాశ్రయులకు వృద్ధులకు భీమిలి ట్రాఫిక్ ఎస్.ఐ. సి.హెచ్. చిరంజీవి చేతుల మీదుగా మతిస్థిమితం లేని వారికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసినవారు టీచర్స్ హెల్ప్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గణేష్ సినిమా హాల్ జంక్షన్, కొండ పేట, తగరపువలస, మహారాజుపేట, ఫ్లైఓవర్ బ్రిడ్జి పరిసర ప్రాంత నిరాశ్రయులకు జనతా భోజనం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమం టీచర్స్ హెల్ప్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు మరగడ రామకృష్ణ, కె.ముత్యాల రావు, పత్రీ సన్యాసి రావు, గౌతమ్ సాయి హాజరయ్యారు.

## ఘనంగా రథసప్తమి వేడుకల ప్రారంభం

### జగన్నాధుని రథంలాగి వేడుకలను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, జూన్ 20, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం కొండపడ గ్రామంలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు జగన్నాధుని రథాన్నిలాగి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా జగన్నాథ స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో శస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం జగన్నాధుని రథం లాగి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ రథోత్సవానికి భారీ సంఖ్యలో హాజరైన భక్తులను ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ మానవుని మానసిక ఆనందం ఆధ్యాత్మిక చింతనతో ముడిపడి ఉంటుందని చెప్పారు. మనసు ప్రశాంతంగా ఉండాలి. అత్యద్భుతమైన మానవ జీవితం సాగాలంటే ఆధ్యాత్మిక చింతన అనేది చాలా అవసరం అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పూరిలో ఏ మాదిరి గైతే జగన్నాథుడి రథసప్తమి వేడుకలు నిర్వహిస్తారో ముంచంగిపుట్టు మండలం కొండపడ గ్రామంలో కూడా అదే మాదిరిగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిష్ట నియమాలతో నవరాత్రులు నిర్వహించడం అనేది ఈ మండల వాసులు చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. జగన్నాథుని దర్శనం ప్రతి ఒక్కరికీ కలిగి ఆ స్వామి వారి దయ, కృప గిరిజన ప్రజలందరి పైనా ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. జగన్నాథని నవరాత్రులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరగాలని గిరిజనులందరికి కష్టాలు తొలగి సుఖశాంతులకు కలగాలని ఈ సందర్భంగా సుభద్ర ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సుబ్బలక్ష్మి, ఎంపీడీవో రమేష్, మండల ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రింతాడ ఆర్బికె పరిధిలో మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

### కథేర పురుగు నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించిన : శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్



గూడెంకొత్తవీధి, జూన్ 20, ప్రభాతవార్త

మండలంలో పలు రైతు భరోసా కేంద్రల పరిధిలో గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. కథేర పురుగు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ పురుగుల ఉధృతిని తగ్గించడానికి పురుగు నివారణకు సరిపోయే లింగ కారక బుట్టలను ఎకరానికి ఎనిమిది నుంచి పది వరకు పెట్టి మొక్కజొన్న ఎత్తుకంటే ఒక అడుగు ఎత్తు పైకి ఉండేలా అమర్చుకోవాలన్నారు. పంట పరిశార ప్రాంతాలలో ఇతర కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు చేపడుతూ గుడ్ల సముదాయాలను ఎప్పటికప్పుడు నాశనం చేయాలని సూచించారు. పురుగుల నివారణకు క్లోరన్ ట్రినిలిప్రోలు మందులను మూడు మిల్లీలీటర్లు మేర వాడితే పురుగుల నివారణను కాపాడుకోవచ్చని తెలిపారు. మొక్కజొన్న పురుగు నివారణ కు వాడే రసాయనాలపై స్థానిక రైతు భరోసా కేంద్రాల వద్ద వివరాలు సేకరించి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్‌లు, విఏఎల్ సంగీత, రైతులు పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో ఉచితంగా 200 గడపలకు పొగరాని పొయ్యిలు పంపిణీ

### పొగ రాని పొయ్యిలతో పర్యావరణానికి ఎంతో మేలు : క్రాప్ జోన్ ఆగ్రో ఎండి సాయిబాబు



గూడెంకొత్తవీధి,జూన్ 20, ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ దుచ్చరపాలెం గ్రామంలో 200 కుటుంబాలకు ఉచితంగా పొగ రాని పొయ్యిలను క్రాఫ్ట్ జోన్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉచితంగా పంపిణీ చేస్తామని పొగరాని పొయ్యిల ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేకూరి స్వచ్ఛమైన గాలిని మనం పీల్చుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దుచ్చెరపాలెం గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేస్తూ పొగరాని పొయ్యిలు తమకు ఎంతో ఉపయోగపడతాయని ఉచితంగా పంపిణీ చేసిన సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ లకే పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎంపీపీ ఎమ్మార్వో



దేవీపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ తాటకు ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ కొంచెం మురళి జెడ్పీటీసీ సీరసం సత్యవేణి మండల సచివాలయ కన్వీనర్ కందులు బాబ్జి దేవీపట్నం ఎమ్మార్వో వైస్ ఎంపీపీ గార పాటి మురళి వారిని పరామర్శించి ప్రభుత్వం తరఫున వారికి సాయం చేస్తానని మాట ఇచ్చి 50కేజీల బియ్యం కొంత మొత్తాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ధూమపానం వద్దు.. జీవితమే ముద్దు.. పొగాకు వ్యతిరేకహో దినోత్సవం



పీఎం పాలెం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌వారు ఆదేశాలు మేరకు, నేషనల్ టొబకో కంట్రోల్ ప్రోగ్రామ్ ద్వారా విశాఖ జిల్లాలో ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతూ వస్తోంది. ఈ సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు 60 రోజులు పాటు జరపబడును. ఇందులో బాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలి అని అలాగే గ్రామ పంచాయత్ మెంబర్స్, ఎన్‌జిఓ సంస్తలు, రైతులు, యూత్, స్టూడెంట్స్ అందరూ పాల్గొని పొగాకు రహిత భారత్ దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. పలు చోట్ల ఆశ కార్యకర్తలు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్ వారిచే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పొగాకు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా అధికారులు కోరారు. అలాగే జిల్లా పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ వారుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదేశ్వరరావు సహరించాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు చాలాన్ బుక్స్ అందజేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ వారు అన్నీ పోలీస్ స్టేషన్ వారికి పొగాకు నియంత్రణ కోసం ఈ చాలాన్ బుక్స్ ఇవ్వడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో, స్కూల్స్ కళాశాలలు పరిసర ప్రాంతాలలో పొగాకు వినియోగదారులకు చాలాన్లు విధించడం జరుగుతుంది. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్‌సిడి అండ్ ఆర్‌బిఎస్‌కె డా.సమత మాట్లాడుతూ పొగాకు నియంత్రణ కోసం అన్నీ డిపార్ట్ మెంట్ కలిసి పనిచేయాలి అని చెప్పారు. జిల్లాలో ఈ కార్యక్రమం 60 రోజులు పాటు భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని అలాగే గ్రామ పంచాయత్ మెంబర్స్, ఎన్‌జిఓ సంస్తలు, రైతులు, యూత్, స్టూడెంట్స్ అందరూ పాల్గొని పొగాకు రహిత భారత్ దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి మారువారం ఉత్సవాలు



పీఎం పాలెం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామ దేవత చంద్రం పాలెం జాతర గట్టు పై కొలువైయున్న శ్రీ దుర్గాలమ్మ గ్రామ దేవత ఉత్సవాలు గత నెల 5న ప్రారంభం అయ్యి ఈ నెల 13వ ముగిశాయి. అమ్మవారి ఉత్సవాలు జరిగి వారం రోజులు గడచిన సందర్భంగా మారువారం ఉత్సవాలు ఘనంగా జరిపించడం జరిగింది. ముందుగా పండగ రోజున నెల కొల్పిన ఉయ్యాల కంబాల తీయడం అనంతరం అమ్మవారి ఇంటి నుండి బయలుదేరి సంబరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, వివిధ నేల డాన్సులు పలుసాంస్కృతిక కార్యక్రమాలతో మందుగుండు సామగ్రి ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ ముందుగా శ్రీ బంగారమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి అనంతరం మరల మరల అమ్మవారి ఇంటి నుండి బయలుదేరి గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మారువారం ఉత్సవాలు జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారి చదును పట్టు (రచ్చబండ) వద్ద బాలనాగమ్మ అను బుర్రకథ కదు రమణీయంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామ పెద్దలు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.



## పలు సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ
# డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్ రాజేంద్ర నాథ్‌రెడ్డిని మంగళగిరిలో కలిసి విశాఖలో ఇటీవల చోటు చేసుకున్న పలు విషయాలను డీజీపీ దృష్టికి తీసుకువెళ్ళారు. విశాఖ బ్రాండ్ ఇమేజిని దెబ్బ తీసే విధంగా పలు అంశాలను ముడిపెడుతూ పలువురు రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖలో మునిపెన్నడు లేనివిధంగా అద్భుతమైన సుందరమైన నగరంగా విశాఖలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో స్వార్ధప్రయోజనాల కోసం సంబంధం లేని అంశాలను ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రశాంతమైన సుందరమైన విశాఖ నగరంలో దేశ విదేశాల ప్రజలు సైతం విశాఖలో నివసిస్తున్న విషయానిన డీజీపీకి వివరించారు. రాష్ట్రంలో ఏమూల ఏమి జరిగినా విశాఖ నగరానికి ముడిపెట్టడం శోచనీయమని అన్నారు. ఈ సందర్భంగా విశాఖలో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా వుందని తప్పుడు ఆరోపణలు చేస్తూ స్వప్రయోజనం కొరకు పనిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

బుధవారం, 21 జూన్, 2023




# ఏపీ విపక్షల్లో బ్రిటీష్ అవశేషాలు
## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశాన్ని పరిపాలించిన బ్రీటీష్ వారు విభజించి పాలించు అనే సిద్ధాంతాన్ని అనుసరించేవారిని కొన్ని కులాలను రెచ్చగొట్టేవారిని అణగారిన వెనుకబడ్డ వర్గాల వారికి మరింతగా తొక్కేసేవారిని ఆయా వర్గాల వారు రాజధానిలో వారు ఉండరాదు ఊరికి దూరంగా లేదా అడవుల్లో ఉండాలని బ్రిటీషర్లు అనేవారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వివరించారు. అదే సిద్ధాంతాన్ని ఇప్పుడు ఏపీలో విపక్షాలు అనుసరిస్తున్నాయని బ్రిటీషర్ల అవశేషాలు ఇప్పుడు ఏపీ విపక్షాల్లో స్పష్టం గా కనిపిస్తున్నాయని అన్నారు. 1947కి ముందు అది చెల్లింది కానీ ఇప్పుడు చెల్లదని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరింగిందని 260 మిలియన్ యూనిట్లు విద్యుత్ డిమాండ్ ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డ డిమాండ్‌ను వ్యవసాయ అవసరాలతో సహా మిగతా 13లో

# కదిలిన జగన్నాథ రథచక్రాలు





13లో

# ఇండియన్ క్రికెటర్ కెఎస్ భరత్‌ను ఘనంగా సన్మానించిన కాయల





విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన వరల్డ్ టెస్ట్ చాంపియన్షిప్ ఇంగ్లాండ్‌లో జరిగిన ఇండియా వెర్సస్ ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్‌కు వికెట్‌కీపర్‌గా ఎంపికై ప్రతిభ కనబరిచిన ఆంధ్ర క్రికెటర్ కెయస్ భారత్ ను విజయవాడ నవోటల్‌లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున కెయస్ భరత్ ను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డితో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ గోపినాధ్‌రెడ్డి పలువురు పాల్గొనడం జరిగింది.

# హైదరాబాద్‌కు తరలివెళ్ళనున్న ఎంపి ఎంవివి
### - రాజకీయాలు, వ్యాపారలావాదేవీల వల్లే అసత్య ఆరోపణలు



విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలే రౌడీషీటర్ హేమంత్ మరో ఐదుగురితో కలిసి ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్‌ను కిడ్నాప్ చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత ఎంపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నాన్ని వదిలేసి హైదరాబాద్ వెళ్లిపోవాలని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపారాలపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఏపీలో రాజకీయాలు, వ్యాపారాలు ఒకేసారి చేయడం కష్టమైపోతోందని, రాజకీయాల్లో ఉండటం వల్ల ఎవరో ఒకరు ఏదో ఒకటి వ్యాఖ్యానిస్తుంటే బాధ కలుగుతోందని ఎంపీ అన్నారు. విశాఖలో ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తానని, వ్యాపారం మాత్రం హైదరాబాద్‌లో చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. అధికార పార్టీలో మిగతా 13లో

# సంక్షేమ పథకాలు ద్వారా 10 కోట్ల రూపాయల లబ్ది
## డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



10లో

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు





13లో

# ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటా...
## ప్రమాణ స్వీకారంలో వైకాపా నేత వీసం



11లో

# వీడిన చిక్కుముడుల్లో సందేహాలెన్నో...!



ఎంపీ ఫ్యామిలీ కిడ్నాప్

వ్యూహాన్ని రచించిన డేగ గ్యాంగ్

కిడ్నాప్ ఘటనలో మలుపులు

తిరిగిన సంచలన విషయాలు

కథ సుఖాంతమైనా వీడని

అనుమాన మబ్బులు



12లో

# కార్పొరేట్ విద్యావ్యవస్థ కంటే ఉత్తమంగా ప్రభుత్వ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాము
## జెడ్పీటీసీ అనురాధ



11లో

# విజయసాయిరెడ్డిని కలిసిన వైకాపా నేత వీసం

ఆయన దృష్టికి

పలు సమస్యలు

పరిష్కారానికి

హామీ



11లో



విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ నివాసంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులను, ఆడిటర్ జీవీని పరామర్శించిన జిల్లా ఇన్‌చార్జి, టిటిడి చైర్మన్ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# ఘనంగా జగన్నాథ రథోత్సవం



13లో

# కీలక పూర్ణానంద సరస్వతి

బాలికకు రెండేళ్లుగా

హింస

గదిలో బందించి

అత్యాచారం



12లో

## 22న పేట నియోజకవర్గంలో బస్సుయాత్ర

పాయకరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త



మినీమ్యాని ఫెస్టోభవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రకార్యక్రమం నిర్వహణపట్ల కోఆర్డినేషన్ కమిటీ క్లస్టర్ యూనిట్ ఇంచార్జులతో టిడిపి రాష్ట్రతెలుగు మహిళఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత చర్చించారు. మంగళవారం ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో అనిత మాట్లాడారు. ఈనెల 22వ తేదీన ముందుగా పాయకరావుపేట శ్రీపాండురంగదేవస్థానం వద్ద ఆలయంలో స్వామిదర్శనం అనంతరం గౌతమ్ దియేటర్ జంక్షన్‌వద్దనుండి మినీమ్యాన్‌ఫెస్టోభవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర జరగనుందన్నారు. టిడిపిశ్రేణులు అచ్చెంనాయుడు, అయ్యన్నపాత్రుడు, బుద్దా నాగజగదీశ్వరరావు, వంగలపూడిఆనిత నేతృత్వంలో చేపట్టనున్న బసు స్యాత్ర కార్యక్రమంనకు ఇక్కడనుంచే అ ంతా బయలుదేరడం ఉంటుందన్నారు. పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు చేపట్టనున్న మినీమ్యానిఫెస్టోభవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రకార్యక్రమంను విజయవంతం చేయాలని అనిత తెలియచేసారు. ఈకార్యక్రమంలో పేట నియోజకవర్గం నాలుగు మండలాల పార్టీలకు చెందిన అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, కొప్పిశెట్టివెంకటేష్, అబద్దం, జానకిశ్రీను, పేట పట్టణ పార్టీ అధ్య క్షులు పెది రెడ్డి శ్రీను, నామ వరం గ్రామసర్పంచ్ కురందాసు శివ,చింత కాయల రాంబాబు, సూరాసుబ్రహ్మణ్యం, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియంకేరి, కాశీవిశ్వనాధం, లెక్కలగోవిందు, వేములవ్రూడి అప్పారావు, చిరుకూరిపేర్రాజు, రవాకువారి బోడ పాటి శ్రీను, గంపల చిన రాజు, ఏడిద సురేష్, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలి

నక్కపల్లి, జూన్ 20 ప్రభాతవార్త



పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉప మాక సబ్ స్టేషన్ వద్ద ధర్నాచేసి అనంతరం ఏఈకు వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎంఅప్పలరాజు మాట్లాడుతూ ఈనెల బిల్లులో 2014 ఏడాదిలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌పై 20పైసలు 2021 మేనెలలో వాడిన విద్యుత్ యూనిట్‌కు 20పైసలు 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు యూనిట్‌కు 40 పైసలు కలిపి మొత్తం యూనిట్‌కు 80పైసలు చొప్పున జనం నెత్తిన బండవేసారని అన్నారు. ఇప్పటివరకూ రెండేళ్ళకో మూడేళ్ళకో చార్జీలు పెంచేసారని మోడీప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతినెల వంటగ్యాస్, కరెంటు చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చేసారని కరెంటుకు బిల్లులే కాకుండా పిక్సుచార్జీలు కస్టమర్ చార్జీలు సర్‌చార్జీలు విద్యుత్ సుంకం సర్దుబాటు ఇలా రకరకాలుగా పేర్లుపెట్టి జనాన్ని పీల్చి పిప్పు చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు రద్దుచేయాలని రాష్ట్ర ప్రజల తరుపున జగన్ ప్రభుత్వానికి డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్, మండల కమిటీ సభ్యులు ఎంమహేష్, బిరాము, పిక్కిరమణ, కోడాకాశీ, గోసలస్వామి, మామిడినానాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంకుపాలెంలో ఉచిత కంటి వైద్యశిబిరం

చోడవరం, జూన్ 20, ప్రభాతవార్త



చోడవరం కమ్యూనిటి మరియు ప్రజా విరాళాలు ద్వారా అంకుపాలెం లో మంగళవారం విశాఖ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం మరియు ఆడవాళ్లకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో 300మందికి పైగా గ్రామ ప్రజలు వినియోగించుకున్నారు. వైద్యుల సూచన మేరకు మందులు, కళ్లజోడు, ప్రభుత్వ ఆరోగ్య బీమా ద్వారా ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించ బడతాయని తెలిపారు. వైద్య నిపుణులచే అవగాహన కల్పించారు. చోడవరం కమ్యూనిటి ఫౌండర్ రాజేష్ కొప్పాక మరియు బ్రదర్స్ నాగులపల్లి రాంబాబు, పొట్నూరు కిరణ్‌కుమార్, బొడ్డు వాసవి సునీల్, ఎంపీపీ దాడి కాసులమ్మ, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఏడువాక సత్యారావు, చోడవరం ఎస్ సూర్యనారాయణ, నక్కా రమణబాబు, బెజవాడ ప్రసాద్, అనపర్తి కోటేశ్వరరావు, విస్సారపు నరేంద్రకుమార్, మరియు గ్రామ పెద్దలు మూర్లోత్ ముత్యాలనాయుడు, నాగులపల్లి వినోద్, జనపరెడ్డి జగ్గారావు, శిబిరంలో సహాయ సహకారాలు అందించారు. ఎల్‌వీప్రసాద్ ఆసుపత్రి విశాఖ వారు సిబ్బంది కోఆర్డినేటర్ స్వాములు, ఫీల్డ్ ఆఫీసర్ వడ్డాది భూపతి, ఎస్.సంతోష్, నేత్ర వైద్యులు అప్పలరాజు, రోషిని, ఐ బ్యాంకు కార్నియా రికవరీ స్పెషలిస్ట్ కాత్యాయని ఎస్.ధనాజి పాల్గొన్నారు. సీయోన్ క్యాన్సర్ క్లీనిక్స్, విశాఖ వారు సిబ్బంది క్లస్టర్ హెచ్ సుబాష్, మేనేజ్మెంట్ సభ్యులు వీర య్య, టెక్నీషియన్ సరిత, దాఫిని, మార్కెటింగ్ డిపార్మెంట్ నాగ రాజు తదితరులు పాల్గొనా న్నరు.

## తేగాడలో అధికారులు ఇంటింటి సర్వే



కశింకోట, జూన్ 20 ప్రభాతవార్త

జగన న్న సురక్ష పైలట్ పదజకంలో భాగంగా తేగాడ సచివాలయం నందు మంగళవారం ఇంటింటి సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ డీ.టి సురేష్ నాయుడు,ఇన్చార్జి ఈ.ఓ.ఆర్.డీ రమేష్,తేగాడ గ్రామ సర్పంచ్ శ్రీమతి నీటిపల్లి ఈశ్వరమ్మ,ఎంపీటీసీ తుంపాల మంగతాయారు,పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ,సంధ్యారాణి,ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొనాడం జరిగింది.

## జెడ్డంగి లూధరన్ స్కూల్ మౌళిక సౌకర్యాలకు సర్పంచ్ విరాళం

రాజవొమ్మంగి, జూన్ 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న లూధరన్ ఎయిడెడ్ ప్రాధమిక పాఠశాలలో మౌళిక సౌకర్యాలను జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ తన వంతు సహాయంగా రూ.5వేలు విరాళంను ఉపాద్యాయులు శ్రీనివాస్‌కు అందించారు. స్కూల్ కు విద్యుత్ ఏర్పాటుపై సంబందిత అధికారులుతో మాట్లాడినట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రభుత్వం ద్వారా పాఠశాలకు వచ్చిన పుస్తకాలను సర్పంచ్ పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీనివాస్, ముంగారి పొన్నాలు, వలంటీరు చెక్కా మల్లిబాబు, తలారి లక్ష్మణ్, గిరిసీమయూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మేకలు గొర్రెలకు డీవార్మింగ్ వ్యాక్సిన్ ప్రారంభం

రాజవొమ్మంగి, జూన్ 20, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో మంగళవారం లాగరాయి పంచాయతీ సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి అద్యక్షతన పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ ఆద్వర్యంలో మేకలు, గొర్రెలు నత్తల వ్యాధులకు గురికాకుండా ముందస్తుగా డీవార్మింగ్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. మండల మంతా కలిపి మేకలు, గొర్రెలు 4,300 ఉన్నాయన్నారు. వచ్చే నెల 15 తేదీ నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, యంపిపి గోము వెంకటలక్ష్మి, వ్యవసాయశాఖ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, డా.తరుణ్‌కుమార్, సచివాలయ పశువైద్య సహాయకులు రాజు, వెంకట్ పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ వద్ద విత్తనాల పంపిణీ ప్రారంభం

రాజవొమ్మంగి, జూన్ 20, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద 21 తేదీ బుధవారం ఉదయం వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వ్యవసాయశాఖ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ కమిటీ వారి చేతులు మీదుగా జరుగనున్నట్లు ఏఓ పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. మండలంలో అన్ని ప్రాంతాలకు కలిపి 1,200 క్వింటాళ్ళ వరి విత్తనాలు అవసరం కాగా ఇంకా 120 క్వింటాళ్ళ రావాల్సి ఉందన్నారు. యంటియు..1064 రకం, యంటియు..1318 రకం, ఎన్ఎల్ఆర్..4449 రకం, యంటియు..1121 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సకాలంలో విత్తనాలు పొంది వరినారుమళ్ళ పెంపకానికి సిద్ధం కావాలన్నారు.

## పశువుల బీమాకు ప్రీమియంను చెల్లించి నమోదు చేసుకోండి : డా.సిహెచ్.తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, జూన్ 20, ప్రభాతవార్త



పశువుల భీమా ప్రీమియంను చెల్లించి మూడేళ్ళలోపు నష్టం జరిగితే లబ్ధి పొందవచ్చునని రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ తెలిపారు. పశువు వయస్సు రెండేళ్ళు దాటి ఉండాలన్నారు. తెలుపు జాతి పశువు భీమాకు రూ. 960లు, సాధారణరకం పశువుకి రూ.480లు, నల్లజాతిలో జాతి పశువుకి రూ.384లు, సాధారణ రకంకు రూ.192లు చెల్లించాలన్నారు. జాతి పశువుకి మరణం సంబవిస్తే రూ.30 వేలు, సాధారణ రకంరూ.15 వేలు నష్టపరిహారం చెల్లించడం జరుగు తుందన్నారు. నిబంధనల ప్రకారం తెలుపు రంగు రేషన్ కార్డు వారికి నిర్ణీత ధర ఉంటుందన్నారు. మండలంలో తెల్లజాతి ఏడు వేలు, నల్లజాతి 2వేల పశువులు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలను సంబందిత సచివాలయ పశువైద్య సహాయకులను సంప్రదించ వచ్చునని అన్నారు.

## ఎన్ఆర్ఎస్ పనుల్లో అంతా అవినీతే

### సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో వివిధగ్రామాల ప్రజలు ఆరోపణ



పాయకరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త

ఎన్ఆర్‌జిఎస్ పనుల్లో పలుగ్రామాల్లో అవినీతి జరిగిందంటూ గ్రామస్థులు సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో వెల్లడించారు. పాయకరావుపేట మండలంలో ఎన్ఆర్‌జిఎస్ వర్కులు ఏవిధంగా జరిగాయో సామాజిక తనిఖీ బృందం గ్రామ గ్రామాణ తిరిగి విచారించి నివేదికలు తయారుచేసిన విషయం తెలిసిందే. ఆయా గ్రామాల్లో తమ దృష్టికి వచ్చిన అవినీతి ఆరోపణలపై పాయకరావుపేట మండలంనకు సంభందించి స్థానిక మండల పరిషత్ ఆవరణలో జరిగిన సామాజిక తనిఖీ బృందం సమావేశంలో ఎన్ఆర్‌జిఎస్ ఏపిడిరోజారాణి, ఎంపీడీఓ సాంబశివరావు, ఎపిడి శ్రీనివాసరావు. సోషల్ ఆడిట్ విజిలెన్సు దివ్య, ఎస్ఆర్‌పి లక్ష్మణరావు, ఏపీవో హేమలత, ఎన్ఆర్‌జిఎస్ ఈసి వీరబాబు వీరంతా పాల్గొని సామాజిక తనిఖీ బృందం గ్రామాల వారీగా చెప్పిన అంశాలను పరిశీలించారు. ఈ సమావేశానికి హాజరైన శ్రీరామపురం గ్రామసర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఆర్‌జిఎస్ పనుల్లో జరిగిన అవినీతిపై ప్రతిసారి సమావేశంలో ప్రశ్నించినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులకు ఇంతనిర్లక్ష్యం తగదని సామాజిక అధికారుల బృందం సమావేశంలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. శ్రీరామపురం గ్రామంలో ఫీల్డు అసిస్టెంట్ అవినీతి పెరిగిపోయిందని నిభందనలకు విరుద్దంగా తనకు నచ్చినట్లు పని జరగకపోయినా జరిగినట్లు రికార్డులు సృష్టించి ఎన్ఆర్‌జిఎస్ సొమ్ము కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఎన్ఆర్‌జిఎస్ మేట్లను తన ఇష్టంవచ్చినట్లు తనకు అధికారం లేకపోయినప్పటికీ మార్చేస్తున్నట్లు ఆరోపించారు. పనిచేయనివారికి సైతం మస్తర్లువేసి వారిపేరుమీద డబ్బుకాజేస్తున్నట్లు అదేవిధంగా జాబ్‌కార్డుహోల్డర్ కానివారికి పనికల్పిస్తున్నట్లు ఫీల్డు అసిస్టెంట్‌పట్ల సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ ఆరోపించారు. అదేవిధంగా వెంకటపతిరాజు చెరువులో పంచాయితీ తీర్మానానికి విరుద్దంగా ఫిష్‌ట్యాంకుల నిర్మాణం చేపట్టి చెరువుమీద ఉన్న రైతుల సాగుకు ఇబ్బందిపడేవిధంగా వ్యవహరించారని సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ ఆరోపించారు. శ్రీరామ పురంలో ఎన్ఆర్‌జిఎస్ పనులు చేపట్టిన వాళ్ళల్లో కొంతమంది సంతకం వచ్చిన వాళ్లు కూడా ఉన్నారని అందరితో వేలిముద్ర వేయించి పనులకు రానివాళ్ళను వచ్చిన వాళ్ళుగా చూపించి లక్షల రూపాయలు సొమ్ము ఫీల్డుఅసిస్టెంటు స్వాహా చేసినట్లు సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ అధికారుల ఎదుట ప్రత్యక్షంగా ఆరోపించారు. సర్పంచ్ కృష్ణ ప్రసాద్ చెప్పిన మాటలు అవాస్తవాలని శ్రీరామపురం ఫీల్డుఅసిస్టెంటు ఆరోపిస్తున్న నేపధ్యంలో సర్పంచ్ వర్గీయులు అలాగే ఫీల్డు అసిస్టెంటుకు మద్దత్తుగా వచ్చిన కొంతమంది వర్గీయులు ఒక్కసారిగా సామాజిక తనిఖీ అధికారుల బృందంముందు గుమిగూడి అరుపులు కేకలు వేయడంతో పోలీసులు వచ్చి పరిస్థితిని సద్దుమణిగించారు. అదేవిధంగా మండలంలోని అరట్లకోట గ్రామంలో కూడా నిభందనలకు విరుద్దంగా ఎన్ఆర్‌జిఎస్ పనులు జరుగుతున్నాయని సర్పంచ్ అప్పలనర్స ఆరోపించారు. కొంతమంది పనికిరాకుండానే పనికి వచ్చినట్లు మస్తర్లువేసి ఫీల్డు అసిస్టెంటు కొంతమంది బినామీలు ప్రభుత్వ ధనం కాస్తున్నట్లు ఆరోపించారు.

## చనిపోయిన వ్యక్తిపేరిట ఉపాధి సొమ్ములు స్వాహా

### అవాక్కయిన అధికారులు - మేట్ నిర్వాహకంపై ఫిర్యాదు

పాయకరావుపేట రూరల్. జూన్ 20 ప్రభాతవార్త



చనిపోయిన వ్యక్తి ఉపాధిహామీపధకం పనుల్లో మస్తరువేసి సొమ్ములు తీసుకున్నట్లు చిత్రీకరించిన మేట్ నిర్వాహకంపై ఆరోపిస్తూ సామాజిక తనిఖీబృందం ప్రజావేదికలో కుమారపురం గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. చనిపోయిన వరహాల రెడ్డిపేరిట ఉపాధిహామీ పధకం పనులు చేసినట్లుగా జాబితాలో రూపొందించిన మేట్ కొండెల రాం ప్రసాద్‌పై ప్రజావేదికలో నిర్వ హణాధికారి ఎన్ఆర్‌జిఎస్ ఏపిడిరోజారాణికి పిర్యాదుచేసారు. చనిపోయిన వ్యక్తి మస్తరువేసి సొమ్ములు తీసుకోవడమేంటంటూ అధికారులు అవాక్కయ్యారు. ఈ విషయంపై మేట్ రాంప్రసాద్‌ను అధికారులు ప్రశ్నించారు.

### తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.88/2023/జిఎ/యుఎల్‌సి/తేది.28.04.2023 - 20032/2018

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు సిఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్, కేరాఫ్ : చెర్లో కోటారెడ్డి, తండ్రి : రాధాకృష్ణా రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన అపార్ట్‌మెంట్ లోని ఫ్లాట్స్‌కు (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ఫ్లాట్ నెం.లు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-203 | 71/2డి2బి | 45.00 చదరపు గజములు |

పైన తెలిపిన ఫ్లాట్స్‌కు 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

### తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.83/2023/జిఎ/యుఎల్‌సి/తేది.28.04.2023 - 20027/2018

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు సిఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్, కేరాఫ్ : చెర్లో కోటారెడ్డి, తండ్రి : రాధాకృష్ణా రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన అపార్ట్‌మెంట్ లోని ఫ్లాట్స్‌కు (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ఫ్లాట్ నెం.లు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | ఫ్లాట్ నెం. టిఎఫ్-403 | 71/2డి2బి | 45.00 చదరపు గజములు |

కులము, మతము, పేద, ధనిక తేడా లేకుండా ఆరోగ్యం కోసం అందరు ఆచరించదగినదే యోగా. ఇది శరీరానికి ఓ చక్కటి వ్యాయామం. మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవటం కోసం కొంత సమయాన్ని వెచ్చించలేని స్తితికి వెళ్ళిపోయాడు. ఈ పరిస్థితి గురించి ఆలోచిస్తే కొంత ఆందోళన కలుగకమానదు. ఈ నేపథ్యంలో నేడు నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండ వ్యాయామ కళాశాలలు (జిమ్ములు) పుట్టకొస్తున్నాయి. వీటన్నింటిలో కన్న యోగా (వ్యాయామం) మనిషికి ఖర్చు లేకుండా మంచి ఆరోగ్యాన్ని సమకూర్చే సాధన. మనిషి తన దిన చర్యలో ప్రతీ రోజు క్రమం తప్పకుండా రోజు ఉదయాన్నే 45. నిమిషాలకు తగ్గకుండా సాధన చేస్తే అది మంచి ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఈ విషయం అనేక పరిశోధనల్లోను వెల్లడైంది. అనారోగ్యానికి గురైన తరువాత యోగా (వ్యాయామం) చేయటం కన్న, ఆరోగ్యంగా ఉన్నప్పుడే దాన్ని సాధన చేస్తే, పరిపూర్ణవంతమైన ఆరోగ్యం మన సొంతమవుతుంది. యోగా (వ్యాయామం) చేసేవారు ఇతరులకన్న ఆరోగ్యంగా, హుషారుగా ఉండటమే కాకుండా ప్రశాంతవంతంగా, ఎక్కువ కాలం జీవించగలుగుతారని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగా (వ్యాయామం)కు మంచి గుర్తింపు వచ్చింది. కోట్లాది మంది ప్రజలు యోగా (వ్యాయామం) చేస్తూ చక్కనైన శరీర ఆకర్షణతో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**యోగా (వ్యాయామం)ను అభ్యసిస్తే శరీరంలో అనేక మార్పులు........**

యోగా (వ్యాయామం)ను అనుసరించే వారిలో అనేక సత్ఫలితాలు కనిపిస్తాయి. ముఖ్యంగా పంచేంద్రియాలు ఉత్తేజంగా పనిచేస్తాయి. శరీర రుగ్మాతలు, దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరనీయకుండా ప్రశాంతంగా జీవించవచ్చు. రక్త ప్రసరణ మంచిగా జరుగుతుంది. ఫలితంగా రక్తపోటు, మధుమేహం లాంటివి దరిచేరే అవకాశం ఉండదు. ముఖ్యంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. మానసిక వత్తిడి దరిచేరదు. వ్యాది నిరోదక శక్తి పెరుగుతుంది.

**యోగా (వ్యాయామం) ఎలా చేయాలి, నియమాలేంటి........**

యోగా (వ్యాయామం) ఉదయాన్నే కాల కృత్యాలు ముగించుకొని, నేలపై దుప్పటి లేదా పట్టా వేసుకొని ఖాళి కడుపుతో, సూర్యోదయానికి ముందర చేయాలి. శరీరంపై తెల్లని, వదులైన దుస్తులను ధరించాలి. యోగా (వ్యాయామం) చేసేవారు క్రమం తప్పకుండా మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి. మితిమీరిన ఆహారం తీసుకోరాదు. దుమాపానం, మద్యపానం, ఖైని, గుట్కా, తంబాకు ఇతరాత్ర చెడు అలువాట్లకు దూరంగా ఉండాలి. యోగా (వ్యాయామం) నేర్చుకోవటానికి పెద్దగా ఖర్చు పెట్టనవసరం లేదు. అనుభవజ్ఞులైన గురువులవద్ద కొద్ది రోజులపాటు శిక్షణ తీసుకొని ఇంటి వద్దనే సాధన చేయవచ్చు.

**యోగా కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందిలా........**

ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో యోగా దినోత్సవం కోసం భారతదేశం పెట్టిన తీర్మానాన్ని 2014 డిసెంబర్ 11వ తేదిన ఆమోదించింది. సూర్యుడు భూమధ్యరేఖకు దూరంగా వెళ్ళే జూన్ 21న ఐక్య రాజ్యసమితి ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించింది. 21 జూన్ 2015 నుండి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠక దేవుళ్ళకోసం ప్రభాతవార్త అందిస్తుంది. ఈ ప్రత్యేక కథనం. యోగా (వ్యాయామం) చేయండి.! ఆరోగ్యంగా జీవించండి..! యోగా (వ్యాయామాన్ని) ప్రోత్సహిద్దాం...! ప్రజా ఆరోగ్యానికి పాటు పడదాం...!

# పెరిగిన కూరగాయల ధరలతో వినియోగదారుల ఇక్కట్లు

యలమంచిలి, జూన్20, ప్రభాతవార్త

కూరగాయల ధరలు పెరగడంతో సామాన్యుడు కొనే పరిస్థితి లేదు గత కొద్ది రోజులుగా ఎండలో విపరీతంగా పెరగడంతో కూరగాయలు దిగుబడి లేక రేట్లు అమాంతంగా పెంచడంతో కొనే విని యోగ దారులు లేక కూరగాయల మార్కెట్ వెలవెలలాడుతుంది. ధరలు ఒకేసారి అమాంతంగా పెరగడం పట్ల సామాన్యుడు మధ్యతరగతి వారు కొనలేని పరిస్థితి నెలకొందని పలువురు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. రైతు బజార్లు లేకపోవడంతో ఇక్కడ మధ్యవర్తులు రైతుల దగ్గర నుంచి కూరగాయలు తక్కువ మొత్తంలో కొని షాపుల ద్వారా రేట్లు పెంచి అమ్మడం పట్ల వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన రైతుకి గిట్టుబాటు ధర లేకపోవడం మధ్యవర్తులు లాభసాటి పొందడం ఎంతవరకు సమంజసం అని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా రైతు బజార్ ద్వారా కూరగాయలను విక్రయాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ద్విచక్ర వాహనాల వరుస చోరీలు
## పోలీసులు దృష్టిసారించాలని కోరుతున్న ప్రజలు

యలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త

పట్టణంలో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీ జరుగుతున్న దృష్టి సారించాలని పట్టణ పోలీసులను ప్రజలు కోరుకుంటున్నారు. యలమంచిలి పట్టణంలో ఈ మధ్యకాలంలోనే ద్విచక్ర వాహనాల చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇంటి ఆవరణలో రాత్రులు ద్విచక్ర వాహనాలను పెట్టాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది యలమంచిలి పట్టణంలో సోమవారం రాత్రి ఇంటి ముందు పార్కింగ్ పెట్టుకున్న ద్విచక్ర వాహనం ఉదయం లేచేసరికి లేకపోవడంతో ద్విచక్ర వాహన యజమాని ఐబీబోమ్మోటూ పట్టణమంతా వాహనం కోసం వెతకడం ప్రారంభించారు. ఇదే క్రమంలో పట్టణం వీధిలో ఒక ద్విచక్ర వాహనం కనబడకపోవడంతో ఆ వాహన యజమాని యలమంచిలి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ గాలించుగా సెంట్ మేరీ స్కూల్ సమీపంలో తుప్పల్లో వాహనం ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా పట్టణ పోలీసులు రాత్రి సమయాల్లో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# గడపగడపకి మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమం



యలమంచిలి, జూన్ 20, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ గడపగడపకి మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమం ఈనెల 23న అచ్యుతాపురం మండల ఎంపీడీవో ఆఫీస్ గ్రౌండ్లో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ఆధ్వర్యంలో వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు యలమంచిలి ఎంపీపీ బోదుపు గోవింద్ తెలిపారు. నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, ఎలమంచిలి పట్టణ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు దొర, శ్రీనాథ్, సీనియర్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వేంపాడులో యోగా పోటీలు



నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ, విశాఖతరంగిణి ఆధ్వర్యంలో బాల, బాలికలకు, మహిళలకు యోగా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేంపాడు హైస్కూల్ హెచ్ఎం నర్సింగరావు ఈ పోటీలను ప్రారంభించారు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా వేంపాడు హైస్కూల్ పీడీ రామ్మూర్తి, గ్రామ టీచర్ దవలసింగి రాంబాబు వ్యవహరించారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగా టీచర్ కె.పార్వతీదేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. పోటీల్లో గెలుపొందిన వారికి యోగా డే సందర్భంగా బుధవారం బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని చెప్పారు. విశాఖతరంగిణి ప్రతినిధులు సుజాత, పద్మావతి, కె.కృష్ణమూర్తిరాజు పాల్గొన్నారు.

# విజయసాయి రెడ్డిని కలిసిన వైకాపా నేతవీసం
## ఆయన దృష్టికి పలు సమస్యలు -పరిష్కారానికి హామీ

నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజ యసాయిరెడ్డిని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ మౌలిక వసతుల ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా విజయవాడ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఆ సమయంలో నక్కపల్లి మండలానికి సంబంధిం చిన పలు సమస్య లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి స్థాయిలో మండలానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల కు నిధులు కేటాయించే విషయమై కృషి చేస్తానని, సమస్యలు పరిష్కారం చేసే దిశలో ముందడుగు వేద్దామని రామకృష్ణకు ఆయన చెప్పారు. రామకృష్ణ మంగళవారం డైరెక్టర్గా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలుసుకున్న విజయసాయి రెడ్డి రామకృష్ణ అభినందించారు. రామకృష్ణతోపాటు విద్యార్థి విభాగపు జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, చందన నాడ ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, వైకాపా నాయకులు రోకళ్ళ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# చిన్నకూర్మం మోదమాంబ పండుగకు పైలా విరాళం



మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

మాడుగుల మండలం తాటిపర్తి పంచాయితీ చినకూర్మనాథపురం గ్రామంలో మంగళవారం గ్రామదేవత శ్రీ మోదమాంబ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి స్థానిక నాయకులతో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని పేద ప్రసాద స్వీకరిం చారు. పండుగ నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కమిటీ వారు పైలాను సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రసాద్కి గ్రామంలో నెలకొన్న సమస్యలును విన్నపించారు. సొంత అంగన్వాడీ భవనం,కమ్యూనిటీ హాలు, డ్రైనేజి సమస్యలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే త్వరితిగతిన సమస్యలను పరిస్కరిస్తామని తెలిపారు. అల్లంగి శంకర్రావు, వంతల అప్పారావు, అన్నంగి సత్యనారాయణ (శ్రీను), మహిళలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నక్కపల్లి కేజీబీవీని అభినందించిన ముఖ్యమంత్రి...ఇంటర్ విద్యార్థి పావనికి ప్రశంసలు




నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

నక్కపల్లి కేజీబీవీ పాఠశాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఈ కళాశాలలో చదువుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో 976 మార్కులు సాధించిన విద్యార్థిని పావని కి మంగళవారం ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రం, లక్ష రూపాయలు చెక్కు, మెడల్స్ ఆయన చేతుల మీదుగా అందుకున్నారు. ఆ సమయంలో ఆ పేద విద్యార్థిని పావని ఆర్థిక పరిస్థితులు బట్టి ఉన్నత చదువులు చదువుకోలేని పరిస్థితులను ప్రిన్సిపాల్ త్రివేణి ముఖ్యమంత్రి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆమె చదువుకునేందుకు సంబంధించిన ఏర్పాట్లు విషయమై అధికారులు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది. బైపిసి చదివిన పావని నియోజకవర్గ స్థాయిలోని 15000, జిల్లా స్థాయిలోని 50000, రాష్ట్రస్థాయిలోని లక్ష రూపాయలు అందుకోవడం మా కళాశాలకు ఎంతో గుర్తింపు తెచ్చిందని ప్రిన్సిపాల్ త్రివేణి స్థానిక విలేకరులకు తెలిపారు. నక్కపల్లి కేజీబీవీ పాఠశాలకు ముఖ్యమంత్రి ద్వారా ఒక గుర్తింపు లభించడం ఆ గుర్తింపు మా ఉపాధ్యాయులందరికీ దక్కడం మర్చిపోలేని విషయమని అన్నారు. ముందుగా ముఖ్యమంత్రి ప్రిన్సిపాల్ త్రివేణి అభినందించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని నేరుగా కలుసుకోవడం నా జీవితంలో మర్చిపోలేని రోజు అని, విద్యార్థిని పావని సంతోషంతో చెప్పారు. నా విజయం వెనక మా కుటుంబ సభ్యులు కళాశాల ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని ఈ గుర్తింపు అందరిది అని పావని అన్నారు.

# గడపగడప ద్వారా సమస్యలు పరిష్కారం : విప్ కరణం ధర్మశ్రీ



చోడవరం, జూన్ 20, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గ పరిధిలో గల రావికమతం మండలం జెడ్ కొత్తపట్నం సచివాలయం పరిధిలో గల గంపవానిపాలెం గ్రామంలో మంగళ వారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని ప్రతి గడప గడపలో అక్కడ వాళ్లకు ఉన్న సమస్యలు తెలుసు కొని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. అలాగే ప్రతి కుటుంబానికి గడిచిన నాలుగేళ్ల కాలంలో ఎంత లబ్ధి పొందిందో వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అయన చెప్పారు. ఆయా గ్రామాలకు సంక్షేమ అభివృద్ధి పేరుతో మంజూరైన నిధుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటా....
## ప్రమాణస్వీకారంలో వైకాపా నేత వీసం

నక్కపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

ఏ నమ్మకంతో అయితే కీలకమైన పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్గా ముఖ్యమంత్రి జగనన్న నియమించారో ఆ విధంగా న్యాయం చేస్తానని డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన వీసం రామకృష్ణ అన్నారు. విజయవాడ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో కార్యదర్శి శ్రీధర్ ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. అనంతరం కమిషనర్ శ్రీధర్, తోటి బోర్డు సభ్యులు రామకృష్ణను సత్కరించారు. ఇది ఇలా ఉండగా చెందిన పార్టీ నాయకులు కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు, రోకలి శ్రీనివాసరావులు కలిసి రామకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

# ప్రారంభమైన జగన్నాధుని రథయాత్ర



మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలు మంగళవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 29వ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయంలో నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు సుభద్ర బలబద్రుడు సహిత శ్రీ జగన్నాథ స్వామివారిని రథంలో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. వందలాది మంది భక్తులు ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు ఈ రథయాత్రలో పాల్గొని రథం లాగేందుకు పోటీపడ్డారు. మాడుగులతో పాటు కేజేపురం వీరనారాయణ గ్రామాల్లో గల స్వామివారి భక్తులు కూడా పెద్ద ఎత్తున హాజరై పాటలు పాడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా రథయాత్రలో పాల్గొన్నారు. యాత్ర అనంతరం స్వామివారిని గవర వీధి శివారులో గల ఇంద్రద్యుమనం వద్ద కోలువుంచారు. పది రోజులు పాటు స్వామి వారు దశావతారంలో భక్తులకు దర్శనమిస్తారు తిరిగి ఈనెల 29న మారు రథయాత్రలో ఆలయానికి చేరుకుంటారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యావ్యవస్థ కంటే ఉత్తమంగా ప్రభుత్వ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాము : జెడ్పీటీసీ అనురాధ

మాడుగుల, జూన్20, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే కాకుండా విద్యార్థుల జీవితాల్లో కూడా నాడు నేడు అనే విధంగా మార్పు తెచ్చిన నేత సీఎం జగన్ మోహన్ రెడ్డి అని కె.కోటపాడు జెడ్పీటీసీ అనురాధ అన్నారు. మంగళవారం సాయంత్రం చౌడువాడలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆమె పాల్గొని, పదవ తరగతి లలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులను సత్కరించి నగదు, మెడల్, సర్టిఫికేట్, జ్ఞాపికలు, అందజేసి సత్కరించారు. అంతరం విద్యా కానుక కిట్లును విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయులు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



చోడవరం, జూన్ 20, ప్రభాతవార్త

చోడవరం కమ్యూనిటీ గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం అంకపాలెం రామాలయం వద్ద నిర్వహిం చిన ఉచిత నేత్ర వైద్య శిబిరం, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్కి విశేష స్పందన లభించింది. సుమారు 300 మంది రోగులు హాజరై తనిఖీలు నిర్వహించు కున్నారు. ప్రజా విరాళాలతో నిర్వహించిన ఈ శిబిరంలో అవసరమైన నేత్ర రోగులకు శాస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సిడివిఎం కమ్యూనిటీ ఉచిత క్యాంప్ ద్వారా సుమారుగా 300కి వైద్యం అందించడం జరిగింది. ఈ శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి చోడవరం కమ్యూనిటీ క్లబ్ తరఫున ఫౌండర్ కొప్పాక రాజేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశాఖకు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ, సీయోను కాన్సర్ క్లినిక్ వారు సహకారం అందించారు. గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాంబాబు పెద్దలు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోసమాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి బూడీ



మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

మాడుగుల మండలం జమాదేవి పేట గ్రామంలో మంగళవారం గ్రామదేవత శ్రీ గోసమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మూడు ముత్యాల నాయుడు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే ఎంపీపీ బి.రామధర్మజ, జడ్పిటిసి కే రమణమ్మ, మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారామ్, మాడుగుల సర్పంచి కళావతి తదితరులు కూడా అమ్మవారిని దర్శించుకోగా కమిటీ వారు మంత్రితో పాటు అతిధులందరినీ సాలువులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన ఆన్లైన్ ప్రవేశాలు



మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

మాడుగులప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ ప్రవేశాలు ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి.ఎస్.ఎస్.శాస్త్రి మంగళవారం తెలియజేశారు. ఈ కళాశాలలో బీఏ, బీ.కాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్ని సబ్జెక్టులను బోధించడానికి అధ్యాపకులు కళాశాలలో ఉన్నారని ఆయన తెలిపారు. కళాశాలలో డిగ్రీ విద్యతో పాటు కంప్యూటర్స్, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడుతోందన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు కళాశాల కార్యాలయంలో నెలకొల్పబడిన హెల్ప్ డెస్క్ నందు సంప్రదించాలన్నారు. ఆన్లైన్అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 24 వరకు రిజిస్ట్రేషన్26 నుండి 30 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, జూలై 3వ తేదీన సీట్ల కేటాయింపు, జూలై 4 నుంచి మొదటి సంవత్సరం డిగ్రీ తరగతులు ప్రారంభం అవుతాయనీ చెప్పారు. మరిన్ని వివరాలకు 9985 670 292, 8500 95593, 9494 569121, 7981225466 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# భారత దేశం ప్రపంచానికి అందించిన వరం యోగ
## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త

భారతదేశ ప్రాచీన సంస్కృతి వెలకట్టలేని వరం అయిన యోగా ఇప్పుడు ప్రపంచ సంస్కృతిగా పేరు గాంచింది. ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని యోగ గురించి పలు విషయాలు ఈ సందర్భంగా తెలుసుకుందాం. ప్రపంచ యోగ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదనకు వెనువెంటనే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించాలని 193 సభ్య దేశాలకు గాను 177 దేశాలు ఏకగ్రీవంగా ఓటేశాయి. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ 21 జూన్ 2015ను అంతర్జాతీయ యోగా దినం లేదా ప్రపంచ యోగా దినంగా నిర్ణయించిన క్షణం భారతదేశ చరిత్రలో మరిచిపోలేని క్షణం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు యోగా ప్రయోజనాలను పొందడానికి ప్రపంచ యోగా దినాన్ని ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఆధునిక జీవనశైలి కారణంగా మనిషి తనపై తాను నియంత్రణ కోల్పోయాడు. అది శారీరకంగా కావచ్చు లేదా భావోద్వేగ పరంగానూ కావచ్చు. వ్యాయామం లేకపోవడంతో శరీరం రోగాల కుప్పగా మారుతోంది. ఊబకాయ సమస్య ప్రపంచం మొత్తానికి సవాల్ విసురుతోంది. భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేకపోవడం వల్ల మనిషి స్థాయి దిగజారుతోంది. అంతర్ శక్తిని గుర్తించలేకపోవడంతో పోటీలో వెనుకబడిపోతున్నాడు. తనపై తాను నమ్మకం కోల్పోతున్నాడు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారమే యోగా. ఎందుకంటే యోగా చేయడం ద్వారా శరీరాన్ని, మనసును, భావోద్వేగాలను, అంతర్ శక్తిని ఏకీకృతం చేయవచ్చు. తద్వారా అత్యుత్తమ ఫలితాలను రాబట్టవచ్చు. యోగాను 5,000 సంవత్సరాల పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసంగా భావిస్తారు. యోగా చరిత్ర ప్రాచీనమైంది. సింధు నాగరికత కాలం నాటికీ యోగా ఆచరణలో ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. పూర్వం హిమాలయాల్లో తపస్సు చేసుకునే మహర్షులు శారీరక ధారుఢ్యం కోసం అనేక రకాల ఆసనాలు వేసేవారు. పతాంజలి అనే రుషిని యోగా పితామహులుగా పరిగణిస్తున్నారు. ఈయన సుమారు క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో భారతదేశంలో నివసించినట్లు భావిస్తున్నారు. ఆయన యోగా సూత్రాలు అనే పుస్తకాన్ని రచించారు. దీనిలో యోగా, చైతన్యం, మానవ పరిస్థితుల సూక్తులను పేర్కొన్నారు. యోగా అనేది కేవలం హిందూ మతానికి సంబంధించిన అంశమని ఇతర మతాలకు చెందినవారిలో అపోహలున్నాయి. కానీ మతాలు ఏర్పడకముందే యోగా పుట్టింది. బౌద్ధంలో, జైన, ఇస్లాం సమాజాల్లోనూ యోగాసనాలు ఉన్నాయి. 11వ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించి, 16 ఏళ్లు గడిపిన అల్ బెరూనీ సంస్కృత గ్రంథాలతో పాటు పతంజలి యోగసూత్రాలను కూడా పర్షియన్లోకి అనువదించాడు. కానీ సున్నీ శాఖలో యోగాసనాల పట్ల వ్యతిరేకత ఉంది. కానీ యోగా అనేది ఓ మంచి అలవాటు. మంచి ఎక్కడున్నా గ్రహించడంలో తప్పేముంది! గతేడాది తొలిసారిగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా డేలో 47 ముస్లిం దేశాలు కూడా పాల్గొనడం ఆహ్వానించదగ్గ పరిణామం. యోగా అనే పదం సంస్కృతంలో ఐక్యం కావడం, చేరడం అనే అర్థం ఇచ్చే యుజ్ అనే పదం నుండి పుట్టింది. ఆధ్యాత్మిక పదావళిలో, ఐక్యం అనే పదం స్వీయ జాగృతి, సార్వజనిక జాగృతి సమ్మేళనాన్ని సూచిస్తుంది. ఆచరణ పదావళిలో, యోగా అంటే ఆసనాల (భంగిమ), ప్రాణాయామ (శ్వాస సంబంధిత ప్రక్రియలు), ధ్యాన అభ్యాసాల ద్వారా మనస్సు, శరీరం, మనోభావాల సంతులనాన్ని సాధించడమే. చాలామంది యోగాను భౌతిక వ్యాయామం లేదా శ్వాస సంబంధిత వ్యాయామ విద్యలు లేదా అతీత శక్తుల ప్రదర్శనగా భావిస్తారు. కాని అది నిజం కాదు. యోగా అంటే ఒక జీవన మార్గం, ఆరోగ్యం, శ్రేయస్సు కోసం అవిభాజ్యతత్వ విధానం, మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి సహాయపడే ఒక మార్గం. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. డయాబెటిస్తో బాధపడేవారు రోజూ యోగా చేయడం ద్వారా బ్లడ్ షుగర్ను అదుపులో పెట్టుకోవచ్చు. యోగా రోగనిరోధక శక్తిని పెంచుతుందని యూనివర్సిటీ ఆఫ్ మియామీ పరిశోధకుల పరిశీలనలో వెల్లడ్కెంది. వెన్నెముక సమస్యలకు యోగాతో చెక్ పెట్టవచ్చు, బీపీ, ఆర్థరైటిస్ వంటి సమస్యలతోపాటు క్యాన్సర్ లాంటి మహమ్మారిని ఎదుర్కోవడంలో సైతం యోగా ఉపయోగపడుతోందని తేలింది. ఆసనాలు వేయడం, ప్రాణాయామం, ధ్యానం చేయడాన్ని రోజువారీ జీవితంలో భాగం చేస్తే కొద్దిపాటి ఆరోగ్య సమస్యలు మనకు దూరమవుతాయంటే అతిశయోక్తి కాదు.

**విద్య :** యోగా అనేది పిల్లల్లో ప్రశాంతతను పెంచుతుంది. ఏకాగ్రత, జ్ఞాపక శక్తి, ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరుస్తుంది. అనుకూల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కనుక, పలు పాఠశాలలు, విద్యా సంస్థలు వాటి సాధారణ విద్యా బోధన ప్రణాళికల్లో భాగంగా యోగాను కూడా చేర్చారు.

**ఆరోగ్యం:** యోగా అనేది బాగా ప్రజాదరణ పొందిన అవిభాజతత్వ, రుజువైన మనోశారీరక మందు. పలు ఆస్పత్రుల్లో యోగాను ప్రారంభించారు. వైద్యులు వారి రోగులకు యోగాను సిఫార్సు చేస్తున్నారు.

**పోరాట ఒత్తిడి :** ఆధునిక జీవితం వ్యక్తుల మనుగడ నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేసే పలు ఒత్తుళ్లుఆతురతలతో నిండిపోయింది. వ్యక్తులు దైనందిన ఒత్తుళ్లను అధిగమించడానికి పరిష్కారాలను శోధిస్తున్నారు. యోగా అనేది ఈ వ్యక్తుల ఉపశమనంగా చెప్పవచ్చు.

**ఒక ప్రతిక్రియ :** నేటి ప్రపంచంలో విభజన, పోటీ, భౌతికవాదం అనే అంశాలు రాజ్యమేలుతున్నాయి. యోగా అనేది ఈ మూడు అంశాలకు ఒక ప్రతిక్రియగా చెప్పవచ్చు. ఇది సార్వజనిక అవగాహన (అఖండత్వం)ను నేర్పుతుంది. కనుక ఒకరితో ఒకరు ప్రేమగా ప్రవర్తించగలరు. ఈ సందర్భంగా సామాజిక వేత్త పి.రామకృష్ణ మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి యోగా ఎంత అవసరమని చెప్పారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి సంపద ఉండదని అది పూర్తిస్థాయిలో అందుకోవాలంటే నిత్యం యోగా సాధన ఎంత అవసరమన్నారు. ఇక నుంచి అయినా సరే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని కోరుతున్నారు.

# నేడు చోడవరంలో యోగా దినోత్సవ వేడుకలు

చోడవరం, జూన్ 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం పరిశీలించుకుని బుధవారము చోడవరం వాసవి క్లబ్, వనిత క్లబ్, చోడవరం పతాంజలి యోగ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో చోడవరం ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో పతాంజలి యోగ కేంద్రం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్టు నిర్వాహక ప్రతినిధులు మంగళవారం తెలిపారు. అదే రోజు జిల్లా గవర్నర్ పులవర్తి సత్య వరహాల రావు అధికారిక సందర్శన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ రక్తదాన శిబిరం లోన్వాసవి క్లబ్ సభ్యులు కూడా రక్త దానము చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని విజ్ఞప్తి చేశారు.

# నీట్ పరీక్షలో రాణించిన నవోదయ విద్యార్థినులు




పీఎం పాలెం, జూన్ 20, ప్రభాతవార్త

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయ, విద్యార్థినులు దారపు రెడ్డి సాయి వర్షిత, రొంగలి అలేఖ్యశ్రీలు నీట్ పరీక్షలో రాణించి మంచి రాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలియజేశారు. దారపురెడ్డి సాయివర్షిత 720 మార్కులకు 585 మార్కులు పొంది 17101(కేటగిరీ రాంకు) పొందగా, రొంగలి అలేఖ్యశ్రీ 505 మార్కులతో 47714(కేటగిరి రాంకు)ను పొంది ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందే అవకాశం సాధించడం అభినంద నీయమని ప్రిన్సిపాల్ కే.సంజయ్ అన్నారు. వీరిద్దరూ కొమ్మాది నవోదయ లోనే పన్నెండవ తరగతి ఫలితాలలో టాపర్స్గా నిలవడమే కాకుండా, నీట్ పరీక్షలలో సైతం ఉత్తమ ఫలితాలను సాధించినందుకు విద్యార్థులను, కెమిస్ట్రీ, బయాలజీ,ఫిజిక్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామ స్వరాజ్యం దిశగా సంక్షేమ పాలన
## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జూన్20,ప్రభాతవార్త

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దశగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ పాలన సాగుతోందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో అర్హత ఒక్కటే ప్రామాణికంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా ఈ ప్రభుత్వం నిలుస్తోందని ఆమె చెప్పారు. జి.మాడుగుల మండలం వంతల గ్రామ సచివాలయం పరిధిలోని చింతగొంది, గత్రాయి, సిరిపురం గ్రామాలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 98 గడపలను శాసన సభ్యులు సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదుర్కొం టున్నటు వంటి సమస్యలపై భాగ్యలక్ష్మి ఆరా తీశారు. అర్హత ఉండి కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందని వారు ఉంటే వారు ఏ విధంగా సంక్షేమ పథకాల పొందాలన్న దానిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకూ తిరుగుతున్న క్రమంలో నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పదవులకు పరిమితం కాకూడదు వారు సేవకులుగానే ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావించినట్టుగానే తామంతా పనిచేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజాక్షేత్రంలో ప్రతి సమస్యను తెలుసుకోవడం వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలతో నిత్యం మమేకం అయ్యేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగిలిన పార్టీల వారు కూడా వైఎస్సార్సీపీకి మద్దతు తెలిపే వారి సంఖ్య క్రమేణా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, వైస్ ఎంపీపీ కే సత్యనారాయణ, గెమ్మెలి సర్పంచ్ ఎస్ కొండబాబు, లువ్వాసింగి ఎంపిటిసి జి.సన్యాసి దొర, సచివాలయం కన్వీనర్ పి.మహేష్ బాబు, పి.రమణమూర్తి, గృహసారధులు మాధవి రాణి, సింహాచలం, వార్డు మెంబర్ వంగల రాజులమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వి. బాలకృష్ణ, కే. వెంకటేష్ పడాల్, ఐ రాంబాబు, టి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు

### వివిధ శాఖల పనితీరుపై సమీక్ష -మాడుగుల మండల సమావేశం

మాడుగుల, జూన్ 20, ప్రభాతవార్త



మూడు మాసాలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మాడుగుల ఎంపిపి వి.రామధర్మజ స్పష్టం చేశారు. ఇక నుంచి అయినా సరే అధికారులు పూర్తిస్థాయిలో సమావేశాలకు హాజరు కావాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో తొలిత అధికారుల హాజరును పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు గైర్హాజరుపై మండిపడ్డ ఆయన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. హాజరైన అధికారులు, తహసిల్దార్ విజ్ఞప్తి మేరకు సమావేశాన్ని యథా ప్రకారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాడుగులలో గల డిగ్రీ కళాశాలను బాలికల వసతి గృహంలోకి మార్పు చేయడం జరిగిందని ఇకనుంచి రెండు పూటలా కళాశాల జరుగుతుందని కాబట్టి మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు తమ గ్రామంలో గల డిగ్రీ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యే అని అన్ని కోర్సులతోపాటు కావలసిన అధ్యాపక సిబ్బంది అందుబాటులో ఉన్నారని చెప్పారు. విద్యార్థులకు డిగ్రీలతోపాటు ఇతర శిక్షణలు కూడా అందజేసి అవసరమైతే ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాము. కాబట్టి అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా సహకరించాలని కోరారు. అనంతరం వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే విత్తనాలు, పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మొత్తం 1322 క్వింటాళ్లు పచ్చిరొట్ట ఎరువులు, 780 టన్నులు వివిధ రకాల వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత మూడు మాసాలలో మాడుగుల మండలంలో 965 కుటుంబాలకు 3 లక్షల 69 వేల 99 పని దినాలు కల్పించడం ద్వారా 10 కోట్ల 78 లక్షల రూపాయలు కూలి రూపంలో చెల్లించినట్టు ఏపీవో వరహాల బాబు చెప్పారు. అయితే జంగిల్ క్లియరెన్స్ ని కూడా ఉపాధి పథకంలో చేర్చాలని హాలో సభ్యులు కోరారు. ఎంపీపీ ధర్మజా మాట్లాడుతూ మాడుగుల కేంద్రంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహకారంతో రెండు కోట్ల 13 లక్షల రూపాయలతో వివిధ రహదారులు నిర్మించినట్లు చెప్పారు. అలాగే మరో రెండు కోట్ల 36 లక్ష రూపాయలు పనులకు ఆమోదం లభించిందని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వివిధ గ్రామాలకు కేటాయించిన నిధులు పలుచోట్ల ఖర్చు చేయలేదని వెంటనే వాటిని ఖర్చు చేయాలని కోరారు. ఎంఈఓ బి.దేవుడమ్మ మాట్లాడుతూ మాడుగుల మండలంలో గల 69 పాఠశాలలో చదువుతున్న 6302 మంది విద్యార్థులకు జగనన్న విజయకానికి పంపిణీ చేశామని, 1,5,000 ఆణిముత్యాలు పంపిణీ చేశామని చెప్పారు. నాడు నేడు కింద చేపట్టిన 25 పనులకు రూ.9 కోట్ల 53 లక్షలు మంజురవగా ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. వెలుగు ప్రతినిధి బి సత్య మాట్లాడుతూ ఆసరా పథకం కింద మాడుగుల మండలానికి 41 కోట్లు మంజురవగా ఇప్పటివరకు రూ.30 కోట్లు ఖాతాలో జమ చేయడం జరిగిందని మిగిలిన నగదు కూడా ఈనెలాఖరుకు జమ కాగలరని చెప్పారు. అలాగే 51 కోట్లు డ్వాక్రా రుణాలు అందించడం జరిగింది అన్నారు. మాట్లాడుతూ రైతులు వైఎస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ పథకం కింద 30000 రూపాయలు నుంచి లక్ష 20000 రూపాయల వరకు భీమా లభిస్తుందని వివరించారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య కారణంగా డిపిఆర్లు బిగిస్తున్నామని చెప్పారు. మాడుగుల మండలంలో 10 లైన్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎం.కే వల్లాపురం సర్పంచ్ కరణం రాము అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అలాగే మాడుగుల ఎంపిటిసిలు పి విజయలక్ష్మి కే మహేశ్వరి, గాదిరాయి సర్పంచ్ పి జగన్నాథరావు, వీరవెల్లి, కింతలి చింతలూరు తదితర సర్పంచులు విద్యుత్ సమస్యలను సబదృష్టి తీసుకెళ్లారు. గృహ నిర్మాణశాఖ ఏ ఈ ఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ మాడుగుల మండలంలో జగనన్న గృహ నిర్మాణ పథకం కింద 3209 ఇల్లు మంజురవగా ఇప్పటివరకు 1400 ఇల్లు నిర్మాణాలు ప్రారంభించగా వాటిలో 400 ఇళ్లు పూర్తయ్యని చెప్పారు. వీరికి 16 కోట్ల 90 లక్షల రూపాయలు పేమెంట్ చేయడం జరిగిందని వివరించారు. గ్రామీణ మంచినీటి సరఫరా అధికారి మాట్లాడుతూ మండలంలో 27 గ్రామాల్లో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయిలు వేసి కార్యక్రమం ప్రారంభమైందని, నాలుగు నెలల్లో పూర్తవ్వాలని చెప్పారు. డిసెంబర్ నాటికి 97 గ్రామాల్లో పూర్తి అవుతాయని వివరించారు. సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నామని వాటితోపాటు ఐరన్ మాత్రలు కొద్దిగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు బాలామృతం అందిస్తున్నామని చెప్పారు. మిషన్ వాస్తవంగా 759 మంది చిన్నారులను గుర్తించమని, వారిలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు నెలకు 4000 చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తాదని అన్నారు. ఎండిఓ మీనా కుమారి మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో ప్రతిగడపకు వెళ్లి వారి కావలసిన ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. అలాగే 118 పెన్షన్లకు 33.98 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్టు ఆమె వివరించారు. 22 గ్రామాల్లో వర్మి కంపోస్ట్ సూసైడ్‌లో పూర్తయ్యని, 15 గ్రామంలో చేస్తున్నారని చెప్పారు. మాడుగుల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాడుగుల ప్రభుత్వాసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతుందని, ఉన్న బెడ్లు సరిపోవడం లేదని చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఎండి, గైనిక్, సర్జన్, జనరల్ ఫిజిషియన్, మత్తు డాక్టర్లతో పాటు ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లు కూడా అందుబాటులో ఉన్నారని చిన్నచిన్న శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొత్త భవనం అందుబాటులోకి వస్తే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అయితే కావలసిన సిబ్బంది అందుబాటులో లేరని ఆయన చెప్పారు. రోగులకు సౌకర్యం వెలుగు సహకారం ఆస్పత్రిలో జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రక్తం నిలువ చేసేందుకు బ్లడ్ బ్యాంకు, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, జనరేటర్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో కేజీపురం వైద్యాధికారి ప్రసాద్ పాత్రుడు కింతలి వైద్యాధికారి తదితరులు కూడా పలు విషయాలు వివరించారు. తహసిల్దార్ పీవీరత్నం వెలుగు అంశాలపై మాట్లాడారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సందేహాలు నివృత్తి చేశారు. ఇంకా వివిధ శాఖలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు కే శ్రీనివాసరావు జెడ్పిటిసి కె రమణమ్మ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలకు సన్‌ఫ్లవర్ ఆయిల్ పంపిణీ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, జూన్ 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా పాడేరు ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు సన్ ఫ్లవర్ ఆయిల్ సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకున్నామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలకు టెండరు దారులు సన్ ఫ్లవర్ సరఫరా చేసేవిధంగా నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. ఈ నెల 6వతేదీన టెండర్లలో ఖరారు చేసిన నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. నిర్దేశించిన గడువులోగా వసతి గృహాలకు టెండరు దారులు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తెలియజేసారు. సరుకులు నాణ్యతగా అందించాలని స్పష్టం చేసారు. ఈ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు సకాలంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు ఆశ్రమ పాఠశాలలు సందర్శించి విధిగా నిత్యావసర సరుకులను తనిఖీ చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించి నాసిరకం సరుకులు సరఫరా చేసే టెండరు దారులను హెచ్చరించాలని భవిష్యత్తులో టెండరుల్లో పాల్గొనకుండా చర్యలు చేపడతామన్నారు. వసతి గృహ నిర్వాహకులు, డిప్యూటీ వార్డెన్లు ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉంటూ సరుకులు వచ్చిన వెంటనే నాణ్యతలు పరిశీలించాలన్నారు. సరుకులు సరిచూసుకుని లోపాలుంటే తిరిగి వెనక్కి పంపించాలని చెప్పారు. సరుకుల నాణ్యతలు, మెనూ అమలులో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. సరుకుల సరఫరాలో లోపాలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఉద్యోగం ఎక్కడ వస్తే అక్కడకు వెళ్లాలి : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, జూన్ 20, ప్రభాతవార్త



ఉద్యోగం ఎక్కడ వస్తే అక్కడకు వెళ్లే ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హితవు పలికారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు పిఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో పరిశీలిస్తున్నాను సొంత మండలంలోనే ఉద్యోగం రావాలని విజెన్స్‌లోనే పని చేస్తామంటున్నారు. బీహార్, జార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వచ్చి వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావు, ప్రైవేట ఉద్యోగాలను చేయాలని సూచించారు. ఇంటిని విడిచి పెట్టి బయటకు వెళ్లి బయట ప్రపంచాన్ని అవగాహన చేసుకొని ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటికి అవసరమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. జాబ్ మేళాకు 421 మంది హాజరయ్యారని,134 మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు విద్యార్థుల మేరకు ఉద్యోగాలను పొంది కష్టంగా ఉన్నా ఇష్టంగా మార్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటే ఇంకా మంచి ఉద్యోగాలు పొంద వచ్చని ఉద్యోగాలు చేయాలన్నారు. ఇబ్బందులుంటే మధ్యస్థితి తీసుకుని రావాలన్నారు. మీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా జిల్లాను ఏర్పాటు చేసారని, జిల్లా కలెక్టర్లను, ఐటిడిఏ పిఓను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. పాడేరు ఎంపిపి కొట్టగుళ్లి సుభద్ర మాట్లాడుతూ అంది వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకుని సొసైటీలో గౌరవంగా జీవించాలన్నారు. తలిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారని ఇంకా భారంగా ఉండకుండా ప్రైవేట ఉద్యోగాలు చేయాలని ప్రతీ ఉద్యోగంలోను మనకు అనుకూలంగా ఉండవని ప్రతికూలంగా ఉన్నప్పుడు అధిగమించాలన్నారు. ఎవరూ ఉద్యోగాలు వదిలి వెనక్కి రాకూడదన్నారు. ముఖ్య మంత్రి ప్రతీ జిల్లాలో స్కిల్ హబ్‌లు పెడుతున్నారని చెప్పారు. నర్సీపట్నం స్కిల్ హబ్‌లో మన వాళ్లు ఎంతో మంది విశాఖపట్నంలో పని చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.చిట్టిబ్బాయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో సీట్లు పెంచాలి: డిడికి ఏబీవీపీ వినతి

పాడేరు, జూన్20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న గిరిజన గురు కుల కళాశాలలో సీట్లు పెంచాలని మంగళవారం ఏబీవీపీ పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీకృష్ణ ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులు ఈ విద్య సంవత్సరం 2023-2024 సంబంధించి గురుకుల కళాశాలలో ప్రవేశం కొరకు ఆన్లైన్‌లో బాలికలు 1600 మంది పైగా చేసుకోగ బాలికలకు 450 సీట్లు, బాలురు 1200 మంది పైగా దరఖాస్తు చేసుకోగ 850 సీట్లు కేటాయించడం దారుణం అన్నారు అత్యధికరంగా బాలికలు దరఖాస్తు చేసుకొన్నప్పటికి వారికీ సగం సీట్లు కూడ కేటాయించకపోవడం దారుణం,గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి ఆసక్తి చూపుతున్న సీట్లు లభించకపోవడంతో ప్రయివేట్ కళాశాలలో చదివే ఆర్థిక స్థోమత లేక అనేకమంది గిరిజన విద్యార్థులు డ్రపోటర్స్ గా మిగిలిపోతున్నారని కావున గిరిజన విద్యార్థులపై చదువుల దృష్టిలో పెట్టుకొని రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహించి మిగిలిన విద్యార్థులకు సీట్లు కేటాయించలని, అలాగే గిరిజన విద్యార్థుల చదువుల దృష్టిలో పెట్టుకొని అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొత్తగా గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలు ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీ కృష్ణ, చింతపల్లి భాగ్ కన్వీనర్ పాంగి మోహన్, నవీన్ పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో ఆశ్రమాలకు సరుకుల పంపిణీ : ఐటిడిఏ పి.ఓ, వి.అభిషేక్

పాడేరు, జూన్ 20, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు రెండు రోజుల్లో నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని ఐటిడిఏ వి.అభిషేక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిసిసి గిడ్డంగులను తనిఖీ చేసారు. ఆశ్రమ పాఠశాలలకు టెండర్లలో ఖరారు చేసిన నిత్యావసర సరుకుల నిల్వలు, నాణ్యతలు పరిశీలించారు. టెండర్లలో ఖరారు చేసిన నాణ్యతలు పాటించక పోతే సరుకులు తిరిగి వెనక్కి పంపించాలని గిరిజన సంక్షేమాధికారులను ఆదేశించారు. ఎటిడబ్ల్యూఓలు ప్రతి రోజు రెండు ఆశ్రమ పాఠశాలలు తనిఖీ చేసి ఆహార పదార్థాలు రుచి చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకు ఐ.కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్, జిసిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో సాధువు అరెస్ట్

పాడేరు, జూన్ 20, ప్రభాతవార్త

పాడేరు పట్టణం నడిబొడ్డులో ఉన్న పిఎం ఆర్సీ రహ దారిలో సాధువుకు పేరు తెలియని భిక్షాటన చేసు కుంటూ ఉన్న వారి మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం తో ప్రకాశం జిల్లా ముండ్లమురు మండలం కెల్లాం పల్లి గ్రామానికి చెందిన సాధువు అతిరాస ప్రసాద్(45) భిక్షగాడు పేరు తెలియని వ్యక్తిని కత్తితో మెడపై పొడవడంతో గుర్తుతెలియని భిక్షాటకుడు రక్తస్రావం అధికంగా వచ్చి అక్కడికక్కడే మృతి చెందాడని పాడేరు సిఐ బి.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో హత్యకు పాల్పడిన సాధువు అతిరాస ప్రసాద్(45)పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు సిఐ తెలి పారు. అయితే హత్య కాబడిన భిక్షాటకుడు పేరు వివరాలు తెలియాల్సి ఉందని సిఐ సుధాకర్ తెలి పారు. హత్యకు గల కారణాలు భిక్షాటన చేసుకుంటున్న మృతుడు తరచూ సాధువును ఎగతాళి చేస్తూ మాట్లాడుతుండటంతో అలా ఎగతాళి చేయవద్దని ఎన్ని సార్లు చెప్పినా పద్ధతి మారకపోవడంతో సాధువు అతిరాసి ప్రసాద్ కోపోద్రిక్తుడై వివరాలు తెలియని వ్యక్తిని కసితో పొడిచి హత్య చేసినట్టు సి ఐ సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నిండుగర్భిణి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

### అధికార్ల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స

పాడేరు, జూన్20,ప్రభాతవార్త

మార్గం మధ్యలో స్ట్రక్చర్ మీద మోసుకొస్తుంటే మార్గ మధ్యలో పాంగి రోజా(22) నిండు గర్భిణి మృతి చెం దిందనీ దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పాలనర్స డిమాండ్ చేశారు. కొయ్యూరు మండలం మూలపేట పంచాయితీ కొండ శిఖర గ్రామమైన కుంబుర్ల గ్రామం 45 కుటుంబాలు 20030 మంది జనాభాఆదివాసి కోండ్ తెగ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం అధికార్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా రహదారి నిర్మాణం చేయలేదనీ ఆయన ఆరోపించారు. మంగళ వారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కొర్ర రోజా(22) పురిటి నొప్పులు రావడంతో గ్రామస్తులు సహాయంతో ఆశా కార్యకర్త కొర్ర శాంతి మరి కొంతమంది స్ట్రక్చర్ మీద మోసుకొస్తూ కిలోమీటర్ దూరం దాటిన తర్వాత మార్గం మధ్యలో మృతి చెందిందన్నారు. దీనితో కుటుంబ సభ్యులు దిక్కుతో స్థితిలో ఉన్నారన్నారు. కుంబుల్ల ఆర్ల గ్రామం వరకు ఎత్తైన కొండ శిఖర గ్రామం ఎనిమిది కిలోమీటర్లు రాయలు రప్పలు దాటుకుంటూ ఆర్ల గ్రామానికి చేరుకోవాల్సి ఉందని అక్కడినుండి డవునూరు పిహెచ్‌కి తీసుకెళ్లవలసిన సమయంలో రెండు కిలోమీటర్ల దాటిన తర్వాత మార్గం మధ్యలో మృతి చెందిందన్నారు. 2020-21 సంవత్సరంలో ప్రతి ఇంటికి ఆరు లక్షల రూపాయలు సంధాలు వేసుకుని సొంతంగా 8కిలోమీటర్ల నిర్మాణం చేసుకున్నారనీ భారీ వర్షాలు రావడంతో రోడ్ అంతా కొట్టుకుపోవడంతో మనిషి నడిచే మార్గమే ఉన్నదన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మారుమూల కొండ శిఖర గ్రామానికి కనీస సౌకర్యం లేకపోవడం వల్ల మా ఆదివాసి బిడ్డలు అడవి మార్గంలోని మృతి చెందటం చాలా అన్యాయం మని అప్పాలనర్స ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికార్ల ఆ గ్రామాన్ని సందర్శించి ఆదివాసి బ్రతుకులను పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాము. మృతి చెందిన రోజా కుటుంబానికీ 50 లక్షలు నష్టపరిహారాన్ని అందించాలనీ ఆమె భర్తకు ఉద్యోగం భూమి ఇవ్వాలి. ఆ గ్రామానికి తక్షణమే రోడ్ నిర్మించాలనీ ఆదివాసీ గిరిజన సంఘంజాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స డిమాండ్ చేశారు.

## కీచక పూర్ణానంద సరస్వతి

### బాలికకు రెండేళ్లుగా హింస -గదిలో బంధించి అత్యాచారం -భోజనంగా రెండు స్పూన్ల అన్నం -విశాఖ స్వామిజీ కేసు విచారణలో సంచలన నిజాలు-స్వామీజీపై సెక్షన్ 376, పోక్సో లోని సెక్షన్ 6 కింద కేసు నమోదు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖలో కీచక స్వామీజీ పూర్ణానంద సరస్వతి అరాచకాలు ఒక్కొక్కటిగా పోలీసుల విచారణలో బయట కొస్తున్నాయి. అనాథ పిల్లలను ఆదరిస్తున్నట్టు ప్రపంచానికి బిల్డప్‌లు ఇస్తూ బాలికలను అత్యంత క్రూరంగా హింసించినట్టు కీచక స్వామిజీ యవ్వారం బహిర్గతం అయ్యింది . ఆశ్రమంలో సేవలు చేసేందుకు వచ్చిన అనాథ బాలికను స్వామీజీ లైంగికంగా వేధించాడు. రెండేళ్లపాటు అత్యాచారం చేశాడు.. అంతటితో ఆగకుండా ఏడాదిగా తన గదిలోనే కాళ్లకు సంకెళ్లు వేసి బంధించి మరీ లైంగిక దాడి చేశాడు.. చివరకు ఎలాగలాగో తప్పించుకుని రైలు ఎక్కింది. ఆ బాలికను రైలులోని ఓ మహిళ చేరదీసింది. చివరకు విజయవాడలోని చైల్డ్? వెల్ఫేర్ కమిటీ వసతి గృహానికి రావడంతో ఈ విషయం వెలుగు చూసింది. దీంతో స్వామీజీ ఆకృత్యాలు బయటకు వచ్చాయి.

#### రెండేళ్లగా అత్యాచారం .. భోజనంగా రెండు స్పూన్ల అన్నం...

విశాఖలో స్వామిజీ తనపై అత్యాచారానికి పాల్పడినట్టు బాలిక ఇచ్చిన ఫిర్యాదుతో ఆధ్యాత్మిక ప్రకంపనలు నెలకొన్నాయి. బాధితురాలి సమాచారం మేరకు రాజమండ్రికి చెందిన పదిహేనేళ్ల బాలికకు చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు.దీంతో బంధువులు రాజమహేంద్రవరం సమీపంలోని ఓ హాస్టల్లో చేర్చారు. అక్కడ ఐదో తరగతి వరకు చదివింది. అనంతరం వారు బాలికను రెండేళ్ల క్రితం కొందరు సాధువుల ద్వారా విశాఖలోని జ్ఞానానంద, రామానంద ఆశ్రమంలో సేవల నిమిత్తం పంపించారు.అక్కడ బాలికతో ఆవులకు మేత వేయించడం, వాటి పేడను తొలగించడం వంటి పనులను ఆశ్రమ స్వామీజీ పూర్ణానంద చేయించేవాడు. అర్ధరాత్రి అయ్యాక బాలికను తనతో పాటు గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడేవాడు. సంవత్సరం నుంచి బాలికను తన గదిలోనే కాళ్లకు గొలుసు వేసి బంధించాడు. ఎదురుతిరిగితే కొట్టేవాడు. రెండు చెంచాల అన్నాన్ని నీటితో కలిపి మాత్రమే పెట్టేవాడు. రెండు వారాలకు ఒకసారి మాత్రమే స్నానానికి వెళ్లాల్సి వచ్చేది. కాలకృత్యాలకు కూడా అనుమతించే వాడు కాదు. బకెట్లోనే విసర్జించాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. ఇలా తనని రెండు సంవత్సరాలుగా హింసించే వారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.. స్వామిజీ చేతిలో చిత్రహింసలు భరించలేని బాలిక ఆశ్రమంలో పనిచేసే పని మనిషి సాయంతో తప్పించుకుంది.ఆలా తప్పించుకొని రైలు ఎక్కిన బాలికకు ఓ మహిళ కుటుంబం ద్వారా విజయవాడ వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇదిలా ఉండగా ఈ నెల 15వ తేదీన బాధిత బాలిక కనిపించడం లేదంటూ ఆశ్రమానికి చెందిన కొంతమంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

#### స్వామీజీపై కేసు నమోదు..

ఆశ్రమం నుండి పారిపోయిన బాలిక విజయవాడ చేరుకున్నాక ఓ మహిళా సాయంతోచైల్డ్ వెల్ఫేర్ కమిటీని కలిసింది. తనకు భోజనం కూడా పెట్టకుండా దారుణంగా వ్యవహరించాడని వివరించింది. మందులు ఇచ్చే వాడని వేసుకోకపోతే కొట్టేవాడని స్వామీజీ గురించి ఎవరికైనా చెప్పినా నమ్మేవారు కాదంది. ఆశ్రమంలో మొత్తం 14 మంది పిల్లలు ఉన్నారని, అందులో తాను ఒక్కదానినే బాలికను అని వివరించింది. గతంలో మరో బాలికపైనా అత్యాచారం చేశాడని చెప్పింది. స్వామీజీని కఠినంగా శిక్షించి.. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది.సీడబ్ల్యూసీ సభ్యులు బాలికను విజయవాడలోని దిశ పోలీసుస్టేషన్కు పంపించారు. అక్కడ బాలికను పోలీసులు విచారించారు. ఆమె నుంచి స్టేట్మెంట్ తీసుకుని కేసు నమోదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా జీరో ఎఫ్ఐఆర్ను నమోదు చేశారు. పూర్ణానంద స్వామీజీని నిందితుడిగా చేర్చారు. సెక్షన్ 376, పోక్సో చట్టంలోని సెక్షన్ 6 కింద స్వామీజీపై కేసు నమోదు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం బాలికను బెజవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. మరోవైపు విశాఖ పోలీసులు స్వామీజీని అదుపులోకి తీసుకున్నారు..

#### విశాఖ దిశా పోలీసుల దర్యాప్తు

ఏపీలో సంచలనం రేపిన విశాఖ స్వామిజీ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాలికపై అత్యాచారానికి సంబంధించి ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. సాక్ష్యాలను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు స్వామిజీ యత్నించారని పోలీసులు వెల్లడించారు. స్వామిజీ ఆశ్రమం నుంచి 12మందిని బాల సంరక్షణ గృహానికి అధికారులు తరలించారు. ఆశ్రమానికి వచ్చిన దిశ ఏసీపీ వివేకానంద బాలికల నుంచి వివరాలు సేకరించారు.ఈ నెల 13న ఆశ్రమం నుంచి ఒక బాలిక బయటకు వచ్చింది. కృష్ణా జిల్లాలో ఆ బాలికకు సంబంధించి వివరాలు సేకరించిన పోలీసులు.. విశాఖలో జరిగినటువంటి దారుణానికి సంబంధించి ఆధారాలు సేకరిస్తున్నారు.బాలికపై అత్యాచారానికి సంబంధించి ఆశ్రమం నుంచి పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు.మంగళవారం ఉదయం నుంచి బాలికలను విచారించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ సేకరించారు. ఆశ్రమంలో నివాసం ఉండేందుకు కనీస సౌకర్యాలు లేవని గుర్తించారు. బాలిక చెప్పిన వివరాలను బట్టి అత్యాచారం జరిగింది అనడానికి ఆధారాలు లభించాయని పోలీసులు తెలిపారు. గతంలో అంటే 2012లోనూ స్వామిజీపై అత్యాచారం కేసు నమోదైంది. అయితే, ఒక డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా ఆయన బయటపడ్డారు. దాంతో ఈ కేసును కొట్టివేశారు. తాజాగా పరిణామంతో అప్పటి కేసుని, ఇప్పుడు నమోదైన కేసుని.. రెండింటిని పోలీసులు విచారిస్తున్నారు.

## వీడిన చిక్కుముడుల్లో సందేహాలెన్నో..!

### -ఎంపీ ఫ్యామిలీ కిడ్నాప్ వ్యూహాన్ని రచించిన దేగ గ్యాంగ్ -కిడ్నాప్ ఘటనలో మలుపులు తిరిగిన సంచలన విషయాలు -కథ సుఖాంతమైనా వీడని అనుమాన మబ్బులు -డబ్బు కోసమే ఎంపీ ఫ్యామిలీ కిడ్నాపంటూ వెల్లడించిన పోలీసులు -కుట్ర కోణం దాగి ఉందన్న ప్రతిపక్ష నాయకులు -సీబీఐ, ఎన్ఐఏతో విచారణ జరపాలంటూ డిమాండ్ -మిగిలిన కిడ్నపర్ల ఆచూకీ ఎక్కడ ..? -ఉత్కంఠగానే సాగుతున్న దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఎంవీవీ భార్య, కుమారుడు, ఆడిటర్ జీవీల కిడ్నాప్ మిస్టరీలో ఉన్న చిక్కుముడులు వీడినప్పటికీ సందేహాలు మాత్రం కోకొల్లలు.. కథ సుఖాంతమైనప్పటికీ కిడ్నాప్ వ్యవహారంలో ఉన్న అనుమాన మబ్బులు మాత్రం తొలగిపోలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రౌడీ షీటర్ హేమంత్ కుమార్ దేగ గ్యాంగ్‌తో ఎంపీ ఫ్యామిలీ కిడ్నాప్ వ్యూహాన్ని రచించి అమలుచేశాడు.నేరస్తులు కిడ్నాప్ పథకాని పక్కాగా అమలు చేసినప్పటికీ అనూహ్యంగా పోలీసులు రంగప్రవేశం చేయడంతో ఈ ఘటన మలుపులు తిరిగి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంపీ కుటుంబీకుల కిడ్నాప్ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేయగా, మిగిలిన కిడ్నాపర్లకై వేట కొనసాగిస్తూనే ఉన్నారు.అయితే ఈ కేసులో బీజేపీ, సీపీఐ నాయకులుసంచలన వ్యాఖ్యలు చేసారు.

#### ఆ మూడు రోజులు ఏం జరిగింది..

ఎంపీ కుమారుడు కొత్తగాశరత్ చంద్రకి ఈ మధ్యనే కొత్తగా పెళ్లయింది. రుషికొండలో కొత్తగా కట్టిన గృహంలో శరత్ చంద్ర అతని భార్యతో ఉంటున్నాడు. భార్య బెంగుళూరు వెళ్లడంతో శరత్ ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. ఎంపీ ఉండే ఇంట్లోనే సెక్యూరిటీ వాళ్ళు ఉంటారు.. కానీ రుషికొండలో ఉండే ఇంట్లో ఎటువంటి సెక్యూరిటీ వాళ్ళు లేరు .పని వాళ్ళు ఉన్నప్పట్టికీ ఎంపీ ఇంటికి వెళ్లారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 2గంటల ప్రాంతంలో ముగ్గురు దుండగులు (హేమంత్, రాజేష్, సాయి) ఎంపీ ఇంట్లోకి ప్రవేశించి బెడ్ రూమ్‌లో ఉన్న శరత్ కోసం ఎదురు చూసారు. ఉదయం 6 గంటలకు వాటర్ అయిపోవడంతో బెడ్ రూమ్ డోర్ తీసి బయటకు వచ్చిన శరత్ మెడపై దుండగులు ఒక్క వేటు వేసి చేతులను వెనక్కి విరచి హెూమ్ థియేటర్ ఉన్న మూడో ఫ్లోర్ కి తీసుకెళ్లి కూర్చుబెట్టి కాలు, చేతులను కట్టేశారు. తర్వాత శరత్‌పై చిత్రహింసలను మొదలుపెట్టారు. ముందుగా శరత్ నుండి ఫోన్‌ను సతీసుకొన్నారు. కిడ్నాపర్లు ముందుగానే ఎంపీ కుమారుడి ఇంటిని రెక్కీ చేసి మూడు అంతస్తుల్లో ఏమేమి ఉన్నాయో తెలుసుకొన్నారు. ఆ తర్వాతనే కిడ్నాప్ కోసం ఎవరికీ కనపడని హెూమ్ థియేటర్ ఉన్న మూడో ఫ్లోర్‌ని ఎన్నుకొన్నారు. తర్వాత రూ. 20 కోట్లు కావాలని శరత్ ను డిమాండ్ చేసారు. తన వద్ద రూ.15 లక్షలు ఉన్నాయని శరత్ కిడ్నాపర్ల ఇచ్చాడు. తనచేతికి ఉన్న వాచ్‌ను కూడా తీసుకొన్నారు. ఇంకా డబ్బులు పొందేందుకు ముందుగానే వేసుకొన్న వ్యూహ రచన మేరకు శరత్ చేత ఎంపీ డ్రైవర్ కి ఫోన్ చేయించారు. ఫోన్ మాట్లాడుతున్నప్పుడు మెడపై కత్తిని పెట్టారు. అలానే లౌడ్ స్పీకర్ లోనే ఫోన్ మాట్లాడించారు. అప్పటికే ఎంపీ విశాఖలో లేడని హైదరాబాద్‌లో ఉన్నాడని దుండగులకు తెలుసు. డ్రైవర్ ద్వారా ఎంపీ ఒక్కరే హైదరాబాద్ లో ఉన్నారని జీవి లేదని సమాచారం తెలుసుకొన్నారు. ఆ రోజు మొత్తం స్విగ్గీ లోనే ఫుడ్ ఆర్డర్ రప్పించుకొని, షరతుల మేరకు శరత్ చంద్రకి కూడా ఫుడ్ పెట్టారు. తర్వాత రెండో రోజు అనగా 15వతేదీ ఉదయం 8 గంటలకు శరత్ ద్వారా తల్లి జ్యోతికి ఫోన్ చేయించారు. తనకు ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో తల్లి హుటాహుటిన శరత్ వద్దకు వచ్చింది. ఆమె ఇంట్లోకి రాగానే ఆమెను కూడా కట్టేసి మూడో ఫ్లోర్ లో కూర్చోబెట్టారు. డెడ్ లైన్ పెట్టి తాము అడిగిన డబ్బును ఇస్తే విడిచి పెడతామని, లేదంటే నీ కళ్ళ ముందే కొడుకును చంపుతామని బెదిరించారు. ఎంపీ భార్య చేత జీవికి ఫోన్ చేయించి శరత్‌కు బాగోలేదని, త్వరగా రావాలని పిలిపించారు. వెంటనే జీవి హుటాహుటిన అక్కడికి చేరుకొన్నాడు. గేటుకు తాళం వేసి ఉండడంతో కాల్ చేయగా కుర్రోడిని పంపిస్తున్నాని శరత్‌తో చెప్పించారు. లోపల నుండి సాయి వచ్చి గేటు తీసి మూడో ఫ్లోర్‌లో ఉన్నారని చెప్పాడు. లిఫ్ట్ ద్వారా పైకి వెళ్లి హెూమ్ థియేటర్ రూమ్‌లోకి ప్రవేశించగా ఎదురుగా ఎంపీ కొడుకు, భార్య కూర్చొని ఉన్నారు. లోపలి రాగానే హేమంత్, రాజేష్‌లు జీవిని పట్టుకొని కొట్టి కాళ్ళు, చేతులు కట్టేసి కూర్చుబెట్టారు. ముగ్గురు దగ్గర సెల్ ఫోన్స్‌ను తీసుకొని వారి ఆదేశాల మేరకే మాట్లాడించారు. ఎవరైనా ఫోన్స్ చేస్తే తనకు ఆరోగ్యం బాగోలేదని రెస్ట్ తీసుకొంటున్నానని చప్పించారు. ఇదే రకంగా ఎంపీ ఎంవీవీ ఫోన్ చేస్తున్న సేమ్ స్క్రిప్ట్ చెప్పించారు. కిడ్నాపర్లు చెప్పిన స్క్రిప్ట్ కాకుండా ఇంకేమైనా మాట్లాడితే వెనుక నుండి క్రికెట్ బ్యాట్‌తో కొట్టే వాళ్ళు. తర్వాత డబ్బులిస్తే వదిలేస్తామని లేదంటే ముగ్గురు గొంతులు కోసి వెళ్లిపోతామని జీవిని బెదిరించారు. తమను పట్టుకొనే తరం ఎవరికీ లేదని భయపెట్టారు. దీంతో జీవి అథ డబ్బు లేదని రూ.5 కోట్లు వరకు సమకూరుస్తానని, ప్రస్తుతానికి రూ.2 కోట్లు తీసుకోవాలని చెప్పాడు. మిగిలిన డబ్బును తర్వాత ఇస్తానని చెబుతూనే జీవి వాళ్ళతో పోలీసులకు దొరికిపోతారని చెప్పాడు. దానికి హేమంత్ పోలీసులకు పట్టుబడితే 15 రోజుల్లో బెయిల్ వస్తుందని, ఎవరేం పీకుతారని,గత నాలుగు నెలల్లో రెండు కిడ్నాప్ లు,మూడు సెటిల్మెంట్స్ చేసానని, జైలు నుండి వచ్చిన తర్వాత కూడా ఇదే రకంగా చేస్తానని హేమంత్ వ్యంగ్యంగా బెదిరించాడు. జైలుకెళితే అక్కడే మరో కిడ్నాప్ కి వ్యూహ రచన చేస్తా ,రాజేష్ కూడా జైలులోనే పరిచయం అయ్యాడు. లక్షలు ఇస్తే పేకలు తీసే నేరస్తులెందరో జైలులో ఉన్నారు,వారందరిని తీసుకొచ్చి విశాఖను శాసిస్తానని జీవిని, ఎంపీ కుటుంబాన్ని హేమంత్ బెదిరించాడు. బుధవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జీవి తన స్నేహితులు, బంధువులకు తనకు అవసరం అని చెప్పి డ్రైవర్ ద్వారా రూ. కోటీ 60 లక్షలను రప్పించి హేమంత్ గ్యాంగ్‌కు ఇచ్చారు. జీవి డ్రైవర్‌కు అనుమానం రాకుండా ఇన్కమ్ ట్యాక్స్ రైడ్స్ జరుగుతున్నాయని, కావున తాను చెప్పినట్టు డబ్బులు తీసుకొచ్చి ఇవ్వాలని జీవితో కిడ్నాపర్లు చెప్పించారు. ఎవరికీ అనుమానం రాకుండా శరత్, అంతని తల్లితో పటు జీవిల చేత ఫోన్స్‌ను మాట్లాడించారు. ఎంపీ ఎంవివి, అతని కోడలు, పనివాళ్లు ఫోన్స్ చేసిన అనుమానం రాకుండా కిడ్నాపర్లు మాట్లాడించారు. ఇదిలా ఉండగా ఎంపీ ఎంవివి జీవికి ఫోన్ చేసి ఒక జీఎస్టీ రైడ్ జరుగుతుంది ఎటెండ్ అవ్వమని చెప్పారు. దానికి జీవి తాను పని నిమిత్తం శ్రీకాకుళం వచ్చానని చెప్పడంతో దేని కోసం వెళ్లావని అడగగా ముఖ్యమైన పని అని చెప్పాడు. తర్వాత కూడా ఎంపీ నుండి దాదాపు పది ఫోన్ కాల్స్ వస్తున్నా జీవి లిఫ్ట్ చేయకపోవడంతో హేమంత్ ఎందుకు లిఫ్ట్ చేయట్లేదని జీవిని అడిగాడు. ఇప్పుడు ఫోన్ లిస్ట్ చేస్తే జీఎస్టీ రైడ్‌కి హాజరవ్వమని చెబుతాడని అందుకే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని తెలివిగా బదులిచ్చాడు. తర్వాత మరుసటి రోజు ఉదయం 6 గంటలకు జీవి తెలివిగా ఆలోచించాడు. ఎంపీకి అనుమానం వచ్చేలా ఎవరికైన కాల్ చేయాలనీ నిర్ణయానికి వచ్చాడు. దీంతో తనకు,ఎంపీకి కామన్ స్నేహితుడికి కాల్ చేసి తాను శ్రీకాకాకుళంలో ఉన్నాయని అర్జెంట్‌గా తనకు రూ.25 లక్షలు కావాలని అడిగాడు. చాల అత్యవసరమని అనుమానం కలిగేలా బ్రతిమాలాడాడు. దానికి అనుమానం కలిగిన జీవి స్నేహితుడు ఎంపీ ఎంవివి కి ఫోన్ చేసి విషయం చెప్పాడు. వెంటనే ఎంపీ తనకు తెలిసిన డీసీపీకి ఫోన్ చేసి జీవి లొకేషన్ తెలుసుకోన్నాడు. రుషికొండ అందులోనూ తమ నివాసమే చూపిస్తున్నట్టు పోలీస్ అధికారి తెలుపడంతో ఎంపీకి అనుమానం భరింత బలపడింది. వెంటనే జీవి డ్రైవర్‌కి కాల్ చేయగా బుధవారం ఉదయం మీ ఇంటి వద్దనే డ్రాప్ చేసానని, జీఎస్టీ రైడ్ జరుగుతుందని అక్కడి నుండి వెళ్లిపోవాలని చెప్పారని, తర్వాత సుమారుగా రూ.కోటిలను తీసుకెళ్లి ఇచ్చానని డ్రైవర్ ఎంపీకి చెప్పాడు. దీంతో ఎంపీ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మకు ఫోన్ చేసి విషయం చెప్పారు. వెంటనే డిసిపి విద్యాసాగర్ నాయుడు, బృందంతో కలిసి జీవికి ఫోన్ చేయడం, మరో వైపు ఎంపీ ఫోన్ చేయడంతో కిడ్నపర్లకు అనుమానం వచ్చింది. తమ పథకం బయటకు వెళ్ళయిపోయిందని అనుకొంటూనే వారిలో వారు నీ వల్లంటేనే వళ్ళని గొడవ పడ్డారు. తర్వాత బాధితుల పనే అని గ్రహించి శరత్ కారును తీసుకొని ఆ కారులో ఎంపీ భార్యను, జీవిని ఉంచి, కారు డిక్కీలో శరత్‌ను ఉంచారు. హేమంత్ కారు డ్రైవ్ చేయగా రాజేష్, సాయిలు వెనుక ఉన్నారు. అప్పటికే పోలీసుల బృందాలు జల్లెడపట్టడం పారంభించాయి. కారులో వెళ్తున్న సమయంలో మధురవాడ ఐటి సెంటర్ వద్ద ఓ చెక్ పోస్ట్‌ను దాటుకొని వేగంగా వెళ్లడంతో పోలీసులు కారు నెంబర్‌ను ఎంపీకి తెలియజేయడంతో నిర్ధారిం చుకొన్నారు. అప్పటి వారికి జీవి మాత్రమే కిడ్నాప్ జరిగిందని అనుకొన్న ఎంపీకి తన భార్య,కొడుకును కూడా కిడ్నప్ చేసినట్టు తెలుసుకొన్నారు. ఆ తర్వాత అంత తెలిసిందే విశాఖ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి హేమంత్, రాజేష్‌లను అరెస్ట్ చేయగా సాయి తప్పించుకున్నాడు.

#### కిడ్నాప్ వ్యవహారంలో సందేహాలెన్నో..

కిడ్నాపర్లు శరత్ ఇంట్లోకి ప్రవేశించిన రెండు రోజుల తరువాత అంటే.. బుధవారం ఉదయం మాత్రమే ఎంవీవీ భార్య జ్యోతిని గంట తేడాలో ఆడిటర్ జీవీని కిడ్నాపర్లు పిలిపించారని చెబుతున్నారు. కేవలం డబ్బు కోసమే అయితే శరత్ ఇంట్లో కిడ్నాపర్లు రెండు రోజుల పాటు అంటే సోమవారం రాత్రి నుంచి మంగళవారం రాత్రి వరకూ మకాం వేసి ఆ రెండు రోజుల్లో డబ్బును ఎందుకు డిమాండ్ చేయలేదు? ఆ రెండు రోజులూ ఏమి జరిగింది? రెండు రోజులూ గడిచిన తరువాతనే ఎంవీవీ భార్య జ్యోతి, జీవీలను రప్పించిన తరువాతనే డబ్బును ఎందుకు డిమాండ్ చేశారు? డబ్బు కోసం అయితే ఎంవీవీ కుమారుడు శరత్‌ను కిడ్నాప్ చేసి ఎక్కడికైనా తీసుకుపోయి డబ్బును డిమాండ్ చేసి ఉండేవారు కదా... మరి అలా చేయకుండా ఎంవీవీ కుమారుడు శరత్ ఇంటిలోనే రెండు రోజులు మకాం వేయడంలో గల మతలబు ఏమిటి? ఏ కిడ్నాపర్లు అయినా ఎంత వేగంగా డబ్బు గుంజాలో అంత వేగంగా పని ముగించుకుని పారిపోతారు. కానీ, ఇక్కడ అలా జరగలేదు. డబ్బు కోసమే అయితే ఇంట్లోకి కిడ్నాపర్లు చొరబడిన రోజునే ఎంవీవీ భార్యను, జీవీని రప్పించి ఉండాలి కదా.. అలా కాకుండా సావధానంగా సొంత ఇంట్లో ఉన్నట్టే తీరిగ్గా రెండు రోజులు కిడ్నాపర్లు అదే ఇంట్లో ఉన్నారంటే దీన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? ఇప్పటికే ఈ కిడ్నాప్ వ్యవహారం పై అనేక అనుమానాలు ఉన్నాయి. మూడు రోజులపాటు అధికార పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుని భార్యను, కుమారుడ్ని బందించి చిత్రహింసలు పెట్టారంటే కిడ్నాపర్లకు అంత ధైర్యం ఎలా వచ్చింది? రాష్ట్రంలో అత్యంత ప్రశాంతంగా ఉండే విశాఖలో ఇటువంటి హింసను ఇంతకు ముందు ఇక్కడి ప్రజలెప్పుడూ చూడలేదు. ఈ సంఘటన ప్రజల్లో భయాందోళనలను కలిగిస్తోంది. ఇప్పటికైనా ఈ కిడ్నాప్ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టి ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోలీసులు తొలగించాల్సి ఉందని విశాఖ ప్రజలు ఆశిస్తున్నారు.

#### కుట్ర కోణం దాగి ఉంది : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు

ఈ కేసులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసులో కుట్ర దాగి ఉందన్న ఆయన.. ఈ కేసును సీబీఐ, ఎన్ఐఏ తో విచారణ జరిపించాలని కోరారు.. ఎంపీ కుటుంబం కిడ్నాప్ ఆశ్చర్యానికి గురి చేసిందన్న ఆయన..ఎంపీ ఇంటికి ఒక ఆకు రౌడీ వెళ్లాడంటే సాధారణమైన విషయం కాదు.. దీని వెనుక పెద్ద కుట్ర దాగి వుందనే అనుమానం కలుగుతోందన్నారు.. సినిమా స్టోరీని మించిన నిజంగా జరిగిన ఘటన ఇది.. ఈ ఘటన వెనుక ఎంపీ బయటకు చెప్పుకోలేని విషయాలు దాగి ఉన్నాయి అన్నారు. భార్య, కుమారుడు ఎక్కడ ఉన్నారో ఎంవీవీ ఎందుకు గమనించలేదని అంతుబట్టని విషయమన్న ఆయన.. ఎంపీ కొడుకు ఫోన్ చేస్తే.. రోజు స్టేషన్ కు రావాల్సిన రౌడీషీటర్ కదలికలను వదిలేస్తారా..? అని విష్ణు కుమార్ రాజు ప్రశ్నించారు.

#### కిడ్నాప్ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ రాశారు.వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఓ ఎంపీ ఇంటిలో దుండగులు ప్రవేశించి మూడు రోజులు తిష్టవేసి గంజాయి, డ్రగ్స్ వాడారన్నారు. దుండగులకు, ఎంపీ సత్యనారాయణకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. రాజధాని సంగతి తరువాత విశాఖ ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్న నారాయణ ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకోకూడదని వెల్లడించారు.

# కదిలిన జగన్నాథ రథచక్రాలు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

టౌన్ కొత్తరోడ్డులోని శ్రీజగన్నాథ స్వామివారి రథయాత్ర అత్యంత శోభాయమానంగా జరిగింది. మంగళవారం ఉదయం శ్రీస్వామి వారిని రథంపై వేంచేయించారు. శ్రీజగన్నాథుడు, బలబద్రుడు, సుభద్రా దేవిలను ప్రార్థింఏందుకు ఉదయం నుండి భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య శ్రీజగన్నాథ స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శ్రీజగన్నాధస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి జగన్నాధస్వామి తొలి రథయాత్రను ప్రారంభించారు. దీంతో భక్తులు రథాన్ని ముందుకు లాగారు. శ్రీజగన్నాధుని రథం వెంట చెంగలరావుపేటలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీజగన్నాధాని రథం, కంచరవీధిలోని శ్రీఎంబర్‌మన్నార్ స్వామి ఆలయంలో వేంచేసిఉన్న శ్రీజగన్నాధుని రథాలు అనుసరించాయి. జై జగన్నాథ గోవిందా హరి గోవిందా అంటు భక్తులు గోవిందనామస్మరణ చేసారు. తొలి రథయాత్ర మెయిన్‌రోడ్డు నుండి టర్నర్ సత్రం వరకు సాగింది. వివిధప్రభుత్వ విభాగాలు పోలీసులు,సహకరించడంతో శ్రీజగన్నాధం రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. శ్రీహరిసేవా సంఘంతోపాటుపలు సంస్థలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాయి. శ్రీజగన్నాధస్వామి వారి రథయాత్రలో దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్, శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం ఇఒ, ఫెస్టివల్ ఆఫీసర్ కె.శిరీష, ఎస్‌కెఎంఎల్ దేవస్థానం చైర్మన్ కొల్లిసింహాచలం, స్థానికకార్పొరేటర్లు కోదూరి వెంకటరత్నం, మాసిపోగు రాజు, సిఎంఆర్ షాపింగ్‌మాల్ అధినేత మావూరి వెంకటరమణ, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ద్రోణంరాజుశ్రీవత్సవ, పెంటపల్లి సత్యనారాయణ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.రాజగోపాల్‌రెడ్డి, అర్చకులు పి.జగన్నాధాచార్యులు, పి.రంగనాధాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ విపక్షల్లో బ్రిటీష్ అవశేషాలు

7వ పేజీ తరువాయి

ఏపీ జెన్‌కో సునాయాసంగా అందించగలుగుతుండడం ప్రశంసనీయమని అన్నారు. ఇది సాధించేందుకు సంస్థ సరైన ముందస్తు ఏర్పాట్లు విస్తృత స్థాయి ప్రణాళిక చేపట్టిందని అన్నారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యం:**

సమస్యలు పరిష్కరమే లక్ష్యంగా పిర్యాదులు, వినతలను రాష్ట్ర పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి స్వీకరించారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో వరుసగా రెండోరోజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులు ప్రజల నుంచి ఫిర్యాధులు వినతలును స్వీకరించి కొన్ని సమస్యలకు అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పార్టీ టీచర్స్ విభాగం ఆంధ్రప్రదేశ్ టైలర్స్ విభాగం ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ బహుజన పరిరక్షణ సమితి ప్రతినిధులతో పాటుగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పార్టీ నాయకులు విజయసాయిరెడ్డిని కలిశారు.

# హైదరాబాద్‌కు తరలివెళ్ళనున్న ఎంపి ఎంవివి

7వ పేజీ తరువాయి

ఉండటం వల్ల తనపై అసత్య ప్రచారాలు ఎక్కువగా వస్తున్నాయని, వైజాగ్ అభివృద్ధిలో ఎంవీవీ బిల్డర్స్ ముఖ్యపాత్ర పోషించిందని చెప్పారు. ఇక్కడి ప్రజలకు మంచి ప్లాట్లతో పాటు మంచి సరీ ్వస్ కూడా అందించామనే తృప్తి ఉందన్నారు. డబ్బుల కోసం కిడ్నాప్ చేశారని, విశాఖ వదిలి వెళ్లనని, రాజకీయాలకు ముడిపెట్టి వ్యాపారాలను ఎత్తి చూపుతున్నారన్నారు. ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేందుకు హైదరాబాద్ వెళ్లాలను కుంటున్నట్టు చెప్పారు. తన కుటుంబ సభ్యులను కిడ్నాపర్లు చిత్రహింసలకు గురిచేశారని, వారి స్థానంలో తానుంటే చచ్చిపోవడం లేదంటే చంపడమో చేసేవాణ్ని అన్నారు. ఈ విషయమై ప్రత్యేకంగా సీఎంను కలిసే ఉద్దేశం లేదన్నారు. కిడ్నాపర్లకు శిక్ష పడేంతవరకు తాను ఏం చేయాలో అంతా చేస్తానన్నారు. గతంలో మధురవాడలోని సాయిప్రియ గార్డెన్స్ వద్ద ఎంపీ ఎంవీవీ చేపట్టిన ప్రాజెక్టు విషయంలో కూడా వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. ఎంపీపై కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన నాన్ కేడర్ ఎస్పీ ఒకరు ఆరోపణలు చేశారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దుప్పుతురు సచివాలయం పరిధిలోని దుప్పుతూరు కుమార్ పురం, కోనంపాలెం ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న పరిపాలనలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందలేదా అని ప్రజలను అడిగి తెలుసుకుని అర్హులైన వారికి తక్షణమే ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులను సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునగపాక అచ్చుతాపురం రాంబిల్లి యలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ రథోత్సవం

అనకాపల్లి, జూన్ 20, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మదాయ శాఖ అనకాపల్లి గవరపాలెం శ్రీ జగన్నాథ స్వామి వారి తొలి రథయాత్ర మహోత్సవంలు భాగంగా సోమవారం రాత్రి ఆలయ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణం మహోత్సవం అత్యంత వేభవంగా జరిగింది మంగళవారం స్వామివారికి సు ప్రభాత సేవ అనంతరం రథంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకటసత్యవతి విష్ణుమూర్తి దంపతులు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ రంపతలు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి రథయాత్ర ను ప్రారంభించారు. జగన్నాథ స్వామి నుంచి రథోత్సవం గవరపాలెం సంత బయలు చిన్న రామస్వామి గుడి పెద్ద రామస్వామి గుడి , పార్క్ సెంటర్ మెయిన్‌రోడ్డు చింతా వారి వీధి పెరుగు బజార్ గాంధీభవన్ జంక్షన్ మల్ల వీధి మీదుగా గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్రజ్యూహాలు కు చేరుకుంటుంది. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, కొణతాల నీలిమ, భాస్కర్, ఆలయ ఈవో కీర్తీ ఆదినారాయణ, ఆలయ మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్‌లతో చర్చించి సమస్య పరిష్కరించిన రూపాకులరవికుమార్



జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త

కెజిహెచ్ బయట వీధి విక్రయదారుల వలన రహదారి ప్రయాణికులకు బస్సులకు, ద్విచక్ర వాహనాలకు అంతరాయం కల్గుతున్న కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర ఈస్ట్ ట్రాఫిక్ ఎడిసిపిన కారణంగా మంగళవారం మధ్యాహ్నం పోలీసు శాఖవారు, ట్రాపిక్‌సిఐ,ఎస్‌ఐ కెజిహెచ్ దరి వీధి విక్రయదారులతోచర ్చలు జరిపారు. ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ భారతీయ జనతాపార్టీ వైద్య విభాగ కన్వీనర్ ఆంధ్రప్రదేశ్; శజశ్యాక ఎడిసిపి ట్రాఫిక్ తో చర్చించి తోపుడుబండ్లు, డస్ట్‌బిన్‌లు,పరదాలు రోడ్డుమీద పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా వీధి విక్రయదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేస్తామని ఈ తోపుడుబండ్లు ఫుట్‌పాత్‌మీద వెనుకభాగంలోకి జరిపి పాదచారులకు సౌకర్యం కల్పిస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా రూపాకుల రవికుమార్ ట్రాఫిక్ ఎడిసిపికి, ట్రాఫిక్ పోలీస్‌వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కోడూరులో గడప గడపకు ఎమ్మెల్యే గణేష్‌కు ఘనస్వాగతం

మాకవరపాలెం జూన్ 20 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని దీనికి కోడూరు ప్రజలు చూపిస్తున్న అధరణే నిదర్శనమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని జి.కోడూరు గ్రామంలో వైస్సార్‌పార్టీ మండల సీనియర్ నాయకులు కోడూరు గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ బొడ్డేటి వెంకటరమణ సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్‌కు విశేష జనసమోహం నడుమ బొడ్డేటి వెంకటరమణ అధ్వర్యంలో కోడూరు ప్రజలు ఎమ్మెల్మేకు ఘణస్వాతం పలికారు.ముందుకు గ్రామంలో ప్రవేశించిన ఎమ్మెల్యేకు



డబ్బువాయిద్యాలు కోలాటాలతో భారీ ఊరేగింపుగా గ్రామంలో కలియ తిరిగారు. కోడూరు కలిసి ఉన్న వేపాడ వరకూ ప్రతీ ఇంటికి తిరిగిన ఎమ్మెల్యే ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమపథకాలు గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండరోజు కూడా కోడూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భారీస్థాయిలో ప్రజల పలికిన స్వాగత సత్కారాలు తాను ఎన్నడూ మరువలేన్నారు. ఈరోజు కోడూరులో ప్రజలనుంచి వస్తున్న స్పందన చూస్తుంటే జగన్మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు ఎంత మద్దత్తు ఇస్తున్నారో స్పష్టమౌతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్‌రెడ్డి చూడాలని ప్రజలకు ఎంతో కృతనిచ్చయంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బొడ్డేటి వెంకటరమణ అధ్వర్యంలో ము ముఖ్యంగా మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని చేసిన కోలాటం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు తోట సత్తిబాబు ఇంటిదగ్గర ప్రధాన వీది గుండా ఎమ్మెల్యే పర్యటన చేస్తుంటే దారి పొడవునా మహిళలు హారతులతో ఎదురేగి గణేష్ స్వాగతం పలికారు. అనంతరం మండల వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను నివాసం వద్ద ఎమ్మెల్యేకు గణేష్ శ్రీను కుటుంబ సభ్యులు పూలమాళలతో స్వాగతం పలికి సత్కరించారు. ఈసందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే గణేష్‌తోపాటు వచ్చిన మండల నాయకులకు కార్యకర్తలకు తేనేటి విందు ఇచ్చారు. కార్యక్రమంలో కోడూరు వైసిపి నాయకులు వెలగా వెంకటరమణ జగన్నాధం ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ తహశీల్దార్ ప్రసాద్‌రావు ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ వైసిసి నాయకులు కన్నూరి నాయుడు (బంకునాయుడు) బొడ్డు గోవిందరావు సి.హెచ్.రమణ మూలక బాలకృష్ణ అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన కమిషనర్ త్రివిక్రమ వర్మ

ఆరిలోవ, జూన్ 20, ప్రభాతవార్త



నగర పరిధిలోగల పోలీస్ స్టేషన్లలో వాస్తవికతను తెలుసుకోవడంతో పాటు సిబ్బంది పనితీరు తెలుసుకోవడంలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఆకస్మిక సందర్శన నిర్వ హిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించినంతరం స్టేషన్ రిసెప్షన్‌ను, స్టేషన్ నందు పలు కేసులు ఫైల్లు భద్రపరిచిన విధానం, సిబ్బంది స్విప్టు, జనరల్ డైరీ, స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు సమీక్షనతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ వచ్చే ఫిర్యాదులను తక్షణమే విచారణ చేపట్టి, పరిష్కరించాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివల్సిందిగా ఆదేశించారు. స్టేషన్ పరిధిలోగల మహిళా పోలీసులతో మాట్లాడి వారు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలు పరుచుట, నగర బహిష్కరణ విధించడం వంటి చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు కమిషనర్ ఆఫీస్‌కు పంపవల్సిందిగా ఆదేశించారు. విమ్స్ ఆసుపత్రి దరిలో నూతనంగా నిర్మిస్తున్న ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి, నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. కమిషనర్‌తో పాటు ద్వారాకా ఏసీపీ మూర్తి, ఆరిలోవ సీఐ సోమశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనోద్ధారకుడు శ్రీజగన్నాధుడు



## -అలరించిన నృత్యాలు

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలోశ్రీజగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగాప్రత్యేక ఆధ్యాత్మిక ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవాన్ని ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభుజీ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ తన భక్తులను రక్షించేందుకు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు శ్రీజగన్నాధస్వామిగా అవతరించి ప్రత్యేక రథరంపై ఊరేగుతూ భక్తులందరికి తన దివ్య దర్శన భాగ్యం కల్పించిన జగదోద్ధారకుడు శ్రీజగనా ్నధుడు అని అన్నారు. విశ్వాఖలో ఆధ్యాత్మిక సంస్థగా విరాజిల్లుతున్న ఇస్కాన్ అభివృద్ధికి తమ వంతుగా సహకరించాలని కోరారు. తదుపరి ఇస్కాన్ మాతాజీ నితాయ్‌సేవిని మాట్లాడుతూ సుభద్రా బలభద్ర సమేత శ్రీజగన్నాధాస్వామివారిని నిష్కామకర్మతో ఎవరైతే ఆరాధిస్తారో వారికి స్వామి వారి పరిపూర్ణ కటాక్షం లభిస్తుందన్నారు. అనంతరం అర్చకులు వేదికపై వేంచేసిఉన్న సుభద్రాబలభద్ర సమేత శ్రీజగన్నాధస్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించి వేయి ఎనిమిదిరకాల ప్రసాదాలు నివేదించి మహా మంగళహారతి సమర్పించారు. వేదికపై నృత్యభారతి డాన్స్ అకాడమిచిన్నారులచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన హరేకృష్ణ మహా మంత్రి సంకీర్తన భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించిది. విచ్చేసిన భక్తులందరికి స్వామిజీ మాతాజీ చేతుల మీదుగా స్వామివారికి నివేదించిన ప్రసాదం, అన్నప్రసాదము వితరణ చేసారు. ఈకార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం అధినేత శ్రీభరత్, ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ , నగరానికిచెందిన పలువురు ప్రముఖులు, జీవితకాల సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గన్నారు. ఈ సందర్భంగా గురజాడ కళాక్షేత్రం ప్రాంగణం జై జగన్నాధ నామస్మరణతో మారుమ్రోగింది.

# అత్యంత వైభవోపేతంగా 'ఇస్కాన్' శ్రీ జగన్నాధ రథయాత్ర మహోత్సవం

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త



ఇస్కాన్ విశాఖపట్నం శాఖ శ్రీజగన్నాధ రథయాత్ర మహోత్సవం సంప్రదాయ పూరి జగన్నాధ రథయాత్ర పద్ధతిలో పవిత్ర ఆషాడ శుక్ల ద్వితీయ తిధి పర్వదినాన మంగళధ్వని కోలాటాలు, నృత్యాలు, సంకీర్తనలతో విశాఖపట్నం నగరంలో వరుసగా 16వ సారి అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా శ్రీజగనా ్నధ, బలదేవ, సుభద్రాదేవిలు వేరువేరుగా మూడు రథాలలో ఒకేసారి ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యంకలిగింది. వేరొక చిన్నరథంపై ఇస్కాన్ సంస్థాపకచార్యులైన శ్రీలప్రభుపాదులవారి విగ్రహమూర్తి ఏర్పాటు చేసారు. ఈ రథయాత్ర అలంకరణకోసం ఒడిస్సాలోని పిప్పిలి నుండి ప్రత్యేక అలంకరణ సామాగ్రి తీసుకువచా ్చరు. ఈ రథాయాత్ర మంగళశ్యాటు:సాయంత్రం 4గంటలకు పాతజైలురోడ్డు, విశాఖ మహిళాకళాశాల ఎదురుగా గల పార్కింగ్ ఏరియా నుండి యబయల్దేరి ఎల్ఐసి భవనం, డాబాగార్డెన్స్, జగదాంబ కూడలి చేరుకుని అక్కడ నుండి వాల్తేరు మెయిన్‌రోడ్డు మీదుగా సిరిపురం వద్ద గల గురజాడ కళాక్షేత్రం వద్దకు రాత్రి 7 గంటలకు ముగిసింది. ఈసందర్భంగా దారి పొడవునా ఆంధ్రప్రదేశ్‌లోని వవిధ ప్రాంతాల నుండి బెంగాల్, ఒరిస్సాల నుండి వచ్చిన వివిధ భక్తులు నృత్య కీర్తనలు చేసారు. అన్నమయ్య సేవ మహిళా బృందం సభ్యుల కోలటము జగన్నాధుని రథయాత్రకు మరింత శోభకలిగింది.ఈ సందర్భంగా భక్తులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి శ్రీమాన్ సాంబప్రభుజీ, పూజ్యనితాయిసేవినీ మాతాజీ వారి ముఖ పదా ్మల ఉండి వెలువడే జగన్నాధ స్వామివారి లీలా విశేషాలను ఆస్వాదించారు.అనంతరం భక్తులు 1008 రకాల ప్రత్యేక వంటకాలను ప్రీతిపూర్వకంగా అర్పించి దానిని భక్తులందరికి వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి,పేడాడ రమణికుమారి,ఆచార్య డాక్టర్ జిఎస్ఎన్ రాజు సెంచూరియన్ యూనివర్శిటి విసి ముఖ్యఅతిధిగా పాల్గొని రథయాత్రనుప్రారంభించారు.ఈ రథయాత్రలో ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్,, అనిరుధ్, నిమయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ముద్రగడ పద్మనాభం కాపులకు క్షమాపణలు

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త



కాపు ఉద్యమనేత ముద్రగడపద్మనాభం తీరుపట్ల కాపు సంక్షేమ శాఖ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి గుర్రాల శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ను విమర్శించేస్థాయి ముద్రగడకు లేదన్నారు. నగరంలోని రాయల్ విల్లా హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాపు ఉద్యమ నేతగా కాపుల సంక్షేమానికి ముద్రగడ సాధించింది శూన్యమని విమర్శించారు. కాపులను అడ్డంపెట్టుకుని రాజకీయంగా ఎదిగి,మంత్రిపదిఇనిచే జిక్కించుకున్న ఘనత ముద్రగడ అని తూర్పారబెట్టారు.జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రౌడీలా మాట్లాడుతున్నారంటు ముద్రగడ పేర్కొనడానికి తప్పుబట్టారు. వైసిపి నేతలు, మంత్రులు పవన్ కళ్యాణ్‌ను తీవ్ర అసభ్యపదజాలంతో విమర్శిస్తే ముద్రగడ నోరు ఎందుకు లేవలేదని ప్రశ్నించారు. అధికార పక్షానికితొత్తులా వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తుందని సందేహం వ్యక్తం చేసారు.విలేకరుల సమావేశంలో విశాఖపట్నం కాపు సంక్షేమశాఖ జిల్ల ఉపాధ్యక్షుడు బడారమేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల త్రినాధ్‌రావు, మీసాల నాగేశ్వరరావు,ఆకుల రాజు, దామోదర, పోతూ వెంకట ప్రసాద్‌తోపాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం అమల్లోకి తెచ్చిన న్యూపెన్షన్ స్కీం తిప్పికొట్టేలా చూడాలి

## -భారతీయ మజ్దూర్ సంఘం ఆందోళన

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన న్యూ పెన్షన్ స్కీంను తిప్పికొట్టేలా చూడాలని బ. ా ం ి తీ య ి మజ్దూర్‌సంఘ్ కోరింది. ఏప్రిల్‌లో జరిగిన జాతీయ నదస్సులో ఇలాంటి తీర్మానం చేసారని, వాటిపై తాము ఈనె ఐదు రోజులపాటుద్యమాలు చేపట్టి, ప్రధాని మోడీకి వినతిపత్రం చేపేలా చేస్తున్నామని స్క్రాప్ న్యూ పెన్షన్, రీస్టోర్ ఓల్డ్ పెన్షన్ అంటూ ఇక్కడి ఐఎన్‌సి మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్, బిపిఎంఎస్ అనుబంధం)నేతలు తెలిపారు. ఈ మేరకుసోమవారం సంఘం నేతలు కొద్దిసేపు నినాదాలు చేస్త ఆందోళనకు దిగారు. తమ పోరాటావల్లే కేంద్రం కొన్ని అంశాల్లో దిగొచ్చిందని, ఎన్‌పిఎస్ విషయంలోను తగ్గేదేలా అంటున్నారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ చేసారు. బ్యాడ్జీల్ని ధరించి నిరసన వ్యక్తం చేయడం,నల్ల రిబ్బన్లను తలకు కట్టుకుని, డిమండ్ల పరిష్కారానికి గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేయడంవంటివి చేస్తామని సంఘం విశ్వాఖప్రధానకార్యదర్శి ఎస్.రాజేష్ మంగళవారం తెలిపారు.

# ఏఐసీసీ అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేట్ క్రిష్టియన్ కౌన్సిల్ విశాఖ జిల్లా సమావేశం

గాజువాక, జూన్20, ప్రభాతవార్త



ఏఐసీసీ అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేట్ క్రిష్టియన్ కౌన్సిల్ విశాఖ జిల్లా సమావేశం వడ్లపూడి తిరుమలనగర్‌లో మిరాకిల్ హౌస్ ఆఫ్ చర్చిలో మంగళవారం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా జాతీయ అధ్యక్షులు ఫౌండర్ గేరాహోనాకు హాజరయి ప్రత్యేక సందేశాన్ని ఇస్తూ పేద పాస్టర్లకు బడుగు బలహీన వర్గములో ఉన్న క్రైస్తవ సమాజం కొరకు ఏఐసీసీ అనేక కార్యక్రమాలు చేపట్టి ఇంకా అనేక విషయాలు గురించి ఆయన తెలియజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కోట కరుణ్‌కుమార్, రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకుడు ఏకుల వెంకటేశ్ గౌడ్ క్రైస్తవ సమాజం ఉద్దేశించి మాట్లాడారు. సంఘ సేవలో ఉండి పాస్టర్‌ను కోల్పోయిన చిల్లా రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చిట్టారెడ్డి సతీష్, సామ్సన్‌రాజు, డానియల్ సూర్యం, కీర్తన, జాన్‌రత్నమ్, ఎన్నమరెడ్డి సాహ్యాల్, ప్రముఖ సంఘ సేవకులు పాల్గొన్నారు.

# వైభవంగా రథయాత్ర

## జగన్నాధస్వామిని దర్శించుకున్న బొండా జగన్

గాజువాక, జూన్20, ప్రభాతవార్త.



శ్రీ జగన్నాధస్వామి రథయాత్ర ఘనంగా నిర్వహించారు. జగనా ్నధస్వామి ఆలయం నుండి ప్రారంభమయిన రథయాత్రలో భారీగా భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ రథయాత్రలో 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని జగన్నాధస్వామిని దర్శించుకున్నారు.

# గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో జగన్నాధస్వామి రథయాత్ర

గాజువాక, జూన్20, ప్రభాతవార్త.



గాజువాక హైస్కూల్ రోడ్డులో గల శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో జగన్నాధస్వామి రథయాత్ర సందర్భంగా బీహెచ్‌పీవీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి శ్రీ జగన్నాధ, సుభద్రబలభద్రుల ఉత్సవ విగ్రహాలుతో రథంను భక్తులు కోలాటాలు, సన్నాయి మేళాలతో హైస్కూల్ రోడ్డులో గల గౌరీ పరమేశ్వరుల ఆలయం వరుకు తిరువీధి ఉత్సవంగా సాగింది. కార్యక్రమంలో గంద్రెడ్డి రామునాయుడు, బొడ్డేటి అచ్చింనాయుడు, పెంటకోట అప్పలనాయుడు, కొణతాల కృష్ణ, కొయిలాడ నాగేశ్వరరావు, ఆడారి విశ్వేశ్వరరావు, భీశెట్టి తిరుపతిరావు, ఆడారి వెంకటరావు, అయితంశెట్టి మణి, కాంద్రేగుల వరలక్ష్మి, దేవులపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏఈని కలిసిన 75వ వార్డు నాయకులు



గాజువాక, జూన్20, ప్రభాతవార్త

పెదగంట్యాడ సబ్ స్టేషన్ కార్యాలయంలో కొత్తగా విధుల్లో చేరిన ఏఈ శివదుర్గ ప్రసాద్‌ని 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీలో లోడ్ వేరియేషన్ సమస్యల పై ఆ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు మంగళవారం కలిశారు. తమ గ్రామంలో కరెంటు వైర్లు ఇంటి ముందు ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తొందరగా వ్యాంగులర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, ములకపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, టేకేటి అప్పలరాజు, కనితి శివ, మారిటిపూడి గణేష్, వెంపాడు పెంటయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరీభా విధ్యాలయంలో విధ్యార్థి అదృశ్యం రెండు సంవత్సరాల్లో ఇద్దరు విద్యార్థులు

గొలుగొండ జూన్ 20, ప్రభాతవార్త

గొలుగొండ మండల కస్తూరీభా గాంధీ బాలికల విధ్యాలయంలో అదివారం ఇంటర్ సెకెండ్ ఇయర్ విధ్యార్థి అదృశ్యమైయింది. పోలీసులకు ఫిర్యాధుతో విచారణ కోనసాగించారు. భాలికల పాఠశాలలో గత ఏడాది కూడ ఒక విధ్యార్థు ప్రహరిగోడ దూకి పారిపోయింది. అప్పటిలో గుట్టుచప్పుడు కాకుండా సిబ్బంది,ప్రత్యేక అధికారి దాచిపెట్టారు. ఇలా ప్రతీ సారి జరుతూ జరుగుతూ వస్తుంది. బాలికల విధ్యాలయం కావడంతో అప్రక్కకు బైటకు వ్యక్తులు అటుగా రారు ఏక్కువగా తెలియని వ్యక్తులు బందువు అంటూ వస్తున్నారు. అయితే ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతతమాత్రంగా జరుగుతూ వస్తుంది. విధ్యాలయంలో ఇంటి విషయాలు జరిగినా,విద్యార్థులు

అస్థవ్యస్థతకు గురైనా.ఫుడ్‌కల్తి జరిగినా బైటపడకండా సిబ్బంది చూడటం సిబ్బందికి వెన్నతో పెట్టిన విధ్యాగా చెప్పవచ్చు. చిన్న చిన్న సంఘనలు సర్వసాధరణంగా జరుగుతూ వస్తున్నా అటువూపు స్థానికి ప్రజా ప్రతినిదులకే అనుమతులు లెవంటూ గేట్లు వేస్తున్నారని చెబుతున్నారు. విద్యాలయలంలో ఉన్న మెత్తం విధ్యార్థులు బాలికలే మూడు సంవత్సరాలుగా ఇంటర్ ప్రారంబించడంతో మెదటి,రెండు సంవత్సరాల విద్యార్థులు కాస్త మైండ్ మెచ్యూరిటి ఉండటంలో మిగితా వివాధ్యార్లును పలు అకరక్షణలకు గురిచేయడం జరగుతుందని పలువురు విద్యార్థులు బాహటంగా చెబుతున్నారు. ఇంటర్ విధ్యార్థి అదృశ్యం అయిదని రెండు రోజులు దాటిన మీదన పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలకు చదువున్న పిల్లలు పూర్తి వివిద ప్రాంతాలకు మండలాలకు చెందిన వారు ఒకోక్కరు ఒకో విదంగా తమ బదువులను పరిచయం చేస్తుంటారు. సెలవు రోజుల్లో విద్యార్థుల కుటుంబసభ్యులా,బందువులా,స్నేహితులా అన్న వివిద దశల్లో విచారణ లేకపోవడం కారణంగా స్థానికంగా వినిపిస్తున్న మాట. అలాగే విధుల్లో ఉన్న సిబ్బంది ఏంతవరకు పర్యవేక్షణ చేస్తున్నది,ఇతర వ్యక్తులు వచ్చిప్పుడు విద్యార్థులకు బందువులా వారి వివరాలు అధార్ చరిచూడం లేనేలేదని విద్యార్థులు ద్వారా తెలిసింది. వచ్చిన వారు తమకు తెలుసు అంటే బైటకు పంపించడం వారి ఇచ్చిన తరువాత వచ్చారు అనుకోవడం..రాకపోతే సోతంగా వెతికించడం అరాతీసి సరిపెడుతూ వస్తున్నారని తెలిసింది. బాలికల పాఠశాలలో పనచేస్తున్న సిబ్బంది పూర్తిగా పట్టనాలల్లో ఉండటం విధులు ముగించుకోని తమదారిని వెళ్ళడంతో సరిపెడుతున్నారు. ఇలా ప్రతీరోజు హాస్టల్‌లో విధ్యార్థులు ఏమిచేస్తున్నారు పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోలేదని కోంతమంది తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇక్కడ చదివే విధ్యార్లు ఏక్కవగా నిరాశ్రయులు అయినవారే ఉన్నారు.

# రాయిపురాజుపేటలో మంచినీటి బోర్లు ఏర్పాటు

చోడవరం, జూన్ 20, ప్రభాతవార్త



రాయిపురాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య వున్నందున రెండు హ్యాండ్ బోర్లు గాజువాక శ్రీణగర్ సీఎల్సీ చర్చి ద్వారా నిర్మించారు. మంగళవారు సీఎల్సీ చర్చి వారు వచ్చి ప్రారంభించారు. ఈ బోర్లకు సీఎల్సీ చర్చి వారుతోపాటు గ్రామ సర్పంచ్ బొడ్డేడ రామ్‌నాయుడు కొంత ఆర్థిక సహాయం కలిపి రూ.20వేలు ఖర్చుతో ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామంలో మంచినీటి సమస్య తీరిందని బోర్లు ఏర్పాటు చేసిన సీఎల్సీ చర్చి వారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డేడ అచ్చమ్మ, మరియు మహిళలు సూరిశెట్టి, హరికుమార్ మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ కళావైభవం

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాన్ని ఈనెల 21వ తేదీ సాయంత్రం 6గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ విజేత సైజన్య భాగవతులకు అబినందన సత్కారం,ఉపకార గ్రూప్స్ అధినేత,సీని నిర్మాత, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత కంచర్ల అచ్యుతరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కా ర్యక్రమానికి సంగీతప్రియులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# ఉత్సాహం నింపిన ఆపాత మధురాలు

జగదాంబ, జూన్ 20, ప్రభాతవార్త

స్వర తరంగణి సంగీత సంస్థ ఆధ్వర్యంలో నూకల ప్రభాకర్ సమర్పణలో ఆపాత మధురాల సినీపాటల కార్యక్రమం జరిగింది. మంగళవారం సాయంత్రం పౌరగ్రంధాలయంలో 'కనులీవేల చిలిపిగ నవ్వెను' నిర్వహించిన సినీ సంగీత విభావరిలో సంస్థ గాయనీ గాయకులు పలు చిత్రగీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని సరిపల్లి ఫణిస్వామి, సోషల్ మీడియాస్టేట్ చైర్మన్ సన్‌మూర్తి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గాయనీమణులు కె.పద్మావతి, బి.కళ్యాని, సివి.రాజేశ్వరి, కె.భాగ్యలక్ష్మి, గాయకులు నూకల రామనరిసింహం, పెమ్మరాజురామ్, ఎంవిఆర్ నాగేశ్వరరావు యుగళగీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో చింతాప్రభాకర్, నారాయణరావు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాలో సంగీతం మేళవింపు

నేడు
అంతర్జాతీయ
సంగీత దినోత్సవం



**శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః** అన్నారు పెద్దలు. అంటే ప్రతి జీవి కూడా. సంగీతానికి పరవశించి మంత్ర ముగ్ధులై పోతారు. అందుకే సంగీతానికి రాళ్లు కూడా కరుగుతాయి అంటారు. యోగా శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తే సంగీతం మానసిక ఆనందాన్ని ఇస్తుంది. యోగా, సంగీతం రెండూ కూడా మనిషి శరీరంపై, మనస్సుపై ఎంతో గొప్పగా ప్రభావాన్ని చూపుతూ అన్ని రకాల ఒత్తిడులను, బాధలను, కష్టాలను మైమరపించి మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచుతాయి. మనకి నచ్చిన మ్యూజిక్ వింటూ యోగాసవాలు వేస్తే ఒత్తిళ్ల నుంచి 100% దూరంగా ఉండవచ్చు. మనిషిని కదిలించి కరిగించే మహత్తరశక్తి సంగీతా నిది. అలాగే వివిధ రకాల భంగిమలతో శరీరాన్ని కదిలిస్తూ క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తే శరీరంలో కొవ్వును కరిగించి ఆరోగ్యవంతంగా ఉంచే మహత్తరశక్తి యోగాది. పనులు చేసుకునే పల్లె జనాలు పాటలు పాడుతూ సంగీతం వింటూ సేదతీరుతుంటారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే పట్టణ జనాలు రోజు యోగా సాధన ద్వారా అధిక ఒత్తిడి నుంచి రిలాక్స్ అవ్వవచ్చు. ఇలా మానవ జాతి మనుగడకు వికాసానికి పరిపూర్ణ ఆరోగ్యానికి వందల ఏళ్ల నుంచి తోడ్పడుతున్న తారక మంత్రాలు సంగీతం, యోగ. సంవత్సరంలోనే 365 రోజుల్లో అత్యంత ఎక్కువ పగటి సమయం ఉండే జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ సంగీత దినోత్సవం, యోగా దినోత్సవం రెండు మిలితమై ఈ రోజున జరుపుకోవడం మనమంతా ఎంతో సంతోషించదగ్గ విషయం. అంతర్జాతీయ సంగీత దినోత్సవం వెర్సస్ యోగాదినోత్సవ శుభాకాంక్షలు.

- పి. లక్ష్మి

## చెలి చిట్కా

మందారపూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.



# ఆరోగ్యయోగము

నేడు
అంతర్జాతీయ
యోగా దినోత్సవం

హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమైన యోగాన్ని శాస్త్రీయంగా క్రోడికరించిన ఆధ్యుడు పతంజలి క్రీ.పూ 100-500వ శకము మధ్యకాలములో పతంజలి యోగ సూత్రాలను రచించినట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. వేదములు, పురాణములు, ఉపనిషత్తులు, రామాయణము, మహాభారతము, భాగవతము, భగవద్గీతలలో యోగా ప్రస్థావన కలదు. వాటి నుంచి పతంజలి క్రోడీకరించినవే యోగసూత్రాలు సూత్రము అంటే దారము దారములో మణులను చేర్చినట్లుగా యోగసూత్రాలను పతంజలి ఒకచోట కూర్చి మనకు అందించెను వాటిలో హఠయోగ ప్రదీపిక, శివ సంహిత ప్రధాన భాగాలు అంతర్భాగాలైనకర్మయోగము, జ్ఞానయోగము, రాజయోగము, భక్తియోగము మొదలగునవి హిందూతత్త్వములో భాగాలు భగవద్గీతలో యోగములు 18 అధ్యాయములుగా విభజించి చెప్పబడినవి.

యోగము అనే పదము 'యుజ్' అనే ధాతువు నుండి ఉత్పన్నమైనది యుజ్ అంటే కలయిక యుజ్యతేఏతదితియోగ' యుజ్యతే అనేన ఇతియోగ' వంటి నిర్వచనాల ద్వారా ఏర్పడినది. యోగమనగా ఇంద్రియములను వశపరచుకొని చిత్తమును ఈశ్వరుని యందు లయంచేయుట, ఇంద్రియములను వశపరచకొనుటకు శారీరక వ్యాయామ ప్రక్రియలనే లౌకికంగాయోగా అని వ్యవహారించటం జరుగుతోంది. ఇంద్రియ విగ్రహము కలిగినప్పుడు మనసు ఏకాగ్రతతో ధ్యానసాధన చేసి మోక్షసాధన చేయగలము. ఇటువంటి ఏకాగ్రతతో పరమార్థతత్త్వమునకు త్రోవ చేసుకొని పోవచ్చును. ఆత్మతనలోని గూఢంగా ఉన్న నిజశక్తిని సాధిస్తుంది. ఇలా అంతరంగికమైన శిక్షణకుభిన్న మార్గాలున్నాయి. వాటిని వివిధ యోగవిధానాలలో సూత్రకారులు విభజించారు. యోగము అనగాసాధన, అదృష్టము అనే రెండు అర్థాలున్నాయి.

భారతీయ తత్త్వ శాస్త్రములోని ఆరు దర్శనాలలో 'యోగ' లేదా యోగదర్శనము' వ్యాయామసాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం, ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగము మోక్ష సాధనలో భాగమైన ధ్యానం, అంత దృష్టి,పరమానంద ప్రాప్తిలాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది హఠయోగములో భాగమైన శారీరక ఆసనాలు శరీరారోగ్యానికి, మానసిక వికాశానికి, శరీరధారుఢ్యానికి, ముఖవర్చస్సు ఇనుమడింప చేయటానికి దోహదం చేస్తాయి.మనకిప్రధానంగా ఆరోగ్యమే మహాభాగ్యముకనుకయోగాసనాలగురించి తెలుసుకోవాలి.

యోగాసనాలు 15 విధాలుగా ఉన్నాయి. ఓంకారము, పద్మాసనము, సిద్ధాసనము, గోముఖాసనము, చక్రాసనము, ధనురాసనము, పవనముక్తాసనము, మకరాసనము, మత్స్యాసనము, భుజంగాసనము, శశాంకాసనము, వజ్రాసనము, ఉదరాకర్షనాసనము, హలాసనము మరియు సర్వాంగాసనము.

ఈ విధమైన ఆసనాలు శిక్షణపొంది నిత్యము సాధనట్లయితే శరీరధారుఢ్యము, ఆరోగ్యము పొందవచ్చును. అయితే ఇవి శరీరమునంతటిని ప్రభావితముచేసి ఆరోగ్యవతమైన ఫలితాలిస్తాయి. స్వరసాధన, శుద్ధిక్రియలు, యోగికంగాసూక్ష్మ, స్థూల ఆసనాలు లేక వ్యాయామము లేక ఆసనాలు ఒకదాని కొకటి సంబధము కలిగి ఉన్నాయి. ఇవి ఒక క్రమములో చేసినట్లయితే అధిక ప్రయోజనము పొదవచ్చును. మనస్సును కా క్రోదాధిషడ్వికారముల నుండి దూరంచేసి బ్రహ్మ లేక పరమేశ్వరునితో జోడించటం యోగాభ్యాసముతోనే సాధ్యపడుతుంది. నిత్యము ఓంకార సాధన చేయాలి.

యోగిక స్థూల వ్యాయామము 5 విధాలుగా చేయవచ్చును సూర్యనమస్కారములు, సార్వంగపుష్టి, ఉత్కర్షణము, రేఖాగతి, ఊర్ధ్వగతి, హృద్గతి, యోగసూత్రములనే అష్టాంగయోగము అని కూడా వ్యవహరిస్తారు.యోగిక సూక్ష్మ వ్యాయామము 10 విధాలుగాచేయవచ్చును అవి అవిప్రార్థన, బుద్ధిలేదాధృతి, శక్తివికాసాలు, స్మరణ, మేధాశక్తి, నేత్రశక్తి, కర్ణవక్తి, మెడశక్తి, బాహుశక్తి, భుజబంధశక్తి. పతంజలియోగ సూత్రులుము (అష్టాంగయోగము)...

**యమము:** అహింస, సత్యవచనము, బ్రహ్మచర్యము, పాపరహితము, పరులవస్తువులను ఆశించకుండుట, ఈ ఐదు వ్రతములు యమము.

**నియమము:** శౌచం, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము నియమములు అని వేదాంత సారం చెబుతుంది. తపము, సంతోషము, అస్తిక్యము, దానము, దేవతాపూజ, సిద్ధాంతము, శ్రవణము, మనోనిగ్రహము జపము, అగ్ని కర్మ ఇవి నియమములని తంత్రసారము చెబుతున్నది.





**ఆసనం :** 'ఆసనం' అంటే మనస్సును ఆత్మతో సంధానం చేసి స్థిరంగా ఉండటం. దీనినే స్థిరసుఖాసనం అన్నారు.

**ప్రాణాయామం :** శరీర స్పందనలన్నింటినీ క్రమబద్ధీకరించడమే ప్రాణాయామం. ప్రాణాయామము వలన దేహ దోషాలు తొలగుతాయి. ప్రణవం (ఓంకారం)తో ముమ్మారు ప్రాణాయామం (పూరకకుంభ కరేచకాలతో) చేయాలి.

**ప్రత్యాహారం :** ఇంద్రియ జనితములైన బాహ్య ప్రపంచ శబ్దములు దృశ్యముల నుండి దృష్టిని గ్రహించి అంతరంగముపై చింతించుట ప్రత్యాహారము.

**ధారణ :** ధారణ అంటే బ్రహ్మమును హృదయములో ధరించుట. ఇది మనోస్థితి

**ధ్యానము :** ధ్యేయ వస్తువుపై మనసును లగ్నము చేసి, అన్య పదార్థములను గమనించక, నిశ్చలమైన మనసుతో ధ్యేయ వస్తువైన ఈశ్వరుని గురించిన చింతలో ఉండుటయే ధ్యానము.

**సమాధి :** నిత్య మూశుద్ధమైన బుద్ధితో కూడి, సత్యమైన ఆనందముతో కూడిన తురీయ స్థితిలో అహంబ్రహ్మాస్మి అనే ఎరుక కలిగియుండు అవస్థయే సమాధి.

నిత్యము ఆసనములను క్రమబద్ధముగా చేయుచూ నూరు వసంతాల జీవితము ఆరోగ్యకంగా సంతోషంగా జీవించ వచ్చును. భారతదేశములో 21 జూన్ 2016 నుంచా యోగా దినోత్సవవము జరుపుకుంటు న్నాము. ఆరోగ్యమే మనకు ప్రధాన భాగ్యము కనుక ఆరోగ్యంతో ఉంటే అభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచన కలుగుతుంది. ప్రయత్నిస్తే తప్పక కార్యరూపందాల్చి అభివృద్ధికి బాటలువేస్తుంది.

అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు.

- డా. దేవులపల్లి పద్మజ

# మొటిమల మచ్చలు పోవాలంటే...

ముఖంపై ఏర్పడిన మచ్చలు లేత రంగులో ఉంటే దాని పైన తేనె రాయాలి. ఒకవేళ మచ్చలు ముదురు రంగులో ఉంటే ఈ ప్యాక్‌ని ప్రయత్నించండి. ముందుగా ఒక కీరా దోసను తీసుకోండి. దానిపై తొక్కను తొలగించి లోపలి భాగాన్ని పేస్ట్‌లాగా చేయాలి. ఈ



పేస్ట్‌ని ఒక టేబుల్ స్పూన్ తీసుకొని అంతే మొత్తంలో బార్లీ పిండిని కలపండి. ఈ రెండిటినీ ముద్దలాగా చేసి ఎక్కడైతే మచ్చలు ఉన్నాయో అక్కడ అప్లై చేయండి. అలా 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రంగా కడుక్కోండి ఇలా మూడు నెలలపాటు వారానికి నాలుగుసార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. అలాగే మొటిమలు రాకుండా ఉండడం కోసం ఆయిల్ ఫుడ్ తక్కువగా తీసుకోవడం, పిల్లో కవర్స్ ఎప్పటికప్పుడు మార్చుకోవడం, నీళ్ల ఎక్కువగా తాగడం.. వంటివి చేయాలి. కీరా, బార్లీ..రెండూ సహజసిద్ధమైనవే అయినా.. ముఖానికి రాసే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. ❑

# ఆరోగ్య మెంతి..

ఆకు కూరలు తింటే మంచిదని వినే ఉంటాం. అందులో మెంతి కూరది ప్రత్యేక స్థానం. చలువ చేసే ఈ కూరలో పోషకాలూ ఎక్కువే అంటారు నిపుణులు.

- మెంతికూరలో ఫోలిక్ యాసిడ్, థయామిన్, విటమిన్ ఎ,బి6, రైబోఫ్లెవిన్, నియాసిన్ వంటి కీలక పోషకాలు, ఐరన్, క్యాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. కాళ్లనొప్పులు వంటివీ తగ్గుతాయి.
- లావుగా ఉన్నామని బాధపడే వారు మెంతికూరను తరచూ తినడం మేలు.ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి బరువును అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుంది.
- నెలసరి సమయంలో మహిళలు పొత్తికడుపు, నడునొప్పితో ఇబ్బంది పడతారు. ఇలాంఇవారు పీరియడ్స్ సమయంలో ఈ ఆకుకూరను తినడం వల్ల



# ఉద్యోగినికి సమయమేది ?

గృహిణికి ఇల్లు చక్క బెట్టడం, పిల్లల బాధ్యతలతో సరి పోతుంది. ఒక ఉద్యోగినైతే? ఆఫీసు పని అదనం. వీటన్నింటిలో పడి మీ గురించి పట్టించుకోవడం మర్చిపోవద్దు అంటున్నారు నిపుణులు.

- ఎంతసేపూ పిల్లలకు, ఆయనకు అన్నీ సమకూర్చాలి.. సమయానికి వాళ్లను స్కూలు, ఆఫీసుకు పంపాలన్న తొందరేనా? మనసు, శరీరం రెండూ అలసిపోతాయి. ఉద్యోగం చేస్తున్నా ఇంట్లోవాళ్లకి సరిగా అమర్చడం లేదని భావించే ఆడవాళ్లే ఎక్కువ. ముందా భావన పక్కపెట్టండి. రెండు రకాలుగూ శరీరాన్ని కష్టపెడుతున్నారని గ్రహించి.. రోజూ కొంత 'నా సమయం' అని కేటాయించుకోండి. ధ్యాన, నింపాదిగా తాగే కాఫీ, చిన్నపాటి వ్యాయామం. ఆ వేళల్లో ఏదైనా చేయొచ్చు.
- 'బుజ్జదానికి ఇది నచ్చదు' పెద్దాడికి ఫలానాది ఇష్టం అని ఎంచి చేస్తుంటాం. మరి మీ సంగతేంటి? ఏదో ఒకటి నోట్లో వేసుకొని బస్సుకోసం పరుగు తీయడమేనా? ఇంట్లో వాళ్లందరి గురించీ ఆలోచించేప్పుడే 'మరి నాకు?' అన్నప్రశ్న వేసుకోండి. ఎంత హడావుడిలో ఉన్నా పోషకభరిత ఆహారం తీసుకోవాల్సిందే ఒక్కసారిగా కుదరకపోతే ఇంట్లో కొంచెం. బస్సులో పండ్లు ఆఫీసులో స్నాక్స్‌గా నట్స్. ఇలా ప్లాన్ చేసుకున్నా మంచిదే.
- ఇంట్లో ఎలా ఉన్నా ఆఫీసులో నీరసంగా ఉంటే ఉద్యోగినులకు కుదరదు. ఆస్తమానూ పనంటూ తిరిగుతోంటే శరీరానికి మాత్రం ఉత్సాహం ఎక్కడ్నుంచి వస్తుంది? యోగా, నడక, డ్యాన్స్ నచ్చినదానికి 30 నిమిషాలు వీలు చేసుకోండి. ఒత్తిడి తగ్గడమే కాదున శరీరానికి ఉత్సాహం.
- ఉదయాన్నే పనులన్నీ చకచకా పూర్తవ్వాలని ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిదే కానీ.. అలాగని నిద్రని మాత్రం త్యాగం చేయొద్దు. కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరే. వీటన్నింటినీ చక్కగా ప్లాన్ చేసేకుంటేనే శరీరం మనసు తేలికపడి మీ బాధ్యతలు ఇంకా మెరుగ్గా చేస్తారు. ❑



# వంటింట్లోనే తాజాగా !

కూరల్లో తాజా కొత్తిమీర, పుదీనా పడితే రుచే మారిపోతుంది కదా! వాటిని వంటింట్లోనే పెంచేసుకోండి. మొక్కలు పెంచిన అనుభూతితోపాటు కిచెన్ కూడా పరిమళాలతో నిండిపోతుంది. పెద్ద శ్రమా అవసరం లేదు.

- కొత్తగా పెంచుతున్నారా ? విత్తనాలు విత్తి మొక్కలు మొలిపిద్దామనే ప్రయత్నం వద్దు. తీరా అవి రాకపోతే నిరాశ. మార్కెట్‌లో కొనేప్పుడే మంచి సువాసన ఇచ్చేవి వేర్లతో సహా ఉన్నవి ఎంచుకోండి. వాటిని కాడల వరకూ కత్తిరించి, వేర్లు నీళ్లలో మునిగేలా ఏదైనా పాత్రలో ఏర్పాటు చేస్తే సరి.
- ఎక్కడ పెంచుతున్నామన్న దానిపైనా మొక్క పెరుగుదల ఆధారపడి ఉంటుంది. కాబట్టి, నీళ్లలో ఉంచిన మొక్కలకు కొత్తవేర్లు రావడం మొదలయ్యాక మట్టకుండీలోకి మార్చండి. వీటికికనీసం 4-5 గంటల సూర్యరశ్మి అవసరం. అలాగే ఎక్కువ గాలినీ తట్టుకోలేవు కాబట్టి, గాలి పెద్దగా వీచని ప్రదేశాన్ని



ఎంచుకొని అక్కడ ఉంచండి. ఆరోగ్యంగా పెరుగుతాయి. అతి నీటినీ తట్టుకోలేవు. ఉదయం కొద్ది మొత్తంలో నీరందిస్తే చాలు.

- చిన్న మొక్కలేకదాని చిన్నకుండీల్లో పెంచాలనుకోవద్దు. గుబురుగా పెరుగుతాయి కాబట్టి, స్థలం సరిపోదు. దీంతో సరిగా ఎదగలేవు. ఎప్పటికప్పుడు ఆకులనుకత్తిరించి వాడుకోండి. త్వరగా పెరగడమే కాదు.. సువాసనలూ వెదజల్లుగాయి. కత్తిరించడం కూడా ఉదయాన్నే చేస్తే మేలట. తాజాగాఉండటమే కాదు. ఎక్కువ ఎసెన్షియల్ ఆయిల్స్‌ని కలిగి ఉంటాయి. ఆహారానికి అదనపు పోషకాలతోపాటు శక్తినీ అందిస్తాయి.
- మొక్కల ఆరోగ్యం కోసమని ఎరువులు అందించడం మామూలే. అయితే నైట్రోజన్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి. చాలావరకూ సేంద్రియ ఎరువులకు ప్రాముఖ్యం ఇస్తేనే మంచిది. వాటినీ ఉదయం లేదా సాయంత్రం చల్లగా ఉన్న సమయంలోనే అందించాలి. ❑

# ఆత్మ జ్ఞానమే.. ధ్యానం !



**మనిషి మానసిక స్థితి మెరుగు** పడాలంటే ఆత్మ జ్ఞానం దర్శనంతో కూడిన ధ్యానం మనకు ఎంతో అవసరం. అని ప్రతీ ఒక్కరూ గ్రహించాలి. ప్రస్తుత కాలంలో మనిషి ఆలోచనల పరిపరి విధాలుగా పరిభ్ర విస్తుంటాయి. కనుక మన మానసికోల్లాసం కోసం మనమే ఈ ధ్యానం చేయాలి. ధ్యానం వలన ఆత్మ జ్ఞానం మనోవికాసం చెందుతుంది. అంటే మన చేసే తదేక జ్ఞానం ద్వారా ఆత్మ జ్ఞానం అలవడు తుంది. ఆత్మ జ్ఞానం గురించి తెలుసుకున్న వారికి, పరమ పద సోపానం అర్థం కాగలదు. ఈ పరమ పద సోపానం ద్వారా ధ్యాన పరులు అందరికి ఒక ఆత్మ స్థయిర్యం కలుగ జేయాలి. అందుకు ధ్యాన సాధన వారికి దోహదపడుతుంది. అట్టి వారు ధ్యాన ఫలం అనుభవించడం ఒక ఆనందం కాగలదు. ధ్యాన జ్ఞానం వలన ఇహలోక పరమార్థం ధ్యానం చేసే వారికి అర్థం అయిపోతుంది. ఆత్మ జ్ఞానం ద్వారా వీటిని వారు చవి చూస్తారు. అందుకే ఆత్మ జ్ఞానం అలవడాలంటే చాలా కష్టం అది అందరికి సాధ్యం కాదు. కొందరికే సిద్దిస్తుంది. అన్ని జన్మల కంటే మానవ జన్మ ఉన్నత మైనది. అట్టి మానవ జన్మ పరమార్థం ఈ ఆత్మ జ్ఞానం ద్వారా సిద్దిస్తుంది. ఆత్మ జ్ఞానం ధాన్యం ద్వారా మనకు లభించ గలదు. పరిపూర్ణ మైనటువంటి తదేక ధ్యానం ద్వారా ఎన్నో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చును. ఈ విషయం పూర్వ కాలంలో మహామునులకు సైతం తెలుసు. మనసు అదుపులో పెట్టుకోవడానికి మనిషికి ఈ ధ్యానం, ఆత్మ జ్ఞానంతో నిండింది కనుక మన నిత్య జీవితంలో ఇవి ఎంతో ఉపయోగపడుతాయి. ధ్యానంతోనే మనో వికాసం, ధ్యానం తోనే ఆశయ సిద్ధి, ధ్యానంతోనే బుద్ధి కుశలత అన్నీ ఉత్తమ సుగు ణాలు, ఈ ధ్యానం వలన మనకు ఏర్పడతాయి. కనుక ధ్యానం గురించి ఆత్మజ్ఞానం గురించి, తెలుసు కోదలచినవారు కొంత సమయాన్ని కేటాయిస్తే బాగుంటుంది. అప్పుడు అన్నింటా విజయం మనదే కాగలదు. అందుకోసం అందరూ ప్రయత్నించాలి. ❑

ఆధ్యాత్మికం

# మెనోపాజ్‌తో చర్మ జాగ్రత్తలు

నెలసరినిలుస్తున్న సమయంలో చర్మం పలురకాలుగా ప్రభావితమవుతుంది. ఈస్ట్రోజన్ హార్మోన్ తగ్గడంతో ఈ మార్పులు చోటు చేసుకుంటాయంటున్నారు నిపుణులు. దీనివల్ల కలిగే పరిణామాల గురించి, అలాగే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఇలావివరిస్తున్నారు.

కొల్లాజెన్ ఉత్పత్తికి కారణమయ్యే ఈస్ట్రోజన్ తగ్గడంతో చర్మంలో పలు శాశ్వత మార్పులు మొదలవుతాయి. ముఖ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. చర్మం కింద కొవ్వు తగ్గుతుంది. దీంతో ముఖమంతా పొడిబారి, ముడతలు, గీతలు ఏర్పడతాయి. ఈ సమస్యను పూర్తిగా నివారించలేపోయినా ముందస్తుగా తీసుకునే కొన్ని జాగ్రతలు ఈ ప్రభావానికి త్వరగా చేరుకోకుండా చూస్తాయి. కొందరిలో 40లోకి అడుగుపెడుతున్నప్పుడే మెనోపాజ్ లక్షణాలు మొదలవుతాయి. వీరి చర్మం త్వరగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది. అందుకే 40 దాటిన వెంటనే ఈస్ట్రోజన్ స్థాయులను వైద్య పరీక్షల ద్వారా తెలుసుకోగల గాలి. దీనికి తగినట్లుగా ఎసెన్షియల్ ఆయిల్ మర్దన, సబ్బు వంటి వాటిని కాకుండా డీహైడ్రేషన్‌కు దూరంగా ఉంచే క్లెన్సర్ విని యోగించాలి. సెరామైడ్స్, షియా బటర్,ఫ్యాటీ యాసిడ్స్, గ్లిసరిన్ వంటి వాటితో తయారుచేసే మాయిశ్చరైజర్లు వాడటం మంచిది.

**రెటినాల్‌తో...** 30 ఏళ్లు నిండినప్పటి నుంచి కొంచెం కొంచెంగా చర్మంలో కొల్లాజెన్ తగ్గడం మొదలవుతుంది. మెనోపాజ్ స్థాయికి వచ్చే సరికి దీని ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోతుంది. దీంతో ముఖచర్మంలో మార్పులు కొట్టొచ్చి నట్లు కనిపిస్తాయి. దీన్నుంచి దూరంగా ఉండాలంటే ముఖానికి సీరం అప్లై చేయడం మంచి ఫలితాన్నిస్తుంది. చర్మాన్ని మృదువుగానూ మారు స్తుంది. సి విటమిన్ ఉండే సీరం లేదా దీనికి బదులుగా సప్లిమెంట్ తీసుకున్నా ప్రయోజనమే. చర్మాన్ని మరికొన్ని రోజులపాటు మృదువుగా ఉంచడానికి ఇది ప్రయత్నిస్తుంది. అలాగే ఈస్ట్రోజన్ తగ్గుతున్నప్పుడు హార్మోన్లలో చోటు చేసుకున్న మార్పులు చర్మంపై మచ్చలకు కారణమవుతాయి. ఈ సమయంలో చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచే రెటినాల్‌ను ఉపయోగిస్తే ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి మురికిని చేరనివ్వదు. దీంతో మొటిమల సమస్య నుంచి బయటపడొచ్చు. అదే సమయంలో చర్మంపై ఏర్పడే గీతలకూ దూరంగా ఉండొచ్చు. దీంతోపాటు సన్‌స్క్రీన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఉత్పత్తులు చర్మాన్ని పొడిబారనివ్వవు. మెనోపాజ్ ప్రభావం చర్మంపై త్వరగా పడకుండానూ పరిరక్షిస్తాయి. ❑

# వంకాయతో పిజా



**కావల్సినవి :** వంకాయ - ఒకటి పెద్దది, పిజా సాస్- అరకప్పు, చీజ్ తురుము - పావు కప్పు, ఆలివ్‌లు- మూడు (చక్రాల్లా కోయాలి), నూనె - అరచెంచా, ఉప్పు-తగినంత

**తయారీ :** వంకాయలను కాస్త లావుగా చక్రాల్లా కోసి పెట్టుకోవాలి. ఆ ముక్కలకు నూనె రాసి పైన ఉప్పు చల్లాలి. రెండు నిమిషాల తరువాత వాటిపై పిజా సాస్, చీజ్ తురుము, స్లైసులుగా కోసిన ఆలివ్‌లు వేయాలి. ఈ ముక్కల్ని పెనంపై సన్ననిమటపై కాలిల్చాలి. కాసేపటికి ఈజ్ కరుగుతుంది. అప్పుడు పొయ్యి కట్టేయాలి. అంతే వేడివేడి వకంఆయ పిజా సిద్ధం దీన్ని అప్పటికప్పుడు కట్టేయాల. అంతే వేడివేడి ంకాయ పిజా సిద్ధం. దీన్ని అప్పటికప్పుడు తినేయొచ్చు. ❑

# వైభవంగా జగన్నాథస్వామి రథయాత్ర



ఇచ్ఛాపురం, జూన్ 20 ప్రభాతవార్త

జగన్నాథస్వామి రథయాత్ర వైభవంగా సాగింది. ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం జగన్నాథస్వామి, బలభద్ర,సుభద్ర సమేత సుదర్శన సమేతగా రథంపై కొలువుదీరారు. దాసన్నపేట వద్ద గల ఇంద్రజిమ్నం వరకు రథయాత్ర వైభవంగా సాగింది. విచిత్ర వేషధారణలు, హాస్యవల్లరి, సంగీతవిభావరి, జేగంటలు, శంభుస్వరాలు, మంగళవాయిద్యాలతో రథాయాత్ర జరిగింది. ఉదయంపూట పూజల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఎంపీపీ బోర పుష్ప,జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పిలకసంతు, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

# సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ఇచ్ఛాపురం, జూన్ 20 ప్రభాతవార్త



బెల్లుపడ 13వ వార్డులో సీసీరోడ్డు నిర్మాణపనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. 6లక్షల రూపాయల నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, ఎఈ పృద్వీ,కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, నీలాపు లక్ష్మి, ఆదిరెడ్డి, తేజేశ్వరరావు,సాలిన ఢిల్లీ, నీలాపు ఢిల్లీ, బుడ్డెపు త్రినాధ్, పిలకవిజయభాస్కర్, పిలక సంతు, ప్రకాశరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాహుదానదిలో ధ్వంసమైన పైప్‌లైన్‌పనులు పరిశీలించారు. గ్రానైట్ రాయి వల్ల పైప్‌లైన్ ధ్వంసం కావడంతో నీటి సరఫరా నిలిచిపోవడంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం ప్రతిభా అవార్డులు

ఇచ్ఛాపురం, జూన్ 20 ప్రభాతవార్త



బ్రెయిన్‌డెడ్‌తో మృతి చెంది అవయవ దానం చేసిన సోంపేట 10వ తరగతి విద్యార్థి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందజేశారు. రవీంద్రభారతి పాఠశాల ఆవరణలో కిరణ్‌చంద్ తల్లిదండ్రుల చేతుల మీదుగా పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు 5వేల రూపాయల స్కాలర్‌షిప్ నగదు మరియు మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, సర్పంచ్ ప్రతినిధి నగిరి శరత్, వైస్‌సర్పంచ్ మల్లా వెంకటరమణ, హెచ్ఎం సింహాచలం, బచ్చుజగన్, పాతిర్ల గిరిబాబు పాల్గొన్నారు. శ్రీరాంపురం మార్పు సంధ్య, కొళిగాం గానల శైలజ, బారువ కొత్తూరు సిరిగిడి లయశ్రీ, బేసిరామచంద్రాపురం కరగాన మాధురి, బారువ అంజి, బొరివంక జన్ని కీర్తన, బురదపాడు గేదెల నందిని, బి.గొనపపుట్టుగ సారంగి ఇందు, బేసిరామచంద్రాపురం రవీంద్రబాడిత్య, ఇచ్ఛాపురం లాడి కృష్ణవేణిలు ఈ బహుమతులకు ఎంపికయ్యారు.

# కొత్తూరులో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందితో సమీక్ష సమావేశం

కొత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త



మండలం స్థానిక రామాలయం వద్ద స్టేట్ రిసోర్స్ పర్సన్ దేవుళ్లు ఆధ్వర్యంలో మంగళవారం కొత్తూరు డివిజన్ ఏడిఎ బి.రాజగోపాల్ ఎపిసిఎన్ఎఫ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రస్తుత సంవత్సరం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం వల్ల ప్రతి సిబ్బంది బులిరాగి కొర్ర వంటి చిరుధాన్యాల సాగుపై శ్రద్ధ చూపాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అదే విధంగా నవధాన్యాల సాగు పంటలను క్షేత్రసందర్శన స్టేట్ రిసోర్స్ పర్సన్ దేవుళ్లు చూడడం జరిగింది. అనంతరం సీడ్ ఫెల్లెజేషన్ వరిలో విత్తన గుళికలు తయారీ చేయడమైంది. వర్షాభావ పద్ధతుల్లో ఎద వేసుకునే వారికి ఇదొక డెమో ప్లాట్ మాదిరిగా ప్రయోగం చేస్తున్నట్లు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ చెప్పడం జరిగింది. అలానే రైతులకు అందుబాటులో గట్లపై కంది వేసుకోవడానికి ఆర్‌బికెల వద్ద ఉంచినట్లు ఎడిఎ బాబాజీ సిబ్బందికి తెలియజేశారు. ఈకార్యక్రమానికి ఎస్ఆర్‌పి దేవుళ్లు, ఎడిఎ రాజగోపాల్, మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, సంజీవరావు, వెలుగు కార్యకర్త పి.శ్రీనివాసరావు, సిబ్బంది హాజరయ్యారు.



# ఘనంగా జగన్నాధుని రథయాత్ర

సంతబొమ్మాళి, జూన్ 20 ప్రభాతవార్త

శ్రీజగన్నాధ రథయాత్ర సందర్భంగా సంతబొమ్మాళి, కోటపాడు,కొత్తూరు, వడ్డితాండ్ర గ్రామాల్లో జగన్నాధుని రథయాత్ర మంగళవారం ఘనంగా జరిగింది. జగన్నాథస్వామిని రథంపై ఊరేగింపు నిర్వహించారు. మత్స్యకార సామాజికవర్గంకు చెందిన కంద్ర కులస్తులు ఏటా ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. స్వామిని భజనలు మంగళ వాయిద్యాలతో పురవీధుల్లో ఊరేగింపు చేస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సతీష్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, మాజీ సర్పంచ్‌లు చాట్ల అప్పలరాజు, అప్పలస్వామి, మత్స్యకారులు,యువత భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ

పలాస, జూన్ 20 ప్రభాతవార్త



వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, చంద్రబాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని మాజీ ఎంపీపీ జి.వసంతస్వామి అన్నారు. టీడీపీ మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పాతటెక్కలి పంచాయతీ లింగాలపాడులో మంగళవారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో సంక్షేమం పరుగులు పెడుతుందని అన్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోకి ప్రజల నుంచి విశేషస్పందన కనిపిస్తుందని అన్నారు. మహానాడులో టీడీపీ మేనిఫెస్టోను చంద్రబాబు ప్రకటించిన నుంచి వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. వైసీపీ ఆరాచక పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మినీ మేనిఫెస్టోని వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జ్ కర్ని రమణ, పిరియా శివప్రసాద్, బాలక గిరి, కె.అప్పారావు, ఎం.పాపారావు, సైన బాలాజీ, ఎం.జోగారావు, అఖిల్, మోహనరావు, దానేసు, తుంబనాధం తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా జగన్నాధుని రథోత్సవం

కంచిలి, జూన్ 20 ప్రభాతవార్త

రథయాత్ర సందర్భంగా జగన్నాధుని రథోత్సవ కార్యక్రమం కంచిలిలో కనుల పండువగా సాగింది. మఠంకంచిలి జగన్నాథస్వామి దేవాలయం నుంచి జగన్నాధ బలభద్ర, సుభద్ర దేవతామూర్తులను వేద పండితుల పూజలతో వందలాది భక్తుల చేతుల మీదుగా రథంపై ఉంచి గుడించా మందిరం వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. దీన్ని చూడడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రథయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కంచిలి ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే రథయాత్రలో రకరకాల స్వీట్ దుఖాణాలు, బొమ్మల దుఖాణాలు, తినుబండరాల దుఖాణాలు ఏర్పాటు చేశారు.

# ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహం

సోంపేట, జూన్ 20 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో గల రవీంద్రభారతి స్కూల్ ఆవరణలో మల్లారెడ్డి కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా కిరణ్‌చంద్ తల్లిదండ్రుల చేతుల మీద మెమెంటో, నగదు పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాసు, సీడ్ ఏపీ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నగిరి శరత్‌బాబు, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, జగన్, తేజ, ప్రిన్సిపాల్ సింహాచలం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పలాస ప్రెస్‌క్లబ్ యూనియన్ కీలక సమావేశం



పలాస, జూన్ 20 ప్రభాతవార్త

పలాసలో స్థానిక ప్రెస్‌క్లబ్ క్లబ్ అధ్యక్షులు నేతాజీ, కార్యదర్శి పొట్నూరు మురళికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పలాస ప్రెస్‌క్లబ్ యూనియన్ సమావేశం నిర్వహించారు. జరిగిన సమావేశంలో పలు కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా మంత్రి డాక్టర్ అప్పలరాజు సహకారంతో వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఇంటిస్థలాలను త్వరలో అందజేయనున్నట్లు తీపి కబురు చెప్పారు. ఎప్పటి నుంచో వేచి ఉన్న స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వృత్తిపరంగా పరిష్కరిస్తామన్నారు. అయితే వ్యక్తిగతంగా కొంత మంది తప్పుడు పనులు చేసి తగాదాలు తెచ్చుకుంటే సహకరించడానికి ఈ యూనియన్ ముందుకు రాదని కూడా నిర్మొహమాటంగా అధ్యక్షుడు నేతాజీ సమావేశంలో కుండ బద్దలు కొట్టినట్లు చెప్పడం విశేషం. ఈ సమావేశంలో అధ్యక్షులు, కార్యదర్శితో పాటు ఉపాధ్యక్షులు తులసి,కుమార్, బోస్, ఎలక్షన్ కమిటీ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టిన జగనన్న ఆణిముత్యాలు

మందస, జూన్ 20 ప్రభాతవార్త



మందస మండలం పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా ప్రశంసాపత్రాలతో పాటు నగదు బహుమతిని, మెడల్స్‌ను అందించి రాబోయే తరాలకు మార్గదర్శకత్వం చేస్తుందని పాఠశాల హెచ్ఎం నగిరి తారకేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యావ్యవస్థ ప్రతిష్ట చేసి విద్యారంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచేందుకు కృషి చేస్తుందని సిరిపురం, పొత్తంగి, బెలుపటియా సర్పంచ్‌లు హేమలత సాహు, దల్లి జానకిరెడ్డి, అగ్గున సూర్యారావు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన జగన్నాధ్ పంట నాగ నవీన్ జస్వంత్ పాణిగ్రాహి, మనీషాలకు పతకాలు, నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సోమనాథ్, సింహచలపతి, వైకుంఠరావు, ఢిల్లీరావు, నారాయణ, బాబూరావు, తనూజ, మోహనరావు, హరితరాణి, చౌదరి రమణారావు, మురళి వేణుగోపాల్, ఈశ్వరరావు, జగన్నాధం, కామేశ్వరరావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాస్వామ్యమా?



మందస, జూన్ 20 ప్రభాతవార్త

మందస మండలం హరిపురం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భావన దుర్యోధన, దాసరి తాతారావు, బమ్మిడి కర్రయ్య, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, ముడుముంచి నవీన్‌కుమార్, తమ్మినేని ధనుంజయ తదితరులు మాట్లాడుతూ బాలిగాం గ్రామంలో తమ జెండాను కొంత మంది అర్ధరాత్రి సమయంలో ధ్వంసం చేయగా, దాన్ని పునర్నిర్మించేందుకు మాజీ మంత్రి అక్కడకు చేరుకున్నారని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా ఉన్న సమయంలో ఇన్‌చార్జ్ డీఎస్పీ అక్కడకు చేరుకుని భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. ఒక వ్యక్తికో లేదా ఒకపార్టీకో కొమ్ము కాయడం సరి కాదని, తెలుగుదేశంపార్టీ జెండా దిమ్మ నాలుగు దశాబ్దాలుగా అక్కడే ఉందని, రోడ్డుకు అడ్డంగా ఉందనుకుంటే అక్కడికి నాలుగు మీటర్ల దూరంలో వైసీపీ జెండా దిమ్మ కూడా ఉందని గుర్తు చేశారు. తమ పార్టీకి చెందిన జెండాను పునరుద్ధరణ చేశాక మళ్లీ పోలీసులు జేసీబీలతో తొలగించడాన్ని తప్పుబట్టారు. శాంతియుతంగా, సౌమ్యంగా ఉండే మాజీ మంత్రి శివాజీ పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చేశాము అని గొప్పలు చెప్పుకోకుండా ఆచరణలో పెట్టాలని, రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు ఇచ్చేందుకు దృష్టి సారించాలని,సాగునీటి కాలువలు, చెరువుల్లో పూడికలు తీయాలని కోరడం అయ్యిందని, కబ్జాలకు కేంద్రబిందువు లాంటి మీరు శివాజీ గుణగణాలను శంకిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేనాయుడు, బైరిశెట్టి గున్నయ్య, పుల్లా వాసు, సిర్ల కృష్ణారావు, జోటియా హరికృష్ణ, కొండపల్లి నారాయణరావు, కనగల తేజ, దాసరి వాసు, పుచ్చా భాస్కరరావు, తలగాన రాజశేఖర్, బూరగాపు శంకర్, సవర ఢిల్లీరావు, కొర్రాయి బాలకృష్ణ పాల్గొన్నారు.

# రోఫ్, పిడిలైట్ అత్యాధునిక టైల్ ఫిక్సింగ్‌పై అవగాహన ప్రచారం

సరుబుజ్జిలి, జూన్ 20 ప్రభాతవార్త

నిర్మాణ, రసాయనాల తయారీలో అగ్రగామిగా ఉన్న పిడిలైట్, టైల్ ఫిక్సింగ్ కోసం ట్రెడిషనల్ సెలక్షన్ ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పెంచే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుధాన్షు వాట్స్ తెలిపారు. సిమెంట్‌తో సహా సంప్రదాయ టైల్ ఫిక్సింగ్ పద్ధతుల ఫలితంగా పగిలిన టైల్స్, డీబాండింగ్, పడిపోతున్న టైల్స్ అనస్తీటిక్‌తో కస్టమర్ నిరాశను ప్రచారం వివరిస్తుందని పేర్కొన్నారు. టైల్స్ వాడకం గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన మార్పుకు గురైందన్నారు. సంప్రదాయ టైల్‌ఫిక్సింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండడం వల్ల కొత్త యుగం కస్టమర్ల అభివృద్ధి చెందుతున్నా అవసరాలకు అనుగుణంగా ఉండకపోవచ్చన్నారు.

# కాలేయ వ్యాధితో బాధ పడుతున్న అబ్బాయికి ఆర్థిక సహాయం



నరసన్నపేట, జూన్ 20 ప్రభాతవార్త

నరసన్నపేటలోని కొత్తవీధిలో గతంలో నివశించిన కొండక ఆదినారాయణ కుమారుడు తీవ్రంగా కాలేయ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక సేవాప్రతినిధి మార్పు విజయ్‌కుమార్ స్పందించారు. తాను స్వయంగా బాధితుని ఇంటికి వెళ్లి పూర్తి విషయాలు తెలుసుకున్నారు. ఆర్థిక సాయం చేయడానికి పూనుకున్నారు. అదే తడువుగా తన మిత్రుల వద్ద బాధితుని కష్టం గురించి చెప్పగా అందరూ స్పందించి తమకు తోచిన సహాయాన్ని అందజేశారు. మొత్తంగా మంగళవారం ఉదయం తంగుడు శ్రీధర్ ఇంటి వద్ద కాలేయ వ్యాధితో బాధ పడుతున్న అబ్బాయి తండ్రికి 1,85,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అబ్బాయి తండ్రి ఆదినారాయణ మా అబ్బాయి ప్రాణాలు కాపాడటానికి మీరు చేసిన ఆర్థిక సహాయం రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రం బృందం మార్పు విజయ్‌కుమార్, బి.ఠాగూర్, పొట్నూరు రమేష్, బొంతా సుబ్రహ్మణ్యం, నేతింటి ఎండు, వైశ్యరాజు శ్రీనివాస్, రాజు,పొట్నూరు సాయిసుధా, తంగుడు బాబి, ఊన్న సత్యన్నారాయణ, 22గుడ్‌ఫ్రెండ్స్ బ్యాచ్, గౌరీ, బుద్దాల దుర్గాప్రసాద్, దండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి : తిలక్

నందిగాం, జూన్ 20 ప్రభాతవార్త



క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. గత పది రోజులుగా కణితివూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బగాది రాకేష్ మెమోరియల్ క్రికెట్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విజేతాలకు సోమవారం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావుతో కలిసి తిలక్ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా తిలక్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందజేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్‌కుమార్, కవిటిఅగ్రహారం సర్పంచ్ బొమ్మాళి గున్నయ్య, ఎంపీటీసీ అంబోడి విష్ణు, పేరాడ రమేష్, కవిటి వెంకట్, బగాది నారాయణరావు, కూనపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆణిముత్యాలు కార్యక్రమంలో లహరికి సత్కారం

ఆమదాలవలస, జూన్ 20 ప్రభాతవార్త



ఏపీ మోడల్ స్కూల్ ఓవిపేటలో ఇంటర్మీడియెట్ చదివిన కెంబూరు లహరి బైపీసీ గ్రూపులో 981 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందినందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి మెడల్, సర్టిఫికేట్, లక్ష రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. మోడల్ కాలేజీ ఓవిపేట ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావుకు మెమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెంబూరు లహరి తల్లిదండ్రులు శ్రీనివాసరావు, పార్వతి దంపతులను కూడా సన్మానించడం జరిగింది. ఇదివరకే నియోజకవర్గంలో ప్రథమ స్థానం పొందినందుకు 15వేల రూపాయలు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందినందుకు 50వేల రూపాయలను విద్యార్థికి బహుకరించారు. కెంబూరు లహరిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

# సీసీరోడ్డుకు శంకుస్థాపన

సోంపేట, జూన్ 20 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో గల బనిశెట్టివీధి చివరలో సీసీ రోడ్డుకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతిలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, వార్డు మెంబర్లు, పొందర లోకనాథం, పిట్ట సంతోష్, ఈపరి రవి, కోల నారాయణ, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు మృతి



కోటబొమ్మాళి,జూన్ 20 ప్రభాతవార్త

మండలం సరియాపల్లి గ్రామానికి చెందిన చల్ల సింహాచలం (26) సోమవారం రాత్రి హరిశ్చంద్రపురం జాతీయ రహదారి వంతెన కింద రైలు కింద పడి మృతి చెందాడు. ఈయన అనకాపల్లి సమీపంలో ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ సోమవారం రాత్రి హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌లో సుమారు 10.30 గంటల ప్రాంతంలో రైలు దిగి రాత్రి 11.30 గంటల సమయంలో గూడ్సు రైలు కింద పడి మృతి చెందాడు. ఈయన తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందగా తల్లి చిన్నమ్ముడు, తమ్ముడు లోకేష్‌లు ఉన్నారు. స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహం మంగళవారం సాయంకాలం అంత్యక్రియలు నిర్వహించారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ

కోటబొమ్మాళి, జూన్ 20 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ సహాయకులు, డిజిటల్ సహాయకులకు మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం.లోకనాథం, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, డిఎల్‌పిఓ ఈ.వెంకటరమణలు జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. మండలంలోని 27 సచివాలయాల పరిధిలో తహశీల్దార్, ఎంపీడీఓలు రెండు టీంలుగా ఏర్పడి సచివాలయాలను సందర్శించి లబ్ధిదారులకు అందవల్సిన సంక్షేమాలు గురించి చర్యలు తీసుకుంటారు. పది రకాలైన ధృవపత్రాలు అందించేందుకు చర్యలు చేపడతారు. అనంతరం వాలంటీర్లు లబ్ధిదారుల గృహాలకు వెళ్లి అవసరమైన వాటిని అందజేస్తారు. అలాగే రానున్న సీజన్‌లో కార్యదర్శులంతా అప్రమత్తమై తాగునీరు,పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి తులా రాజారావు, తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన జగన్నాధుని రధాయాత్ర



కోటబొమ్మాళి,జూన్ 20 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీజగన్నాధస్వామి వారి రధాయాత్ర ఆలయ పురోహితులు అరవిల్లి విశ్వనాధశర్మ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. వందలాది మంది భక్తులు జగన్నాధుని వెంట వచ్చి దర్శించుకున్నారు.

# చల్లవానిపేటలో జగనన్న ఆణిముత్యాలు

జలుమూరు, జూన్ 20 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేట లింగాలవలస జెడ్పీహెచ్ స్కూల్‌లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు ప్రోత్సాహకముగా జగనన్న ఆణిముత్యాలు పేరిట అవార్డు మంగళశారం ఇచ్చారు. చల్లవానిపేట జెడ్పీహెచ్ స్కూల్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పిల్లలకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వానగోపి, పిఎసిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి పొన్నాడ విజయకుమార్, వైస్ సర్పంచ్ ప్రతినిధి చిన్నాల మురళి, అదే విధంగా లింగాల జెడ్పీహెచ్ స్కూల్‌లో పాఠశాల స్థాయిలో ప్రథమ బహుమతి సాంబమూర్తికి 3వేలు, ద్వితీయ బహుమతి మమత రూ.2000, తృతీయ బహుమతి డి.సంతోష్‌కుమార్ రూ.1000 బహుమతులను మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని అవార్డులు ప్రధానం చేశారు. విద్యార్థులకు నగదుతో పాటు మెడల్, సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులు, జల్లు రమణమూర్తి, విశ్వనాధం, దమయంతి, చిట్టెమ్మ, కాత్యాయని, సిఆర్‌పి రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతి గడపకు ఆర్థిక తోడ్పాటు
## స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూన్ 20 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు ఆర్థిక తోడ్పాటు అందుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతితమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పిల్లల చదువు విషయానికొస్తే వారు ఎంత వరకు చదువుకున్నా మొత్తం ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో చిన్న చిన్న సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, స్థానిక నాయకులు బొడ్డేపల్లి నారాయణరావు, పొన్నాడ కృష్ణారావు,స్థానిక ఎంపీటీసీ పొన్నాడ అనసూయమ్మ,మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, తదితర వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి ఓటర్ల వెరిఫికేషన్ ..ఇంటింటికి వెళ్లనున్న బిఎల్ఓలు : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జూన్ 20 ప్రభాతవార్త

ఎన్నికల సంఘం ఆదేవాల మేరకు జూలై 1 నుంచి ఓటర్ల జాబితా వెరిఫికేషన్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. మంగళవారం జిల్లాకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1వతేదీ నుంచి బూత్‌స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితాను తనిఖీ చేస్తారని తెలిపారు. దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో అధికారులు పక్షపాతంతో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ పి.మురళీకృష్ణ, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, రాజకీయపార్టీల నుంచి వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, టీడీపీ ప్రతినిధి పిఎంజెబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి దుప్పల గోవిందరావు హాజరయ్యారు.

# చొక్కరవానిపేటలో సత్సంగ సమావేశం

సంతబొమ్మాళి, జూన్ 20 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ చొక్కరవానిపేటలోని శ్రీరుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో పూరిజగన్నాథ రథయాత్ర సందర్భంగా మంగళవారం సత్సంగ సమావేశం నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో గణపతి స్వామి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తెనాలి వాస్తవ్యులు వాసవిలు మాగం కృష్ణమూర్తి, ఢిల్లీశ్వరరావు, తేజరాస్వామి ఆధ్వర్యంలో యజ్ఞం, సత్సంగ మహాసభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాగం కృష్ణమూర్తి మాట్లాడుతూ ధర్మం కోసం న్యాయం కోసం సనాతన ధర్మం కోసం ఆంధ్రప్రదేశ్ ఆగమ శాస్త్ర ఆర్య సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మా జీవితాంతం సనాతన ధర్మం కోసమే పని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాలోనూ ఆర్య సమాజం నిర్మించడమే మా లక్ష్యమని తెలిపారు. అన్నదాన కార్యక్రమం హరినామ సంకీర్తన జరిగింది. స్థానిక ఎంపీటీసీ సూరాడ రాజారావు, చొక్కర ఆనందస్వామి, అంబటి ఎర్రమ్మ, తిప్పాన అప్పయ్య, నారంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ధోనీ లెజెండ్‌గా ఎలా మారాడంటే!



## ఆసక్తికర ఘటనను పంచుకున్న మాజీ క్రికెటర్

**న్యూఢిల్లీ:** ఎంఎస్ ధోనీ క్రికెట్‌లో ఈ పేరే ఓ సంచలనం. టీమిండియాకు రెండోసారి వన్డే ప్రపంచకప్ అందించినా ఐపిఎల్‌లో తన జట్టును అయిదోసారి విజేతగా నిలబెట్టినా ఆ క్రెడిటంతా మహేంద్రుడికే దక్కుతుంది. ఇలా తనదైన వ్యూహాలతో ముందుకు సాగుతూ ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తాడు ఈ దిగ్గజం. అతడి గొప్పతనం గురించి తెలిపే ఎన్నో ఘటనలు ఉన్నాయి. వాటిలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని మాజీ అటగాడు ఆకాశ్ చోప్రా పంచుకున్నాడు. తన ఆలోచనా విధానంతో ధోని ఓ లెజెండ్‌గా ఎలా మారాడో వివరించాడు. 2004లో టీమిండియా జింబాబ్వే, కెన్యా పర్యటనలో ఉంది. ఆ సమయంలో ధోనీ కంటే దినేశ్ కార్తీక్‌కు జట్టులో ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. మహీ రిజర్వ్ కీపర్‌గా ఉండగా డికె తుది జట్టులో ఉన్నాడు. ఓ

సమయంలో నెట్స్‌లో డికెకు ధోనీ బౌలింగ్ చేయడం చూశా. వెంటనే ధోనీ వద్దకు వెళ్లి ఎందుకు అతడికి బౌలింగ్ చేస్తున్నావు? అతడు నీకు పోటీ కదా. అతడు బాగా ఆడితే నీకు అవకాశాలు రావు కదా. నువ్వు బ్యాటింగ్ లేదా కీపింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఎందుకు బౌలింగ్ చేస్తున్నావు? అని ప్రశ్నించాను. వెంటనే దానికి ధోనీ నన్ను ఆపొద్దు, నేను బౌలింగ్ చేయాలి. నువ్వు బ్యాటింగ్ చేస్తానంటే నీకూ బౌలింగ్ చేస్తా అని బదులిచ్చాడు అని చోప్రా ట్విటర్ వీడియోలో ఆనాటి ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఆ తర్వాత ధోనీ ఆలోచనా విధానం ఇన్ని సంవత్సరాలుగా అతడిని ఓ విజయవంతమైన క్రికెటర్‌గా ఎలా మార్చిందో నాకర్థమైంది. అతడు ప్రపంచంలోనే గొప్ప క్రికెటర్‌గా ఎలా మారాడో తెలిసింది అని చోప్రా అన్నాడు. అప్పుడు ధోనీ చెప్పిన సమాధానంలోని అర్థం నాకు తెలిసింది. కావాలనుకున్నదాన్ని అతడు ఎలా సాధించగలిగాడో నాకర్థమైంది. ధోనీ , దినేశ్ కార్తిక్‌ను కానీ మరే ఇతర ఆటగాడిని కానీ పోటీగా అనుకోలేదు. అతడితోనే అతడు పోటీ పడ్డాడు.

అందుకే అంటుంటారు నీకు నువ్వే పోటీ. ఎప్పుడూ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండాలి అని అంటూ ఆనాటి ఘటనను వివరించాడు. ధోనీ తన గేమ్‌లో మాస్టర్. తన గొప్పతనాన్ని తిరిగి ఆవిష్కరించుకుంటూనే ఉంటాడు. అతడికి ఎవరైనా పోటీ ఉన్నారంటే అది అతడు మాత్రమే అంటూ మహేంద్రుడి గురించి ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో తిరిగి చెన్నై జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు ధోనీ.

అయిదోసారి ధోనీ సేన విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే. విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే.

# ఐపిఎల్ 2023 : సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి శుభ్‌మన్ గిల్!

**హైదరాబాద్:** టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ సంచనల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌లో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న గుజరాత్ టైటాన్స్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో గిల్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఐపిఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించే అవకాశం ఉంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ శుభ్‌మన్‌గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ కూడా గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు శుభ్‌మన్‌గిల్ అంగీకరిస్తే ట్రేడింగ్ ద్వారా గుజరాత్ టైటాన్స్ నుంచి అతన్ని తెచ్చుకునేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయని, అతని కోసం డబ్బులతో పాటు ఇతర ఆటగాళ్లను కూడా వదుకునేందుకు ఈ రెండు జట్లు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు శుభమన్‌గిల్ కూడా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చువాలని, ఐపిఎల్ ఫ్రాంచైజీకి సారథ్యం వహించడం ద్వారా టీమిండియా కెప్టెన్‌గా ఎదగవచ్చని గిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటం, 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉండటంతో గిల్ తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. హార్దిక పాండ్యా పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా కొనసాగినా సుదీర్ఘ ఫార్మాట్‌లో తాను సారథ్య బాధ్యతలు అందుకోవచ్చనే యోచనలో గిల్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ హార్దిక్ కెప్టెన్‌గా కొనసాగినా అతని డిప్యూటీగానైనా తనకు అవకాశం లభిస్తుందని ఈ క్రమంలోనే ఐపిఎల్‌లో వీలైనంత త్వరగా కెప్టెన్ కావాలనే ఉద్దేశంతో గిల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ అసాధారణ ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. 17 మ్యాచ్‌లలో మూడు సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలతో 890 పరుగులు చేసిన గిల్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.



# పంత్‌లేకపోవడం తీరని లోటే

## కానీ భరత్‌ను బలిపశువును చేయొద్దు: మాజీ కెప్టెన్



**న్యూఢిల్లీ:** ఆంధ్ర క్రికెటర్, టీమిండియా వికెట్ కీపర్ కెఎస్ భరత్‌కు భారత మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా అండగా నిలిచారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో టీమిండియా ఓటమికి అతడిని కారణంగా చూపడం సరికాదంటూ మద్దతు ప్రకటించారు. దయచేసి అతడిని బలిపశువును చేయవద్దంటూ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా స్వదేశంలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు కెఎస్ భరత్. స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్‌గా అవకా శం దక్కించుకున్న అతడు తన విధులను చక్కగా నిర్వర్తించాడు. కానీ కొంతమంది మాత్రం అతడు బ్యాటర్‌గా పంత్ స్థానాన్ని భర్తీ చేయలేకపోయాడంటూ విషం చిమ్మారు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో భరత్ బ్యాటింగ్ తీరుపై కూడా పెదవి విరిచారు. కాగా డబ్ల్యుటిసి ఫైనల్లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన భరత్ తొలి ఇన్నింగ్స్‌లో 5 పరుగులకే అవుట్ కాగా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 23 పరుగులు చేయగలిగాడు. ఇక ఈ ప్రతిష్టాత్మక ఫైనల్లో టీమిండియా 209 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కెఎస్ భరత్ బ్యాటింగ్ ప్రదర్శనపై అనవసరపు విమర్శల నేపథ్యంలో అంజుమ్ చోప్రా అతడికి మద్దతు ప్రకటించారు. జులై 12న మొదలుకానున్న వెస్టిండీస్ పర్యటనకు భరత్ స్థానంలో ఇషాన్ కిషన్‌కు చోటు ఇవ్వనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రిషబ్‌పంత్ అందుబాటులో లేకపోవడం టీమిండియాకు తీరని లోటే. కానీ అతడిని దృష్టిలో పెట్టుకుని కెఎస్ భరత్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరికాదు. నిజానికి వికెట్ కీపర్‌గా అతడు తన బాధ్యతలను చక్కగా నెరవేరుస్తున్నాడు. తన ప్రైమరి జాబ్ కూడా వికెట్ కీపింగే కదా! రిషబ్ పంత్ మాదిరే అతడు కూడా బ్యాటింగ్ అదరగొట్టాలని భావించడం పొరపాటే అవుతుంది. భరత్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతున్నాడు. వాస్తవానికి టాపార్డర్ బ్యాటింగ్ బాధ్యతను నెత్తినవేసుకోవాలి. మిడిలార్డర్ వాళ్లకు సపోర్టుగా ఉంటుంది. ఇక లోయర్ ఆర్డర్ వీరందరికీ తమ వంతు సహకారం అందిస్తుందంతే! ఈ విషయాలను మనం ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకోవాలని. అంతేగానీ బ్యాటింగ్ సరిగా లేదంటూ అతడిని విమర్శించడం సరికాదు అని అంజుమ్ చోప్రా చెప్పుకొచ్చారు. వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ రాణిస్తున్నాడని అతడిని అదే కోణంలో చూడాలని విజ్ఞప్తి చేశారు. కాగా జులై 12, ఆగస్టు 13 వరకు టీమిండియా వెస్టిండీస్‌లో పర్యటించనుంది.



# ఆటపై ఉన్న అవగాహనతోనే యువరాజ్‌ను కాదని ధోనీని కెప్టెన్ చేశాం

## -మాజీ సెలెక్టర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఉన్న నాయకత్వ లక్షణాలతో పాటు ఆటపై ఉన్న అవగాహనతోనే అతన్ని సారధిగా ఎంపిక చేశామని అప్పటి భారత సెలెక్టర్ భూపిందర్ సింగ్ తెలిపారు. జట్టులో గౌతమ్ గంభీర్, యువరాజ్‌సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి సీనియర్లను కాదనిధోనిని ఎంపిక చేయడానికి గల కారణాలు ఇవేనని ఆయన తాజాగా వెల్లడించారు. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమి నేపథ్యంలో మరోసారి టీమిండియా ఆటతీరుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో భూపిందర్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. జట్టులో ఉన్న ఆటగాళ్లలో ఒకరిని సారథిని చేయాలని మేం అనుకోలేదు. మేం కెప్టెన్‌గా నియమించానుకునే ఆటగాడికి క్రికెట్‌పై అవగాహన ఉండటంతో పాటు సరైన బాడీ లాంగ్వేజ్, జట్టును ముందుండి నడిపించే నాయకత్వ సామర్థ్యం, టీమ్ వనరులను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉండాలనుకున్నాం. ఇవన్నీ మాకు ధోనీలో కనిపించాయి. సారధిగా ప్రకటించే ముందు ధోనీ ఆటతీరు, బాడీ లాంగ్వేజ్, ఇతరులతో ఎలా మాట్లాడుతున్నాడనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాం. దాంతో మాకు అతనిపై సానుకూల అభిప్రాయం ఏర్పడింది. అప్పుడే ధోనీని సారధిగా ఎంపిక చేశాం అని భూపిందర్‌సింగ్ చెప్పుకొచ్చాడు. ధోనీ సారథ్యంలో టీమిండియా మూడు ఐసిసి టైటిళ్లు గెలిచింది. 2007 టీ 20 వరల్డ్‌కప్, 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అప్పటినుంచి 10ఏళ్లు అయినా టీమిండియా ఐసిసి టైటిల్‌గెలవలేకపోయింది. ద్వైపాక్షిక సిరీస్‌లు గెలిచినా ఐసిసి టోర్నీల్లో నాకౌట్ చేరినా టైటిల్ మాత్రం అందుకోలేకపోతోంది. ఈ క్రమంలోనే ఐసిసి టోర్నీల్లో భారత్ విఫలమైనప్పుడల్లా ధోనీ అభిమానులు రచ్చ చేస్తున్నారు.

# ప్రేమపై కింగ్ కోహ్లీ క్రిప్టిక్ పోస్ట్

## అర్థంకోసం డిక్షనరీ కనిపెట్టమంటున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి నుంచి ఏ చిన్న పోస్ట్ వచ్చినా అది సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తుంది. అదే క్రిప్టిక్ పోస్ట్. అయితే దాని అర్థం ఏమిటో తెలియక నెటిజన్ల తలతిరిగిపోతోంది. అలాంటి పోస్ట్‌నే కోహ్లి మళ్లీ పెట్టాడు. చివరిసారిగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన కింగ్ కోహ్లి మంగళవారం ప్రేమ గురించి ఇన్‌స్టా స్టోరీ పెట్టాడు. అందులో ప్రేమ అనేది మనల్ని పంచుకున్న వారికి గుర్తింపు. మీఆనందాన్ని కోరుకునేది మీరే అనిఅర్థం వచ్చేలా ఓ కొటేషన్ షేర్ చేశాడు. అయితే ఆ పోస్ట్‌ని కోహ్లి ఎందుకు పెట్టాడు? ఎవరి కోసం పెట్టాడనే వివరాలు తెలియరాక అటు విరాట్ అభిమానులు, ఇటు నెటిజన్లు పిచ్చెక్కిపోతున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను షేర్ చేస్తున్నారు. ఇంకా దానిపై పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్ట్‌కి ఎవరైనా అర్థం చెప్పండయ్యా కోహ్లి పోస్ట్‌లకు అర్థం చెప్పే డిక్షనరీ ఎవరైనా కనిపెడితే బాగుంటుంది అంటూ రాసుకొచ్చారు.

# వాణిజ్యం

# అలీబాబాకు కొత్త చైర్మన్, సిఇఒ

**బీజింగ్, జూన్ 20:** చైనాకు చెందిన దిగ్గజ వ్యాపార సంస్థ అలీబాబాలో నాయకత్వ మార్పు చోటు చేసుకుంది. ఎనిమిదేళ్లుగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న డేనియల్ ఝూంగ్‌ను పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జోసెఫ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలీబాబాలో కీలకంగా ఉన్న టావోబావో, మాల్ ఆన్‌లైన్ వాణిజ్య విభాగాలకు చైర్మన్‌గా ఉన్న ఎడ్డీ వూ, అలీబాబా గ్రూప్‌నకు సిఇఒగా వ్యవహరించనున్నారు. కంపెనీ షేర్ల పతనం, కొవిడ్ తర్వాత పుంజుకోవడంలో సంస్థ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో నాయకత్వ మార్పు జరగడం విశేషం. కొత్త బాధ్యతలు స్వీకరించనున్న జోసెఫ్ సాయ్, ఎడ్డీ వూ ఇరువురూ అలీబాబా సహ-వ్యవస్థాపకుడు జాక్ మాకు నమ్మకస్తులు కావడం విశేషం. పైగా వీరివురూ కంపెనీ సహ-వ్యవస్థాపకులు కూడా. క్లౌడ్ కంప్యూటింగ్ నుంచి లాజిస్టిక్స్, అంతర్జాతీయ వాణిజ్యంలో కంపెనీని పటిష్టపరుస్తామని ఇటీవలే అలీబాబా ప్రకటించింది. ఇందుకోసం ఆరు మార్గాల పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ తరుణంలో ఝూంగ్ కీలక పదవి నుంచి వైదొలగనుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. క్లౌడ్ బిజినెస్‌కు ఝూంగ్ నేతృత్వం కొనసాగుతుందని అలీబాబా గ్రూప్ తెలిపింది. 2015లో ఝూంగ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ ఆన్‌లైన్, భౌతిక స్టోర్లను మిళితం చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త రిటైల్ వ్యాపార నమూనా మంచి విజయాన్ని అందుకుంది. దీంతో మాల్స్, సూపర్‌మార్కెట్ల విభాగంలో అలీబాబా అగ్రస్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో చైనాలోనే అత్యంత విలువైన కంపెనీగా అలీబాబా అవతరించింది.



# పసిడిపై యేటా 13శాతానికిపైగా రాబడి!





**న్యూఢిల్లీ, జూన్ 20:** సార్వభౌమ బంగారం బాండ్ల పెట్టుబడి దారులకు మంచి రాబడులను అందిస్తున్నాయి. గత ఎనిమిదేళ్ల గణాంకాలను చూస్తే ఇదే విషయం తెలుస్తోంది. 2015లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భౌతిక బంగారంలో పెట్టుబడులను తగ్గించేందుకు, ఈ డిజిటల్ బంగారం బాండ్‌ను తీసుకొచ్చింది. భౌతిక బంగారంపై పెట్టుబడులను తగ్గిస్తే అది దిగుమతుల భారాన్ని తగ్గిస్తుంది. తద్వారా కరెంట్ ఖాతా లోటు కూడా తగ్గుతోంది. 2015 నుంచి ఇప్పటివరకు ఆర్‌బిఐ 66 విడతల్లో బంగారం బాండ్లలో పెట్టుబడులను స్వీకరించింది. అప్పటి నుంచి చూసుకుంటే సగటు వార్షిక రాబడి రేటు 13.77 శాతంగా ఉన్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. నాటి నుంచి ప్రతి విడత సార్వభౌమ బంగారం బాండ్ల పథకంలో ఇన్వెస్ట్ చేస్తూ వచ్చి ఉంటే, యేడాదికి కనిష్టంగా 4.48 శాతం నుంచి గరిష్టంగా 51.89 శాతం చొప్పున రాబడులు వచ్చాయి. పైగా దీనికి యేటా ఆర్‌బిఐ చెల్లించే 2.5శాతం వడ్డీరేటు అదనం అని చెప్పుకోవాలి. సార్వభౌమ బంగారం బాండ్లలో పెట్టుబడులు పెట్టిన వారికి, పెట్టుబడి విలువపై యేటా 2.5 శాతం చొప్పున పథకం కాల వ్యవధి ఎనిమిదేళ్ల పాటు వడ్డీ చెల్లిస్తారు. కాల వ్యవధి ముగిసిన తర్వాత అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా బంగారం పరిమాణంపై చెల్లింపులు చేస్తారు. అంతేకాకుండా ఎనిమిదేళ్లపాటు ఇందులో పెట్టుబడి కొనసాగించి వారికి లాభం ఎంత వచ్చినా దానిపై పన్ను ఉండదు.

# ఇండియాలో స్మార్ట్‌ఫోన్ల తయారీ: గూగుల్

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజాలు ఒక్కొక్కటిగా భారత దేశానికి తమ ఉత్పత్తిని మారుస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ల తయారీకి కొంతమేర భారత్‌కు తరలించే పనిలో గూగుల్ ఉంది. భారత్ అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇప్పటికే ఐఫోన్ మేకర్ ఆపిల్ రికార్డుస్థాయిలో ఉత్పత్తిని కొనసాగిస్తోంది. తాజాగా ఇదే అవకాశాన్ని వినియోగించుకోవాలని గూగుల్ యత్నిస్తోంది. ఇందులో భాగంగా లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్, ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ సంస్థలతో ముందస్తు చర్చలు ప్రారంభించింది. వీటి ద్వారా తయారీని ఇండియాకు మార్చే టెక్ దిగ్గజం ఉంది. చైనాలో కఠినమైన కొవిడ్ లాక్‌డౌన్ నిబంధనలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి కారణాలతో అప్రమత్తమవుతున్న అనేక కంపెనీలు, మోడీ ప్రభుత్వం అందిస్తున్న అందిపుచ్చుకునేందుకు తమ తయారీని ఇండియాకు షిఫ్ట్ చేస్తున్నాయి. గత నెలలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఇఒ సుందర్ పిచాయ్‌ని కలిసిన తర్వాత తాజా అభివృద్ధి వెలుగులోకి వచ్చిం ది. ఈ క్రమంలో భాగస్వామ్య చర్చల కోసం గూగుల్ ఎగ్జిక్యూటివ్‌లలో దాని వినియోగదారు హార్డ్‌వేర్ విభాగం ఆపరేటింగ్ చీఫ్ అనా కొరల్స్, గ్లోబల్ సప్లై నింగ్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ మ్యాగీ వీ ఈనెలలో ఇండియాను సందర్శించారు. గత యేడాది 9 మిలియన్ల పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసిన గూగుల్ తన ఉత్పత్తిని చైనా, వియత్నాం నుంచి తరలించే ప్రణాళికతో ఉందని తెలుస్తోంది.



# టాటాలకు గట్టి పోటీ ఇస్తున్న ఇండిగో..

**ముంబై, జూన్ 20:** దేశీయ విమానయాన రంగంలో మెజారిటీ వాటాను కలిగి ఉన్న ఇండిగో టాటాల ఎయిర్ ఇండియాకు పోటీ ఇవ్వడంలో తగ్గేదే లేదంటోంది. ఇందుకోసం ప్యారిస్ ఎయిర్ షో వేదికగా చారిత్రాత్మక డీల్ ప్రకటించింది. యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్‌లోని ఎ320 కుటుంబానికి చెందిన 500 విమానాలకు ఆర్డర్ పెట్టింది. చరిత్రలో ఎయిర్‌బస్ కంపెనీకి ఇంత పెద్ద సంఖ్యలో విమానాల ఆర్డర్ చేయలేదని ఇండిగో ప్రకటించింది. ఈ మెగా కొనుగోలు డీల్ విలువ 55 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పెద్ద ఆర్డర్ కారణంగా కంపెనీకి తక్కువ ధర ప్రయోజనం లభించనుంది. దీనికి ముందు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా 2022 ఫిబ్రవరిలో 470 విమానాల కోసం మెగా ఆర్డర్ పెట్టింది. బోయింగ్ సంస్థతో చేసుకున్న ఈ డీల్ విలువ దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైనదిగా వెల్లడైంది. ప్రస్తుతం ఏవియేషన్ రంగంలో మెజారిటీ కస్టమర్లకు కలిగి ఉన్న ఇండిగో రెండు దశాబ్దాల్లోనే స్టార్టప్ కంపెనీ స్థాయి నుంచి 60శాతం మార్కెట్ వాటా పొందింది. ఇదే క్రమంలో గత యేడాది మార్కెట్లోకి వచ్చిన ఆకాశ కూడా తన సేవలను విస్తరించేందుకు నిధులను సమీకరిస్తోంది. ప్రస్తుతం ఇండిగో 300లకుపైగా విమానాలతో సేవలను కొనసాగిస్తోంది. ఈ కంపెనీకి ఇప్పటికే ఆర్డర్ పెట్టిన 480 విమానాల డెలివరీ పూర్తికావాల్సి ఉంది. అయితే తాజాగా కొత్త విమానాల కోసం ఆర్డర్ చేయడం ద్వారా 2030-35 నాటికి స్థిరమైన డెలివరీలను పొందుతుందని తెలుస్తోంది. 2006లో గురుగావ్ కేంద్రంగా సేవలను ప్రారంభించిన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1,330 విమానాలకు ఎయిర్‌బస్ వద్ద ఆర్డర్ పెట్టింది.





# ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్‌పై సెబి కొరడా..

**ముంబై, జూన్ 20:** పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి మరోసారి రంగంలోకి దిగింది. క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసినందుకు కార్వీ సంస్థపై ఇటీవల చర్యలు చేపట్టింది. తాజాగా ఇదే ఆరోపణల నేపథ్యంలో బ్రోకరేజ్ సంస్థ ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్‌పై కొరడా ఝుళిపించింది. కొత్త ఖాతాదారులను ఆన్‌బోర్డ్ చేయకుండా రెండేళ్లపాటు నిషేధించింది. ఏప్రిల్ 2011 నుంచి జనవరి 2017 మధ్య ఐఐఎఫ్‌ఎల్ ఖాతా పుస్తకాలను కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ అనేకసార్లు తనిఖీ చేసిన తర్వాత ఆ ఆదేశాలు జారీచేసింది. తన యాజమాన్య ట్రేడ్‌ల సెటిల్‌మెంట్ కోసం క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసిందని సెబి తన విచారణలో తేలింది. అలాగే డెబిట్ బ్యాలెన్స్, క్లయింట్ల ట్రేడ్‌ల విషయంలోనూ ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించింది. ఐఐఎఫ్‌ఎల్‌కు సంబంధించిన పూర్తి డేటాను పరిగణనలోకి తీసుకుంటే, క్రెడిట్ క్లయింట్ల సొమ్మును దుర్వినియోగం చేసింది. తన స్వంత యాజమాన్య ట్రేడ్‌లకు నిధులు సమకూర్చింది. తద్వారా సెబి 1993 సర్క్యులర్‌లోని నిబంధ నలను ఉల్లంఘించింది అని సెబి సభ్యులు ఎస్‌కె మొహింతి తన 64 పేజీల తుది ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏప్రిల్ 2011 నుంచి జూన్ 2014 మధ్య 42 ట్రేడింగ్ రోజులలో తన స్వంత లావాదేవీలకు నిధుల కోసం క్రెడిట్ బ్యాలెన్స్‌లను కలిగిన ఖాతాదారుల నిధులను కంపెనీ ఉయోగించింది. సెబి ప్రవర్తనా నియమావళికి నమోదిత బ్రోకర్‌లు అందరూ కట్టుబడి ఉండాలి. అయితే ఈ నిబంధనలను కూడా బ్రోకింగ్ సంస్థ ఉల్లంఘించినట్లు తేలింది.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే బాటలో కొనసాగాయి. కనిష్టాలవద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న మార్కెట్లు చివరి అరగంటలో స్పష్టమైన లాభాల్లోకి మళ్లాయి. చివరికిసెన్సెక్స్ 159.40 పాయింట్లు లాభపడి 63,327.70 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.25పాయింట్లు పెరిగి 18,816.70 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎల్అండ్‌టి, విప్రో, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్,సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి. ఇన్నోవేటర్స్ ఫకేడ్ సిస్టమ్స్‌కు రెండు భారీ ఆర్డర్లు లభించాయి. కంపెనీ షేరు 10శాతం పెరిగి రూ.145.20 వద్ద నిలిచింది. 500 నేరో బాడీ విమానాల ఆర్డరును ఎయిర్‌బస్‌కు ఇచ్చినట్లు ఇండిగో ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేరు రూ.2,490 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.28 శాతం పెరిగి రూ.2,439 వద్ద నిలిచింది.

# ఎలక్ట్రిక్ కార్లపై మహిళల ఆసక్తి

**ముంబై, జూన్ 20:** మహిళలు ఎలక్ట్రిక్ కార్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. టాటా మోటార్స్ సంస్థ టియాగో ఎలక్ట్రిక్ కార్ల విక్రయ గణాంకాలు ఇదే విషయాన్ని తెలియచేస్తున్నాయి. చిన్న పట్టణాల్లో టియాగో ఈవీ అమ్మకాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన టియాగో ఈవీ కారు ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ ధరకు మెరుగైన ఫీచర్లతో ఈ కారు వస్తుండడం పట్ల కస్టమర్లు మక్కువ చూపిస్తున్నారు. ఇప్పటికే 15వేల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇప్పటి వరకు విక్రయించిన యూనిట్లలో మహిళలు సొంతం చేసుకున్నవి అధిక సంఖ్యలోనే ఉన్నాయి. సుమారు 24 శాతం కొనుగోలుదారులు మహిళలుగా ఉన్నారు. కానీ కార్ల పరిశ్రమలో సగటు మహిళా కస్టమర్లు 12శాతంగానే ఉండడం విశేషం. అంటే సంప్రదాయ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపించే మహిళలు రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టియాగో ఈవీ కస్టమర్లలో 56శాతం మంది వయసు 49యేళ్లలోపు ఉండడం గమనించొచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.